

శ్రీసత్యనారాయణ ముద్రాక్షరశాలయందు ముద్రితము.

రా జ మ హేం ద్ర వ ర ము.

ద్వితీయ కూర్పు.



విన్నపము

—)•(—

ఆర్యులారా!

ఈ శుద్ధనిర్గుణతత్త్వకందార్థములకు అర్థమును యింతకిత్రము చాలమంది వ్రాసియున్నారు. ఇది ఉపనిషత్సమ్మతంబయిన గ్రంథ రాజము. దీనిని వేదాంతాపేక్షులు పెక్కురు చదువుచుందురు. దీనిలో ముద్రణదోషములు పెక్కులుండెను. వారివారి మనోభీష్టముల రీత్యా మార్చియుండిరి. సదరు తాత్పర్యములైనను గురూపదేశము నొందనివారి కగమ్యగోచరములుగా నుండెను.

ఇందు పద్యములందలి తప్పులను లక్షణయుక్తముగా సవరించుటకు మిక్కిలి పరిశ్రమ చేయవలసి వచ్చుటచేత, ఇది భాషాసంబంధమయినదిగాక, బోధ సంబంధమయిన దగుటచే, పద్యముల సవరింపక నా నేర్చినకొలది తాత్పర్యమును, విశేషార్థములును వ్రాసితిని—ఇది మాముక్షు జనోపయోగమైన గ్రంథరాజము. కావున దీనిని పఠించి ధన్యులు కండని ప్రార్థించుచుంటిని. ఇందలి నాపొరపాట్లను ప్రాజ్ఞులెంచి గింతురేని వందనములతో నందుకొని తృతీయ ముద్రణమునందు సవరింతునని వినయపూర్వకముగా ప్రార్థించుచుంటిని.

ప్రథమ ముద్రణమువలెనే యీద్వితీయ ప్రచురణమును నాదరింపగలందులకు పాఠకలోకమును ప్రార్థించుచుంటిని.

బహుధాన్య సం॥ మార్గశిర బ 3 సోమవారము. 10—12—1938	సుజనవిధేయుఁడు, నేమనూరి గంగాధరరావు

శ్రీరస్తు.

విషయసూచిక.

విషయములు—కందార్థములసంఖ్య.

విషయములు-కందార్థములసంఖ్య.

విషయసూచిక సంపూర్ణము.

ఓం. ఓం. ఓం.

శ్రీ రస్తు.

శ్రీబ్రహ్మజ్ఞానభూతేశేభ్యోనమః.

అస్మద్గురు బృంద పాదారవిందాభ్యాంనమః

శ్రీ

శ్రీ శుద్ధ నిర్గుణ తత్త్వ కందార్థములు.

తాత్పర్య విశేషార్థసహితము.

— —

కందార్థము: —జనులార! జనన మరణము

లను దొలఁగందోయఁజాలులక్షణయుతమై

విను వారికిఁ గనువారికిఁ

దనలా వెఱిగించుదీనిఁ దప్పకవింటే! అప్పుడె వారలెప్పు

డుగంటే॥ గనుక వినబుద్ధియుతే! వినుడు, చదివెద మీకె! కనుఁగొన

మనసైతె, కనుఁడి పుస్తకమంత! తప్పకవింటే॥ అప్పుడె వారలెప్పుడు

గంటే॥

తా. ఓమానవులారా! చావుపుట్టుకలను లేకుండ జేయుటకు లక్షణయుక్తమైన, యీగ్రంథరాజము, వినువారికిని, చదివిన వారికిని తన మహాత్మ్యమును జూపించును. ఆత్మస్వరూపమును నెఱిగించు నీగ్రంథాంశములను చదువుడు, లేక దీనిని విననలయునని కోరికయున్నచో [illegible] చదివెదను. ఈగ్రంథము నంతయు పరిశీలింపఁగోరెద [illegible]

[illegible] శుద్ధ=నిర్మలమైన, నిర్గుణ=గుణములులేని, [illegible] పరబ్రహ్మ [illegible] తత్త్వ=యదార్థమును [స్వరూపమును] [illegible] కందార్థములనే పద్యములు.

శ్లో॥ భ్రమేణాహం భ్రమేణత్వం । భ్రమణో పానకంమనః॥
భ్రమేణేశ్వర భావత్వం। భ్రమమూలం మిదం జగత్॥

అనునట్లు భ్రమలో జిక్కియుంకిన ప్రపంచము దబ్బర. ఆప్రపంచము ఎఱుక. ఆఎఱుకయే పదునాల్గు భువనములు. అదియే త్రిమూర్తులు. అకార ఉకార మకార ప్రణవమదియే. అఎఱుక లేనిదే పరిపూర్ణము, పరమపదము,పరమానందము, నిరాలంబనము, అతీతము అచలము, అనబడును. ఇది సర్వకాలములందు సర్వవస్తువులందు చలింపక, కదలక, మెదలక, తరుగక, పెరుగక నిండియున్నది. ఈపరిపూర్ణమే, నిర్వికల్పము, నిష్కళంకము. నిరామయము, నిష్ప్రపంచము. నిరాహ్వయము, నిరాకారము, అవాఙ్మానస సగోచరము, అచలానంద బ్రహ్మము. నిర్గుణపరంజ్యోతి స్వరూపమే బ్రహ్మము "భావాఽభావా తీత బ్రహ్మః" అని యున్నది—అన్ని మార్గములలోను యిది శ్రేష్ఠమైనదని పెద్దలు వక్కాణింతురు—

క॥ వినవలెఁ గనవలె నంచును,
మనమందునఁ గోర్కెగల్గు మనుజులె పినుఁడీ
వినఁజేసెదఁ గనఁజేసెద,
ఘనమగు నీబోధవినఁగ॥ గననొల్లనట్టి వారు చనుఁడు, తోఁచిన త్రోవఁబట్టి॥ తినుమంటె పులి "వల్లదని" లోకులనవింటి॥ గనుక నిది వినవలెనని, నోరాడదు వినఁగ॥ గననొల్లనట్టివారు చనుఁడు తోఁచిన త్రోవబట్టి. ౨

తా. ఈఅచలబోధన చదువవలయునని నాంగియున్నవారే చదువుడు. వినవలయునని కోరికయున్నవారే వినుడు. అట్టి వారలను చదువునట్లును, వినునట్లును జేసెదను. దీనిని వినుటకు, చదువుటకు ... తిలేనివారు వారివారి యిష్టమువచ్చిన మార్గముననే ...

వచ్చును. పురివద్దకేగి నన్నుఁ దినుమని చెప్పినను అది భుజింపదను లోకోక్తివలె, ఇష్టములేని వారిని వినుడనియు, చదువుడనియు వేడి నను యిష్టపడరు. కావునయట్టివారిని బ్రతిమాలుటకు నానోరాడదు.

కం॥ నను మిము నేఁగని, పుస్తక
మును జేసితి, దిప మీరు ముదమున వినుఁడీ
యనుటయు, మిము నను మీరలు
గనుఁగొని వినుపించుమనుటకలయట్టిమాట॥బోధను మేలు,
గనలేదెవ్వేట॥ఘనులార యిటువంటి కలనుముచ్చటలాడి॥ గనుగొని
మీరు మేల్కని మేల్కొల్పుడునున్న॥ గలయట్టి॥ 3

తా. ఓ మానవులారా! "నన్నును మిమ్ములను నేనుజూచియే ఈపుస్తకమును రచియించితిని. మీరు దీనిని సంతోషముతోవినుడు" అని నేను మిమ్ములను బ్రతిమాలుటగాని, మీరునన్ను "ఈగ్రంథమును చదివి వినుపించు" మనుటయుగాని; కలలోనిమాటసుమా! ఇదిస్వప్నములోచేరినది. ఇట్టిస్వప్నములోనే మనము ముచ్చటలాడి, ఈ అచలబోధ నెఱుంగవలయును. మీరు యీకలనుండి మేల్కొని నన్నును మేల్కొల్పుడు. [కలయనియూరకున్నచో; ఫలములేదు. బోధచేత మేల్గన్న వారెచటనులేరు. మన యింద్రియ గోచరమగు చరా చరవస్తు ప్రపంచమంతయును, వట్టి కల్ల; అని ముఖ్యముగా తెలిసికొనుడు.

ప్రశ్న:—శ్లో॥ ఏక ఏవాత్మా మన్తవ్యో జాగ్రత్స్వప్నసుషుప్తిషు।
స్థానత్రయవ్యతీతస్య పునర్జన్మ నవిద్యతే॥

అవస్థలునూడు:—1 సుషుప్తి=ఒళ్లెరుగని నిద్ర, ఇందులో బుద్ధియొక్క వ్యాపారమేమియు నుండదు. 2 స్వప్నము=కల, ఇందులో బుద్ధికి సబద్ధమైనవి నిజముగాఁదోచును. 3 జాగ్రత్త=మేలుకొనియుండుట. ఇందులో నిజము నిజముగా తెలియబడును—మిథ్యయు మిథ

ప్రపంచమును మనము సత్యమని తలచుచున్నాము. కావున మనము స్వప్నావస్థయందుంటిమని చెప్పుచున్నారు—వినుట కనుట ఇవికల వంటివి. ఇవే పరిపూర్ణభావమందించుటకు మార్గములు. పరిపూర్ణభావమందిన వెనుక వీటిని విడువ వచ్చును. అట్లుగ్రంథకర్త విడువనిచో మీరలే యుద్ధరింపుడని లోకులను హెచ్చరింపుచున్నారు.

తాను యిట్లు అనుటకు కారణమేమనగా:—తాను పరిపూర్ణభావమందితినను అహంభావము గల్గినచో; తాను చెడిపోవుదునని విషయము కొఱకు పైవిధముగా పల్కుచున్నారు.

క॥ ఒరులొరులు నేను నేనని,
యొరులను దనుఁ నెన్న డెఱుఁగకుండు, బయలులో
నరుదెంచి, తన్నుగాఁగని
పరులను గని లెస్స యేనుబరులని యనుచూ॥ నెఱిగెడియెఱు

కబయలుండెఁ గనుచు॥ నిరతము తానెందునిలువకుండనటకునై విరచించితినిదీని వినిన నిల్వదు నేను॥ బరులనియనుచు॥

తా. ఒకరికొకరు నేను నేననెడి భావముచేత, తనకును పరులకును భేదము పాటించునదే యెఱుక. తనకును పరులకును భేదము నెంచనిదే పరిపూర్ణము. తనకు గల వివేకము నెఱిఁగి, "నేను, పరులు" అని యూహించు యెఱుకను నిలువకుండ పారదోలుటకే ఈ గ్రంథమును జేసితిని. దీనిని వినినవారికి 'నేను' అను "అహంభావము" ఉండదు.

విశే:—ఈకందార్థము విషయసంబంధమును తెల్పుచున్నది. పైనాల్గు కందార్థములు బంధ చతుష్టయములు, బంధచతుష్టయములనగా 1 అధికారి, 2 విషయము 3 సంబంధము 4 ప్రయోజనము, 1, 2వ పద్యములు అధికారమును 4,వ పద్యములు విషయ సంబంధమును దెల్పుచున్నవి—ఎట్లనగా ప్రపంచ [illegible]

కము. దీనివలననే పరిపూర్ణము నెఱుగవలయును. పరిపూర్ణమనగా; పరబ్రహ్మము. దీనిని తెలిసి కొన్నపుడు.ఎఱుకయొక్క అబద్ధము తెలియును. లోకమునందుకొందరు 'అహంబ్రహ్మాస్మి' యనుచుందురు. అట్టి అహంభావమును నశింపజేయుటకై ఈగ్రంథ రాజమునురచియించెను.

క॥ శ్రీమించు నచల బోధను
నే మహనీయుండు చేసియొగఁ జల్లెను నీ.
భూమిన్ సుజనుల కొఱకా
రాముండగు గురుని శివరామదీక్షితులన్॥ దలఁచి యప్పా
రావు గుణాంకితులన్॥ ప్రేమతో బొగడ జా। భూమినిర్జగ పరశు। రామ
సీతా రామస్వామికి మ్రొక్కి॥ సివరామ। 5

తా. పూర్వమీ యచల బోధయను గ్రథమును, ఈలోకమునందని సుజనబృందము కొఱకై యేమహాత్ముఁడు వ్యాపింపఁజేసెనో; అట్టి శివరామదీక్షితులను స్తుతించి; వారిశిష్యుండైన, అప్పారావుగారి గుణగణములను బొగడిన బ్రాహ్మణుడైన పరశురామ వంశస్తుడగు సీతారామస్వాముల వారికి నమస్కరించి, (ఈ_ంథమును రచియించెదను.)

క॥ ఎఱుకనుఁ గలలోపల, నే
నరుదెంచితి, మీరలట్టు లరుదెంచితి, రీ
ఎఱుకసన, నేనుమీరలు
నెఱుకతోఁజను వారమనుచు నెఱిగెడి కొఱకు। గ్రంథముఁ
జేసితి నెఱిగియీావరకు॥ గురుబోధించుచు! మీరు। నరులార చేకొంచు
ఎఱుకను కలషోలి। నెఱిగిన నిల్వెదం॥ చెఱిగెడి కొఱకు॥ 6

తా. ఓమానవులారా! నేనును మీరును, యెఱుకయనెడి స్వప్నమునందే జన్మించితిమి. ఈయెఱుక పోయినయెడల దీనితోడనే మనము పోవలయును. కావున యీవిషయము మీకు తెలియుటకై

పరిపూర్ణబోధయను యీగ్రంథమును రచియించితిని, (దీనివలన యెఱుక యనెడు స్వప్నము నశించును) మీరు దీనిని గురుబోధగా నమ్మినచో యెఱుకయనెడు స్వప్నమునుండి విడుదల జెందుదురు.

విశే:— ఎఱుక ప్రపంచ సంబంధమైనదనియు, దానిని నశింప జేసిన మేలనియు, మనము మేలుపొందుటకే యీగ్రంథమును జేసితి ననియు, ఇది గురుబోధగా నమ్ముడనియు హెచ్చరించు చున్నాడు.

క॥ శ్రీమత్సీతారామ
స్వామికృపంజెప్పెనయ్య సదసద్రహితం
బేమిపదార్థమొ దానిని
నీ మహిఁగందార్థములుగ నిడివినరయ్యా॥ ఓజలులార।
ఘుటుగానరయ్య॥ వేమారునేమిమ్ము వేడుటింతియసుమ్మ నామీఁదఁ
గృపఁజేసి। ననుజదువుమని మీర॥ లిడివినరయ్యా॥ 7

తా. శ్రీమత్సీతారామస్వాములవారి దయవలన, ఏవస్తువు సదసద్రహితంబని పెద్దలు చెప్పుదురో దానినే కందార్థములుగ వ్రాసితిని. ఓజనులారా! దీనిని వినుడు. నాయందు దయయుంచి, నన్ను చదువమని మీరు శ్రద్ధగా వినగలందులకు పలుమారు కోరి ప్రార్థించుచుంటిని.

విశే:—సదసద్రహితమనగా=సత్తును, అసత్తునుగాని దగు పరిపూర్ణముయొక్క బోధ. సత్తనగా=ఈశ్వరుఁడు, అసత్తనఁగా జీవుడు జీవేశ్వరులకు భిన్నమయినది పరిపూర్ణము. దీనినే పరమాత్మ యందురు.

క॥ శివరామదీక్షితుల శి
ష్యవరుఁ డప్పయ్యామంత్రి యతని, సిసువుఁ డీ
భువిఁ బరశురామ వంశ్యో,
ద్భవు సీతారామలతని భక్తుఁడ సుమీ్మా। తద్బోధప్రయః

క్తుఁడసుమ్మీ॥ స్తవనీయులగు మీరు। త్సాహముతోనీకథ వినుఁడు.
నేఁగందార్థములచే వినవింతు॥ భక్తుఁడు సుమ్మీ॥ 8

తా. శివరామ దీక్షితులకు ప్రియశిష్యుఁడు, అప్పయ మంత్రి, (ఈతనినే అప్పారావందురు) అతని శిష్యుండు. పరశురాముఁ సీతారామస్వామి, నేను వీరి శిష్యుఁడను, ఆతని అచలబోధనెఱిగి ప్రవర్తించువాఁడను, పూజనీయులగు మీరీకథ నుత్సాహముతో వినుడు. నేను దీనిని కందార్థముగా వినిపించెదను.

క॥ మనసిచ్చి వినుఁడి, యొకఁనొక
మనవిది నాపాలిగురుని మదిలోపల, నే
నునుచుకొని పెద్దలాజ్ఞను,
బనిఁబూనుక చేసితిట్టి పద్యములివ్వన్నర। దప్పొప్పులేర్పఁడ
దిద్దుడన్న॥ ఘనమతి మంతులు గనుకఁ బ్రార్థించితి! నను మీకటా
క్షేక్షణముల వీక్షింపుచు॥ పద్యములివ్వన్నఁ॥ 9

తా. మానవులారా! సావధానచిత్తులై వినుడు. నాగురువర్యులను మనస్సునందుంచుకొని; పెద్దల యనుమతిచేత రచించిన యీకందార్థములయందలి తప్పులను యొప్పులుగా దిద్దుడని బుద్ధిమంతులగు మిమ్ములను ప్రార్థించుచున్నాను. కావున నన్ను మీకరుణా కటాక్ష వీక్షణములచే వీక్షించి నామనవి వినుడు.

క॥ విని మీరిది దిద్దుండని
పని వడి ప్రార్థింప నేల పరుసము నినుమే
నను స్వర్ణముఁజేయు ననునె
తనకై తానెను సన్ని ధానముందుంటే॥ తెల్పుడి యను।
మానమిందుంటే॥ మనవిజేయునీ పాలిమ్మని వేగఁదల్లిని। దనకై
తానిచ్చుచు దయఁజేసి తా॥ సన్నిధానముందుంటే॥ 10

తా. ఇనుము తన్ను బంగారముగా మార్చుమని పరుసవేదిని ప్రార్థించుచున్నదా? బిడ్డ పాలిమ్మని తల్లిని వేడుకొనునా? అవి సన్నిధానమాత్రముండుటచే యినుమును బంగారముగా పరుసవేదిచేయును. బిడ్డకు ప్రేమతో తల్లి పాలిచ్చును. అట్లే. దీనిని విని మీరుదిద్దుమని నేను మనిబూని ప్రార్థింపనేల? మీకు తప్పులుదోచినచో మీరాయంతట మీరే దిద్దుడు.

క॥ అప్పకవీయాద్యాంధ్రము
లొప్పగు మాఘాదికృతుల నొగిఁజదివి, కృతిం
దప్పని కవులకు సమముగఁ
దప్పులు లేకుండఁ జెప్పఁదరమా నికృతిన్। ఊహానుజేసితి, మఱినేనీకృతిం॥ గొప్పపక్షులతోటి। కొదువ పక్షులుసాటి। యప్పర వీధిని। నూటాడెటందుకు॥ తరమా నికృతిన్॥ 11

తా, ఉత్తమజాతి పక్షులతో సమముగా హీనజాతిపక్షులు ఆకాశంబున నెగురలేవుకదా; అట్లే అప్పకవీయము మొదలగు నాంధ్రగ్రంథంబులును, మాఘము మొదలగు సంస్కృత కావ్యములును, చదివిన పండితకవులతో సమముగా,నేను తప్పులు లేకుండ కవిత్వము చేయలేను. [కావున కరుణింపుడని గ్రంథకర్త స్వోత్కర్షను యడంచుకొని పల్కుచున్నాడు.]

క॥ ఛందము తెలియఁగక పద్యము
లెందుకుఁ జేసెదవటంచు నిందజులన, నే
సందేహింపకఁ జేసితి
నిందునఁ దప్పున్నమీర లిదిదిద్దెదరనుచు। నేఁజనినిం చెవియొగ్గివినుచు॥ నందముగాఁజిత్త। మందిడ్లుతలపోసి। కందామృతముమీ। ముందరఁబెట్టితి॥ నిని దిద్దెదరనుచు॥ 12

తా. "నీవు ఛందశ్శాస్త్రమును చదువక యీగ్రంథమేల రచించెద" వని యనేకులు నన్ను ప్రశ్నించిరి. నేనాప్రశ్నలకు జడి యక నిందున్న తప్పులు మీరు దిద్దెదరనియు, ఆశక్తితో విందుర నియు, మనస్సునందునమ్మి యీగ్రంథమునుఁజేసి యీకందార్థములు మీ ముందర బెట్టితిని. నన్ను మన్నించి తప్పులు దిద్దుడు.

క॥ పునరుక్తి గలిగి యుండిన
విని కోపము సేయవలదు వేడుకొని యెదన్
వినువారలు దూరార్థముఁ
గనవలె దగ్గఱనటంచుఁ గల్పించినాను। తెలియకగా। దీ
గ్రంథములోను॥ జననీ జనకులు తామో। తనయులపునరుక్తి। వినగోరు
దురు త। ప్పెంచక నేనది తెలిసి॥ కల్పించినాను॥ 13

తా. తమబిడ్డలు చెప్పినదే మరలచెప్పినచో; తలిదండ్రులు వినుచు సంతోషింతురుగాని కోపపడరు. అట్లే నేనీ గ్రంథమునందు చెప్పిన విషయమే మరల చెప్పియుంటిని. అది పునరుక్తియని నా మీద మీరు కోపింపనలదు. ఎందుచేతననఁగా! వినువారికిదూరార్థము గల విషయము తేటపడునట్లు తిరిగిచెప్పితిని. పునరుక్తిదోషమని నేను తెలిసియే గావించితిసుమీ! కావున తప్పెంచక దయజూడుడు.

విశే:—పునరుక్తి అనగా చెప్పినదే మరలచెప్పుట. ఇది కావ్యములందు తప్పు.

క॥ ఇది యాంధ్ర [illegible]సి,
మదిరోయఁగ దగదుదీసి మర్మమరయుఁడీ,
పదియారు వన్నె పసిఁడిసి॥
ముదమునఁ దోల్పెట్టనుంచ ముట్టకుందురా! లోకులు
చేతఁ బట్టకుండుదురా॥ యిదిగాక కులహీనుడిచ్చిన ద్రవ్యము। విది
తముగా నెంత నేర్ప [illegible]నను దాసి ముట్టకుందురా। 14

తా. పదియారు వన్నెలబంగారమును తోలుపెట్టెలో బెట్టినను లోకులు గ్రహింతురు. కులహీనుఁడిచ్చిన ధనమును కులీనులు నీచమును పాటింపక పుచ్చుకొందురు. అటులనే; ఇది తెలుఁగు కావ్యమని నీచముగాఁ జూడక యిందలిసారమును ఆదరించుము.

విశే:— తెలుఁగుకవిత్వమన్న ఆరోజులలో నీరసించెడి వారని నిర్ధారణమగుచున్నది. నేడుమాతృభాషయందే యభిమానము మెండు.

క॥ ఆసాంతం బీగ్రంథము
ప్రాసయతుల్ శబ్దగణము భావముయుక్తుల్
♦ వాసిగ కుదరని చోటుల

నీసభలోఁ బెద్దలెల్ల నివి దిద్దవలెను। దిద్దినది నామది కందవలెను॥ మీసాటివారికి। వేసటలిందుంటే। నాసాటివాని బ్రతు। కే సాటిగాకుండ॥ నివిదిద్దవలెను॥ 15

తా. ఈగ్రంథము మొదటినుండి కడవరకును. ప్రాసలు, యతులు, శబ్దజాలములు, గణములు, భావములు, యుక్తులు. సరిగా కుదరనిచో; ఈ సభవారలు దిద్దవలెను. అట్లు తప్పులు మీరుదిద్దినవి నామనస్సునకు సరిపోవలయును, మీవంటి గొప్పవారలకే యిందు ప్రయాసము కల్గినచో నాబోటి అల్పుని బ్రతుకేమాత్ర మగును: కావున ప్రయాస యనక సవరింపుడు

క॥ తప్పొప్పులు రెండెఱుఁగని.
తప్పునఁ దానుండదీనిఁ దప్పని కూసే
తప్పుడు నరునకుఁ జెప్పెదఁ
జప్పుడు జాలించు మనుచు సభవారువిఁగా। స [illegible]

♦ విశే:— పైమూడవ పాదములయందు, 1 వాసి [illegible] 2 సూచి సరిపడనిచోటను. అనిపాఠాంతరము [illegible]

సభవారిట్లనగ॥ చెప్పిన వినకున్న తప్పు వానిదెసుమ్మీ॥ తప్పుగల్గిన
వెన్క గొప్పవాడెట్లౌను॥ సభవారువినగా॥ 16

తా. తప్పును, ఒప్పును, తెలియనేరక, దీనిని తప్పని చెప్పెడి తప్పుడు వానిని "మాట్లాడవలదని చెప్పెదను. సభవారందరు "సరిసరి" యని చెప్పుదానిని తానొప్పుకొనక తప్పని వాదించినవాఁడు గొప్ప వాఁడుకాడు. చెప్పినను వినకున్నచో వానిదే తప్పుసుమా!

క॥ ఇలు సొచ్చి గ్రామసింహము
కల దొంతులఁ గూల్చునిట్టి గతిశ, లొలుకు దొం
తుల, సక్కఁజేతురటులనె,
యిలసుకవిజనోక్తిఁ, దప్పులెంచు, దుర్జనుఁడు॥ పప్పొప్పులు గాంచు సజ్జనుఁడు॥ తులలేని బుద్ధిమంతులు, సర్వజ్ఞులుమీరలు॥ దెలియు నాతలఁపునే॥ దెలిపెదగాఁకతప్పు॥ లెంచుదుర్జనుఁడు॥ 17

తా. గ్రామములో కుక్క చొరఁబడి దొంతులుగాఁ బెట్టిన కుండను బడద్రోయును. అదిచూచి కులకాంతలు ఒరిగిన దొంతులను సరిజేయుదురు. అట్లే దుర్మార్గులు సుకవులకావ్యములనుతప్పులుగానెంతురు. అంత సన్మార్గులు ఆతప్పులను సరిజేయుదురు. కావున మీరు మిక్కిలి బుద్ధిమంతులును,సర్వమును తెలిసినవారలగుటచే,నా భావము గ్రహింతురు గనుకనే తెలిపెదను—ఆలకింపుడు.

క॥ తనగొప్ప నెంచరేమో,
జనులని తలపోసి సాధు జనకృత కవితల్;
వినరితరులు, వినగోరిన
వినగన గాదనుచు మనసు॥ విరుచు దుర్జనుడూ॥ వినిపించు వేడ్క సజ్జనుఁడూ॥ కనకపుష్పముఁజేతి॥ కంకణాలకువేరె॥ ఘననిల్వు టద్దములు॥ తాలెవా॥ మనసు విరుచుదుర్జనుడూ॥ 18

తా. అద్దముక్కఱ లేకుండఁగనే ముంజేతి కంకణములను చూచుకొనవచ్చును. అట్లేగుణములనుబట్టిదుర్జనుని, సజ్జనునిగ్రహింప వచ్చును. కాని, వారలను పరిశీలింపనక్కఱ లేదు. ఎట్లనగా:-దుర్జనుడు లోకులు తన్ను గొప్పవానిగా నెంచవలయునని మంచివారి కవిత్వ మును తాను వినకపోవుటయేగాక, యితరులు వినగోరినచో; "వారిని వినరాదనియును" "కనరాదనియును" చెప్పి వారి మనస్సుల విరుచును. సజ్జనుఁడు తానువినుచుయితరులను వినుడని ప్రేరేపించును.

క॥ ఆగామి కథను నిట్లని
బాగుగ వినుపింతుఁ జెవుల పండువుగాఁగ,
న్నాగమ నిగమోపనిష
త్సాగర మథితార్థమెల్ల సాంగోపాంగముగన్। దయతోడ
వినుఁడి।సాంగోపాంగముగన్॥ ప్రాగర్థ చరమార్థ। యోగములను,
సం। యోగముగావించి। నేగుర్తెఱిఁగినంత॥సాంగోపాంగముగన్॥ 19

తా. ముందుచెప్పబోవు విషయములను మీకు కర్ణామృత ముగా వినుపింతును. సముద్రమునుమథించి యమృతము తెచ్చినట్లు, వేదవేదాంగముల యొక్కయు,ఉపనిషత్తుల యొక్కయు సారమును, నేచదివినదియున్ను నాయనుభవమున్ను సాంగోపాంగముగా విశ పించెదను. ముందు వెనుకటి విషయములకు గల సంబంధమును, జీవాత్మ పరమాత్మల వివరమును నేనెఱిఁగినంత వరకు జెప్పెదను మీరు దయతో వినుడు.

క॥ మోదమునఁ బ్రొద్దు పోకను,
వాది ప్రతి వాదులగుచు వరగురు శిష్యుల్
వాదించి రనుచు నొకసం
వాదముఁ బన్నితిని గలగ వదలక వినుఁడీ। [illegible]

తుదవెళ్ళఁగనుఁడీ॥ వేదాంతార్థమును। వేత్తలు మీరిందు। నేదేది సవరించుఁ। డిదె నావిజ్ఞాపన॥వదలక వినుఁడీ॥ 20

తా. కాలమును వినోదముగా గడుపుటకై వాది ప్రతివాదుల విధముగా గురుశిష్యులు వాదించినట్లు నొక సంవాదమునుగల్పించితిని. మొదటినుండి కడవరకును విడువకుండ వినుఁడు. మీరు వేదాంతార్థ వేత్తలు కావున నేజెప్పుదాని యందున్న పొరబాటుల నేవిధముగా సవరింపవలయునో యట్లే సవరింపుడని ప్రార్థించుచుంటిని.

క॥ కొంచెములో సరిపుచ్చక
పెంచితి నీగ్రంథమును మ పెద్దలలుగక
మించిన వేడ్కను వినుఁడీ
పెంచిన యర్థము నేఁజెప్పెదలోకులెల్ల। నర్థము తెలిసిమదినుల్లసిల్ల॥ పెంచితి పెంచితి।కొంచెముఁ వెడలుపునుంచుండు,నదిలోతంబెంచి నామదినిఁ॥ జెప్పెదలోకులెల్ల॥ 21

తా. గ్రంథమును చిన్నదిగాఁజేయక పెంచి పెద్దదిగా వ్రాసితినని యార్యులు కోపింపవద్దు. నది వెడల్పుగానున్నచో లోతుగా నుండును. అట్లే ఈగ్రంథమును విస్తరించి వ్రాయుటవలన, నామనో తత్త్వమును లోకులందరికి వివరముగాఁ దెలిసికొనజేసి సంతోషమును జెందించును.

క॥ సాధన సంపత్తియు గల
సాధకుఁ డొకనరుఁడు ఘోర సంసారముఁలో
బాధపడలేక దనపు
ణ్యోదయమున గురునిఁగాంచి యురుతరభక్తిన్। శరణని మ్రొక్కి మఱిమఱియు త్తిన॥ భోధసేయు పుణ్యపురుషమా బోంట్లకు సాధించఁదగు ముఖ్యసాధనమేదనె॥ యురుతరభక్తి॥

తా. సాధన చతుష్టయములే సంపదగాఁగల యొక్క పుణ్యపురుషుఁడు. సంసారమను సముద్రమునందలి బాధలుపడలేక తన పూర్వపుణ్యవశమున నొకగురువర్యుని యాశ్రయించి పాదపద్మములకు ప్రణుతి గావించి యిట్లనియె. "ఓ పుణ్యపురుషా మాబోటి దీనులు యీసంసారమునుండి విముక్తులగుటకు తగినదియును, మాచే సాధింపదగినదియు అగు ముఖ్యసాధనమును బోధింపుము" అని కోరెను.

వి శే:—సాధనసంపత్తి గలవాఁడే; ఉపదేశమున కర్హుఁడు. ఇతనినే అధికారియందురు. అనగా పూర్వమెత్తిన జన్మలయొక్కయు ప్రస్తుతజన్మయొక్కయు, రాగల జన్మయొక్కయు, సుఖదుఃఖములు ప్రస్తుతవిధముగనే యుండునని యెఱిఁగి ముక్తికై వెతకువాఁడే సాధనచతుష్టయసంపన్నుఁడు. సాధనచతుష్టయ మనఁగా, 1 వివేకము= జగత్తునకును, ఆత్మకును భేదము నెంచుజ్ఞానము, 2 వైరాగ్యము=భోగసాధనములైన విషయములు దుఃఖకారణములని గ్రహించివాటిని విడుచు మనోభావము 3 శమాది షట్కము "౧ సమము౨దమము,3 శ్రద్ధ, ౪ సమాధానము ౫ ఉపరతి ౬ తితీక్ష ఉదాహరణము, సమము=మనస్సును విషయములనుండి నిగ్రహించుట, దమము=పంచేంద్రియములను యితరవిషయములనుంచి నాకర్షించుట, శ్రద్ధ=గురువచనము నందు భక్తివిశ్వాసము, సమాధానము= మనస్సును యేకాగ్రముగానిల్పుట, ఉపరతి=ఒకసారివిడచిన వస్తువుకనబడినచో తిరస్కరించుట, తితీక్షఆకలి దప్పి మొదలగు వాటిని సహించుట," ముముక్షుత్వము=మోక్షమునందిచ్ఛ—ఇవియన్నిఁగలవాఁడే అధికారి. ఈతనికి మనోనిశ్చయముండవలయును — ఈతఁడే యీగ్రంథమును చదివి బాగుపడును.

క॥ శరణాగతుఁడగు శిష్యునిఁ
గరుణామృత దృష్టిచేత గని, మోదము. ము

ప్పిరిగొన మృదువాక్యములను

పరమ దయాళుండు గురుఁడు"భక్తవినుమనెను! సంశయ మింక బాధింప" దనెను॥ పరిపూర్ణ మొకటిలేని యెఱుకానెదొకటుం డుఁ। బరిపూర్ణ మెఱుకల।నెఱిగియెఱుకనుమాను॥ భక్తవినుమనెను॥ 23

తా. శరణుజొచ్చిన శిష్యుని పరమదయాళుండగు గురువు. కరుణాకటాక్ష వీక్షణములచే జూచి, మిక్కిలి సంతోషమునొంది యింపయిన మాటలతో "ఓ భక్తవర్యా! నేజెప్పునదివినుము. ఇఁక నీకు సంశయబాధయుండదు. 1 పరిపూర్ణమనియు 2 అసత్యమైనట్టి యెఱుకనియు, రెండుగలవు ఈ రెంటివిధమును బాగుగా నెఱిఁగి అసత్యమైనట్టి యెఱుకను వదలుము" అని చెప్పెను.

వి శే:—తాపత్రియములు 1 అధ్యాత్మికము =ఆత్మను ఆశ్రియించియుండెడి స్థూలసూక్ష్మదేహంబువలనఁ బుట్టిన దుఃఖము, (రోగము క్షుధ, దప్పి మొదలగునవి) 2 ఆధిభౌతికము= జ్ఞానేంద్రియములకు విషయమైన వాటివలన సంభవించిన దుఃఖము. [దొంగలు క్రూరజంతువులవలన కలిగినవి] 3 అధిదైవికము=జ్ఞానేంద్రియములకు విషయముకాని వాటివల్ల సంభవించిన దుఃఖము [దయ్యములు మొదలగువాటివల్ల కలిగినది]

క॥ నీసాధన నీకెందుకు

నీసానికిఁ బనికిరాదు వినుమాయయ్యా

నే సాధులచేవిన్నది

యేసాధనలేనిబోధ నెఱిఁగింతుఁబోను। సాధనలందు మఱిగి తేరాను॥ ఏసాధనలఁజోలి యేనొల్లనని నీవు బాసఁజేసితివేని। పరిపూర్ణబోధ నే॥ నెఱిఁగింతుబోను॥

తా. ఓ శిష్యా! నీసాధన చతుష్టయ సంపదగవ్వకైనను పనికిరాదు.అదినీకెందుకు?నేను సాధులచే వినిన యీ యచలబోధను

నీకుపదేశించెదను. నీవు యితరబోధలకై వెదకకుము. నీకు సాధన సంపత్తిపై ప్రేమయున్నచో నాకడకురావద్దు. వాటినిం జేయనని ప్రమాణము జేసితివేని: యీపరిపూర్ణబోధ నొసంగింతును.

విశే:—హఠయోగము మొదలగు అష్టాంగయోగాభ్యాసములు. దేహపటుత్వమునకు పనికివచ్చునేగాని; బోధవినుపించుకొనుటకు వినియోగపడవు—వీనినే, నీసాధనములని చెప్పెను. అష్టాంగ యోగములు:—

1 యమము=శరీరమునే సాధనముగా జేయుట [ఇంద్రియనిగ్రహము,]

2 నియమము=ప్రతిజ్ఞ [ఏర్పాటు]

3 ప్రాణాయామము=ముక్కుపుటములనుండి సంచరించు వాయువును నిరోధించుట,

4 ప్రత్యాహారము=విషయములనుండి యింద్రియముల మరలించుట.

5 ధ్యానము=చంచలము లేక దేవుని మనస్సులోదలచుట.

6 ధారణ=భగవంతునిదప్ప యితర మెఱుగకుండుట.

7 మననము=చింతన గమనము.

8 సమాధి=మనోలయము.

క॥ గురువర పరిపూర్ణంబన
నెఱుకన నివిరెండునెట్లు, నెఱుకోద్భవ, మిం
కెఱుక చనుచోట నెయ్యది
యెఱుకను నేనెట్లువిడుతు నెఱింగింపుమనెను। అంతనెరుకన్ దెలిగింతునవెను॥ చరణమ్ములని రెండు కరములంగొని తన। శిరమున ధరియించి శరణని యాశిష్యు॥ డెఱింగింపుమనెను। 25

తా. శిష్యుండు; గురువర్యుని పాదములు యిరు కరంబులను బట్టి శిరముపై ధరియించి యిట్లని యడిగెను గురువర్యా! 1 పరిపూర్ణ

మనియు 2 యెటుకయనియు, గలవనిరి. అందులో పరిపూర్ణము సత్యమనియు, యెఱుక యసత్యమనియు చెప్పితిరి. లేనియెఱుక యెందు బుట్టినది; యెట్లుపోవును. దానిని నేనెట్లు వదలుకొనవలయును. ఇదంతయు నాకు జెప్పుము'' అనిన శిష్యునితో గురుడు "అటులనే జెప్పెదను" వినుమనెను.

క॥ మొదలచలము నెఱిఁగించెద
విదితముగా లేనియెఱుక వివరింతుఁబయిన్
దుదినెఱుకను విడిపించెద
మదిలో నామాటనమ్మి మఱివింటివేని। సంశయబుద్ధి మాని తివేని॥ పదుగురు నినుజూచి। "భళిసెభాసిత్రోవ। కెదురు లే" దనునట్టు లిదిగోనేఁ జేసెద॥ మఱివింటివేని॥ 26

తా. శిష్యా! నీకు మొట్టమొదట పరిపూర్ణమగు అచలమును తెలియజేసెదను. పిమ్మట, అనిత్యమైనయెఱుకగు చలమును వివరించెదను. కడపట లేనియెఱుకను విడిపించెదను. నామాట నీమదిలో నమ్మి సంశయముమాని వింటివేని పదుగురు నిన్నుఁజూచి "భళీ సెభాస్ యీత్రోవకెదురులేదు యిదే మేలుమార్గము" అని మెచ్చుకొనునట్లు, నే నిదేచేసెదను.

క॥ మీారంతవారు గనుకనె,
జేరితి మీాపాదసేవ సిద్ధించుటకై,
లేరింతవారు జగమున
లేరని నామదికిఁదోచె లెస్సగవినుఁడీ। ఆజ్ఞకు మీాఱ। లేదు గనుగొనుఁడీ॥ యేరీతి వినుమంటి। నారీతి వినియెద। మీారానతీయుండీ। త్రోరాముయీాబోధ॥ లెస్సగవినుఁడీ॥

తా. అయ్యా! మీాతో సమానులగు వారీజగమున లేరని నామదికి దోచినది. మీారంతవారుకనుకనే, నేను మీాపాదసేవకై జేరితిని

బాగుగావినుఁడు. మీయాజ్ఞజవదాటను. మీరెట్లు వినుమనిన యట్లే
వినియెదను. ఈబోధను పూర్తిగా మీరు నాకెఱిఁగింపుడు.

క. ముద్దులనైనను దొల్తురు,
బుద్ధుల బద్ధత్వమడవి పాల్సేతురు, మీ
వద్దికివచ్చిన గని, పరి
శుద్ధపు బోధోక్తమైన సూక్తులుచెప్పి। అందుకు దగిన।
యుక్తులుగప్పి। పెద్దలచే మీపద్ధి సిద్ధి వినివచ్చితి। దిద్దుఁడిదేవట్టి। బుద్ధి
హీనుఁడ నన్ను॥ సూక్తులుచెప్పి॥ 28

తా. ఓగురువర్యా! తాము "తమవద్దకువచ్చిన యవివేకుల యొక్క చెడుగుణమును బోగొట్టి వివేకులుగను, పామరులపామరత్వం బోగొట్టి శ్రద్ధగలవారలగను. పరిశుద్ధమైన బోధకు తగినయుక్తులు పన్ని బోధించి బాగుచేయుదు"రని పెద్దలవలన నేను విని వచ్చితిని. నేను తెలివిలేనివాఁడను మీరు యుక్తి యుక్తమైన సాటువలతో నాకుబోధించి నన్ను బాగుచేయుడు.

క। సూటిగను బోధనామది
నాటిన దిఁక చాలుచాలు నను నీవై నీ
నోటను బలికెడు దాకను
సాటువలను జెప్పుచుండు సరెరా నామాట। రాగోరుదు,
మఱినేనేమాట॥ నూటికొక్కటిచెల్లు। మాటని తెలియుము। మాటి
మాటికి వట్టి। పాటలేటికినింక॥ సరెరా నామాట॥ 29

తా. [అనిన శిష్యునితో గురుఁడిట్లు చెప్పుచున్నాడు] ఓశిష్యా! "ఈబోధ నామనస్సున బాగుగా పట్టినది, ఇఁక చాలును" అని నీవు చెప్పెడి వరకును, నేను సాటువలను చెప్పెదను. ఇకనేనాపద్ధతి నామాట నూటికి సూత్రముల కొక్కటే యగునని తెలిసికొనుము. ఊరక పాటలు పాడుటవల్ల లాభమేమి?

క॥ తానే నకను నుండిన,
దానికిఁ బేరేమిబయలు దానేననుచున్
నేన నెదవు నేనెవ్వఁగు
లే నెఱుకను నమి యుండి లేనేలేననుమీ। అట్లానంటే। లేనేలేవుసుమీ। లేనేలేఁసి నేను। లేకపోయిన వెనుక। దానుండు,కథయంటె। దా నెట్లెఱిఁగెదవీవు॥ లేనేలేననుమీ॥ 30

తా. తాననియు నేననియు చెప్పకుండుటయే పరిపూర్ణ మనబడును. నీవు యెఱుకనునమ్మి నేనే అని చెప్పెదవు. నేను అను నీవు యెవ్వడవు? ఆయెఱుక లేనిదగుటచే నీవును లేవు. నేను అనునది లేక పోయినదగుటచే తాను యనునది యుండునుకదా? యని నీవంటివేని దాని నెఱిగిన వారెవ్వరున్నారు? లేరు. కావున, నేను, తాను, అనునవి లేవు.

క. మీరాజ్ఞయిచ్చి యుంటిరి,
నేరుపుతో బయలు నెఱుక నెఱిగించి పయిన్
పేరణతు నెఱుకననియె
ట్లారీతిని యెఱుకపఱచు మయ్యా।మ్రొక్కెదను। అనుమానము–చెయ్య కెయ్యెడను॥ సారెకుమీపాద జలజయుగ్మము, నాహృత్సారసమునవిల్పి నల్పుచు పూజనో॥యయ్యా।మ్రొక్కెదను॥31

తా. [గురుఁడట్లనఁగా విని శిష్యుండిట్లనియె] ఓ గురువర్యా! "ప్రారంభమున బయలును, పిదప యెఱుకను వివరించి తరువాత యెరుకను పోగొట్టుదు" నని మీరుచెప్పువారు మీపాదపద్మములును నామనస్సుననిల్పి. మ్రొక్కుచు మీసేవజేయుచు, అనుమానమునొందకవినియెదను.

క॥ పుట్టుట గిట్టుట లేకయుఁ,
పుట్టుకు గిట్టుకు నెఱుకను పోడిమెఱుఁగకన్

జిట్టువలె కదలకుండును,
బట్టబయల్, యట్టిదెఱిఁగి భావింపదగును। నెట్టుకచేత సేవిం
పదగును॥ వట్టియాశలచేతఁ బట్టుబడకను, యీగుట్టు దేశికునోట గట్టిగ
తెలుసుక॥ భావింపదగునూ॥ 32

తా. గురువిట్లనియె: — శిష్యా! జననమరణములు లేనిదిబయలు
జననమరణములుకలది యెఱుక. బయలు యెఱుగను యెఱుఁగక
పర్వతము భంగిస్థిరముగా నుండును. యెఱుకవలన పరిపూర్ణమును
తెలిసికొనవచ్చును. ఈమర్మమును గురుముఖముగా నుపదేశమునొంది
యెఱుకసహాయముచే పరిపూర్ణమును యెఱుగవలయునేగాని వట్టి
యాశలవలన ఫలము లేదు.

క॥ ఎఱుకైన రీతినుండును,
నెఱుక నవశ్యంబటంచు నెన్నినయెఱుకకు,
యెఱుఁగు నని నను నెఱుకే

యెఱుగుట దుర్లభమునుమ్మీ యీయుత్తబయలు। ఎఱుఁ
గునెయెఱుక నెఱుకనిబయలు॥ పెఱుగదు విఱుగదు యెఱుగదు తరు
గదు। అరుగదు కరుగదు। తిరుగదు మెఱుగదు॥ యీయుత్త
బయలు॥

తా. "ఓశిష్యా! ఎఱుక అన్నివిషయములు యెఱిఁగినట్లుండును,
అది ముఖ్యమనియెంచునది యెఱుక. అట్టియెఱుక యెఱుగుదు నని
యనుకొనుటే గాని తన్నెఱుఁగ లేదు. పరిపూర్ణమును యెఱుక నిత్యము ని
యెరుగదు. పరిపూర్ణమునకు పెరుగుట, విరుగుట, యెఱుగుట, తరు
గుట, అరుగుట, కరుగుట. తిరుగుట, మెరుగుట, మొదలగు వికార
ములేమియు లేవు।

విశే: — బయలు=పరిపూర్ణము, ఎఱుకే తన్ను తానే నిజమని
యెంచును. పరిపూర్ణమట్లెంచదు.

క. పలుకున (బలుకఁగరాకను,
దలపోసెదమనినమదికి దగులకయెపుడున్
ములు(గుచ్చసందులేకను.

గలిగున్నది బట్టబయలు గదరమాయన్నా। యిదిగో
చూడు। కదలదోయన్న॥ పలుకన్న పలుకక। తలపన్న దెఱుఁగఁక। చలి
యెండవానల। కలయకనిలుచుండు గదరమాయన్నా॥ 34

తా. శిష్యా! పరిపూర్ణమును, ఇట్టిదని మాటలువర్ణింపలేవు.
మదిలో దానిని తలపోయుదమన్న సాధ్యముకాదు. ముల్లు(గుచ్చుట
కైన సందులేక పరిపూర్ణము, అంతటను వ్యాపించియున్నది. అది కద
లదు మాట్లాడదు, ఆలోచింపదు. ఎండకు యెండక, వానకు తడువక
స్థిరముగానుండును.

విశే:—పరిపూర్ణము నిత్యమొకరీతిగనేయుండును. ఇది
చూచుటకు కనబడదు. దీనిని గురుముఖముగా తెలిసికొనవలెను.

క॥ సామర్థ్యమేమి చూపదు
కామక్రోధాదికముల గలయ దనిశమే
భామ లెఱుఁగదితరుల

యేమనినను మారువల్కదీబట్టబయలు। దీనిక్రెమొక్కెద।
యితర జేజేలూ॥ నామరూపక్రియ। నటనలన్నియు మీాజే యేమని
యనరాక। యేకమైయున్నది॥ ఈబట్టబయలు॥ 35

తా. శిష్యా! ఈపరిపూర్ణము తన శక్తిసామర్థ్యములనుచూపిం
చదు. కామక్రోధాది యరిషడ్వర్గమునకు లోబడదు. ఎటువంటిపాపము
లనైన నంటనీయదు. పరులేమని తన్ను భాషించినను తిరిగి పలుకదు.
ఇట్టిపరిపూర్ణమునకు యితర దేవతలు నమస్కరింతురు. ఇది నామ
రూపక్రియాదివృత్తుల నన్నిటిని మీాఱి ఇదిట్టిదనుట కలవిగాక,
యేకమైయున్నది.

విశే:—అరిషడ్వర్గము=1 కామము=కోరిక, భోగేచ్ఛ, 2 క్రోధము=కోపము, అసూయ, 3 లోభము=అత్యాశ, పిసినిగొట్టుతనము 4 మోహము=వలపు; చిత్తవైకల్యము 5 మదము=గర్వము మత్తు 6 మాత్సర్యము=పగ, మచ్చరము, ఇవి మానవుని సంకెళ్ళవలె బాధించి, నాచివేయును.

క॥ దానము ధర్మము సగుణ
ధ్యానము ప్రతిమార్చనంబు। తపజపతీర్థ
స్నానములు ముక్తిదములని
మానవుఁ డొనరించు బయలు మాటాడదేమి। యెఱుకే లేదు। మాటాడదేమి॥ ఔను కాదనకనీ। వనక నేననకొక్క॥ మేనైన తాగాక। మితిమీఱియున్నది॥ మాటాడదేమి॥ 36

తా. శిష్యా! మానవుడు, దానధర్మములు, సగుణధ్యానము విగ్రహారాధనము, జపతపము, పుణ్యనదీ స్నానములు మోక్షము నిచ్చునని చేయుచుండును. ఇవన్నియు పరిపూర్ణమునకు లేవు గావున మాటాడదు. ఔననిగాని కాదనిగాని, నీవనిగాని, నేననిగాని, అనక ఒక్కశరీరమునైన నాటక, యన్నిటిని మించియున్నది.

విశే:—సప్తమోక్షమార్గము. 1 దానము=ఈవి, 2 ధర్మము=న్యాయముగానడచుట, 3 సగుణము=సాత్వికగుణములు. 4 ప్రతిమార్చనము=విగ్రహముల నారాధించుట, 5 జపము=దేవుని యుపాసించుట 6 తపము=దేవునిగూర్చి నియమవ్రతముతో తపస్సుచేయుట, 7 తీర్థస్నానము=కాశి గయ ప్రయాగాది పుణ్యతీర్థములలో స్నానము చేయుట,యీ యేడును మోక్ష సాధనములందురు. పరిపూర్ణమునకు 1 స్థూల 2 సూక్ష్మ 3 కారణములను మూడు శరీరములును లేవు ఇది సర్వవ్యాపి.

క॥ ఇంతింతని యనరానిది
వింతలు సేయనిదినెన్ని విధములఁగనినన్

చింత లెఱుంగని దీబయ

లెంతని నేవిన్నవింతు నిఁక మీఁదవృథగా। తెలుపుట
వినుటకిది పెద్దకథగా॥ సంతత మొకరీతి । సకలదేశములయం । దంతట
నిండియున్న। దదుగో పరిపూర్ణము॥ఇఁక మీఁద వృథగా॥ 37

తా. శిష్యా! పరిపూర్ణము అట్టిట్టిదని చెప్ప వీలుకానిది. ఏ వి
చిత్రములు నెఱుగనిది ఎన్నివిధముల జూచినను మనస్సున కందనిది.
నీవు వినుటకు, నేను కథగా వృథాగా చెప్పలేను, ఆ పరిపూర్ణము
యెల్లవేళలందు నెల్లచోటులందు నిండియున్నదని తెలిసికొనుము.

క॥ ఆకాశాదిక భూతా
నీకాత్మకమగుచు నెఱుక యీజగమయ్యెన్
రాకడ పోకడగలదై

ప్రాకటముగ దీపిలోను బట్టబయలిదిరా। కానిదియంటె,
పట్టిపల్కఁ దిరా॥ లోకత్రయము తన లోపలదిఱుగఁగ। జోకతో దాని। జో లెఱుఁగదదిమేమొ॥ బట్టబయలిదిరా। 38

తా. శిష్యా! ఆకాశము, గాలి, అగ్ని, జలము, భూమి, అను
నీ పంచభూతముల స్వరూపమైనది యెఱుక, ఆయెఱుకచే యీజగ
మయ్యెను, ఇది జననమరణములుగలిగియున్నది. ఈ యెఱుకచేత తెలి
యబడుచున్న యీపరిపూర్ణము చూడుము. ఇది కాదంటే వేరి వస్తు
వగును. మూడులోకములు తనలో దిరుగుచుండినను ఈ బట్టబయలు
యేమియు నెఱుగదు.

విశే॥ పంచభూతములు:—ఆత్మయందున ఆకాశమును, ఆకాశ
మందున వాయువును, వాయువునందు అగ్నియు, అగ్నియందు,
నీరును, నీటియందు భూమియును, పుట్టెను. భూమియందు ఓషధు
లును. ఓషధులందు, అన్నమును అన్నమునందు సకలజంతు జాలమును
గల్గెను. ఆజంతుసృష్టియే యీజగము—

ఒక్కొక్క భూతమును అయిదేసి భాగములుగా భాగించిన వే
ర్వేర వివరములు అగును. ఒక్కొక్క భాగమునం దొక్కొక్కటిచేరిన

వృద్ధియగుటగాని, లయమగుటగాని సంభవించును ఒక్కొక్క అంశకు అనేక విధములు యేర్పడును. ఆ యేర్పాటికింద గమనించవలెను.

—• పంచభూతములవలన పుట్టిన స్థూలదేహావివరము •—

భూతములు పృథివి	జలము	అగ్ని	వాయువు	ఆకాశము
ఎముకలు	రక్తము	ఆకలి	చలనము	కామము
చర్మము	మూత్రము	దాహము	గమనము	క్రోధము
మాంసము	శుక్లము	నిద్ర	తీవ్రము	లోభము
నరములు	శ్లేష్మము	ఆలస్యము	లజ్జ	మోహము
రోమములు	మెదడు	సంగమము	భయము	మదము
				మత్సరము

ఇరువై అయిదు తత్త్వములు.

పంచభూతలందేర్పడిన సూక్ష్మదేహావివరము పంచీకరణము.

	పృథివీపంచకము	ఉదకపంచకము	అగ్నిపంచకము	వాయుపంచకము	ఆకాశపంచకము
ఆకాశతత్త్వములు	వాక్కు	శబ్దము	శ్రోత్రము	సమాన వాయువు	జ్ఞానము
వాయుతత్త్వములు	పాణి	స్పర్శము	త్వక్కు	వ్యాన వాయువు	మనస్సు
అగ్నితత్త్వములు	పాదము	రూపము	చక్షు	ఉదాన వాయువు	బుద్ధి
ఉదకతత్త్వములు	గుహ్యము	రసము	జిహ్వ	ప్రాణ వాయువు	చిత్తము
పృథివితత్త్వములు	గుదము	గంధము	ఘ్రాణము	అపాన వాయువు	అహంకారము
సమిష్టితత్త్వములు	కర్మేంద్రియములు5	మాత్రలు 5	జ్ఞానేంద్రియములు5	ప్రాణేంద్రియములు5	అంతేంద్రియములు5

—: పంచభూతములు యావద్వివరములు:—

వివరములు	పృథివి	జలము	అగ్ని	వాయువు	ఆకాశము
అధిదేవతలు	బ్రహ్మ	విష్ణు	రుద్రుడు	ఈశ్వరుడు	సదాశివుడు
రంగులు	పీత	శ్వేత	రక్త	నీల	ఇంద్రనీల
ధర్మములు	కఠినము	ద్రవము	ఉష్ణము	అరుగుట	బయలు
కర్మములు	ధారణము	పిండీకరణము	పచనము	చలనము	తెరపిచ్చుట
శక్తులు	క్రియా	జ్ఞాన	ఇచ్ఛా	ఆది	పరా
స్థలములు	పిక్కలు	తొడలు	కుక్షి	కంఠము	ముఖము
మాతృకలు	లకారం	వకారం	రకారం	యకారం	హకారం
గుణములు	శబ్దము	శబ్దము	శబ్దము	శబ్దము	శబ్దము
	స్పర్శము	స్పర్శము	స్పర్శము	స్పర్శము	,,
	రూపము	రూపము	రూపము	,,	,,
	రసము	రసము	,,	,,	,,
	గంధము	,,	,,	,,	,,

క॥ తండోపతండములుగా
దండి ఝషాదికములన్ని తనలోపలను
గ్గండత నుండినఁ బోయిన
నిండుసముద్రంబు రొంపిఁగ కుండునెప్పటికి। పరిపూర్ణమి।
ట్లుండునెప్పటికి॥ రొంపిమూవులరీతి। నుండెడు బ్రహ్మాండ। ముండినఁ
బోయి। నిండు కుత్తుకగ॥ నుండునెప్పటికి॥ 39

తా. శిష్యా! మహాసముద్రము, తనయందుండెడి మత్స్యాది
జలజంతువులు తండోపతండములుగా పుట్టినను చచ్చినను తెలిసికొన
జాలదు. అట్లే పరిపూర్ణము తనయందుండు రొంపిమూవులవంటి

యీబ్రహ్మాండ ముండినను, పోయినను, తెలిసికొనజాలదు. (ఎఱుకకు మాత్రము దోచును.)

క॥ ఎఱుకతో వచ్చిన విశ్వ
మెఱుకతోఁ జనుగాని నిల్వదిబయలైతే
నెఱుకతో రాదెఱుకతోఁబో
దెఱుకతో సందేమిలేదు యిదినిశ్చయమురా! ఉండుండి

యీ ౹ యెఱుకతానౌరా । యెఱుకనెఱిఁగిన వస్తు వెఱుకని తెలియును, యెఱుక నెఱుగదు బయ లిట్టిదట్టిదియన॥ యిదినిశ్చయమురా॥ 40

తా. శిష్యా, ఈ ప్రపంచము, ఎఱుకవలన తెలియబడ్డది కావున యెఱుకతోనే పోవును. పరిపూర్ణమట్లు యెఱుకతోరాదు. యెఱుకతోఁబోదు. పరిపూర్ణమునకు యెఱుకతో నేవిధమైన సంబంధమును లేదు. ఉండుండి యీయెఱుకతానౌను. యెఱుకయొక్క విధము యెఱుకకే తెలియును. పరిపూర్ణమునకు యెఱుక యిట్టిదని తెలియదు.

విశే:—తానౌననగా—తాను తానను అహంభావమునొందుట.

క॥ రవి తమస మున్న దెఱుఁగునె
ప్రవిమలదావాగ్ని చెదలు బట్టు టెఱుఁగునే
దినమును రాతిరి, రాత్రిని
దినమెఱుఁగునె లేమి లక్ష్మీ దేవియెఱుగునా। అన్నమును

క్షామ దేశ మెఱుగునా॥ భవనాశోస్థితుల కా పాడేటికను । భవనాశ స్థితి లేని బయలెల్లెఱుఁగునా॥ లక్ష్మీదేవియెఱుఁగునా॥ 41

తా. శిష్యా! సూర్యుఁడు చీకటినెన్ని, కార్చిచ్చు చెదపురుగులను, పగలు రాత్రినిన్ని. రాత్రిపగటినిన్ని, దరిద్రము లక్ష్మి నిన్ని, లక్ష్మి దేశ దరిద్రమును, తెలిసికొనుటకు వీలులేదు. (ప్రతివస్తువును దానికి విరోధమగు వస్తువునుగూర్చి యెఱుఁగజాలదు) అట్లే జననమరణ

ణములతోఁ గూడిన యెరుకయొక్క విధమును. దానికి విరోధమయిన జననమరణములు లేనిదయిన పరిపూర్ణము తెలిసికొనజాలదు.

వి శే:—పై పద్యమున 3, 4, పాదములు, రెండు ప్రతులలోను ప్రాసతప్పుగనుండుటచే, దినము = పగలు, అని యర్థముండుటచే సవరించితిని.

కII ఎఱుకైన భూతపంచక
మెఱుకకుఁ జరణములు కటియు హృదయముగళమున్
శిరము న నర్యోచు గ్రమమున
ధరణి మొదల్ జేసియిట్లు తనయా గుర్తెఱుఁగు। గగనము బయలం। చనరాని దెఱుఁగు॥ యెఱుఁగ కాకాశము । పరిపూర్ణమనుచు కొం।దరు బల్కిరిదివిని। గుఱిదప్పియుండేవు॥ తనయా గుర్తెఱుఁగు॥ 42

తా. శిష్యా! ఎఱుకకు పృథివ్యాది పంచభూతములే దేహము ఎట్లనిన=1 పృథివి కాళ్ళు 2 అప్పు నడుము 3 తేజస్సు రొమ్ము, 4వాయువు కంఠము. 5ఆకాశము తల. కావున కుమారా! ఈరహస్యమును తెలిసికొనుము. బయలు అను శబ్దమునకు, ఆకాశమని యర్థముండుటచే కొందరు భూతాకాశమే బయలని చెప్పుదురు. వారికి తెలియదు. నీవామాటను విని గుఱి దప్పకుముసుమా! ఎందుచేత ననఁగా। ఆకాశము యెఱుకయొక్క తలయగుటచేత, బయలు కానేరదు. ఆకాశమొక్కటే, అంతటవ్యాపించి యున్న పరిపూర్ణము కాదని తెలిసి కొనుము.

కII విత్తే చెట్టయి పుట్టును,
విత్తే విస్తనమురీతి వెలయునుధర పై.
విత్తుకు చెట్టుకువేరే
విత్తైన మొకటున్నదనిన వినఁగూడదోయీ। తనకుఁ

దాఁబు! ట్టును వినవోయీ॥ విత్తుచెట్టులరెంటి! విధమీభూమెఱుఁగదు!
ట్టుత్త బయలెఱుఁగను! సత్తుచిత్తునురెంటి! విన గూడనోయీ॥ 43

తా. శిష్యా! విత్తనమే చెట్టయిపుట్టును. చెట్టునుండియె విత్తనము పుట్టును, విత్తనమున్ను చెట్టున్ను యొకదానికొకటి పరస్పర కారణములేగాని వేరేయితర కారణములులేవు. విత్తమునకును వృక్షమునకును గల సంబంధమును భూమి యెఱుఁగదు. అట్లే; సత్తువలన చిత్తుపుట్టును. చిత్తువలన సత్తుపుట్టును. యీరెంటికిని పరస్పర కారణములేఁ గాని వేరే యితరకారణములులేవు. ఈసత్తు చిత్తులకుగల సంబంధమును పరిపూర్ణము యెఱుగదు—

విశే:—సత్తు=నిత్యమైనది. దేహము, చిత్తు=జ్ఞానము. ఎఱుక.

క॥ చెట్టే మూలమువిత్తుకు,
జెట్టుకు మూలంబువిత్తు క్షితిపై రెండున్,
బుట్టినఁ జచ్చిన రెంటిని,
గట్టిగఁదానెఱుఁగకుండు గదరా! యీనేల! నేనీరీతిఁ! గను.

గొననేల॥ పుట్టుచు గిట్టుచు! పొలుపొందు తను వెఱుక! నిట్టివిచిత్రము
లెన్నఁ డెఱుఁగదుబయలు॥ గదరా! యీనేల॥ 44

తా. శిష్యా! విత్తనమునకు మూలము చెట్టుకు, చెట్టుకు మూలము విత్తనము. భూమికి ఈవిత్తనము యీచెట్టుపుట్టేదిన్ని, చచ్చేదిన్ని, తెలియనేరదు. అట్లే జననమరణములతో గూడిన యొడఁ కనుగాని, యీజగత్తునుగాని! పరిపూర్ణము తెలియనేరదు.

క॥ కనుమూసినఁ గనుదెఱచిన,
కనుమఱుగింతైనలేక కానంబడుచున్
గనుగొన శక్యముగాగను
యనిశము నొకరీతినుండు నతఁడెషడ్గుణుఁడూ! నీనికని వెతల.

నతిఁడొందఁడెపుడూ॥ వెన్నెలలోపల। వెలగకాయలరీతి। నన్ను విశ్వము, నెఱుక। నెన్నడు మెఱుఁగక॥ యతఁడె నిర్గుణుఁడూ॥ 45

తా. శిష్యా! కన్నులుమూసికొనియున్నను కన్నులు తెఱచి యున్నను. కొంచమైన కనుమఱుగులేక స్పష్టముగ పరిపూర్ణము కన బడుచుండును. దానిని యిట్టిదని చెప్పుటకుసాధ్యముకాదు. ఈనిష్టను బొందినవాఁడెల్లపుడునో కేరీతిగ నుండును. అతఁడే నిర్గుణుఁడు. అతఁడు వెన్నెలయందున్న వెలగకాయలవలెకనబడని, ఈజగత్తునుమెఱుకను. కనుగొనలేడు. వీటినిగూర్చి విసిగాని చూచిగాని విచారపడఁడు. అట్టివాఁడే నిర్గుణుఁడుసుమా!

క॥ ఎఱుకే దేహేంద్రియములు,
నెఱుకె వర్ణాశ్రమములు, నెఱుకే శృతులున్,
ఎఱుకే నీవును నేనును,

యెఱుకే సతిసోదరాదు లెఱుఁగుమువత్సా!। నేఁదీర్చెద నిదుగోనీయిచ్ఛా॥ హరహర బ్రహ్మాది సురనర గిరితరుమృగచరా। చరము లెఱుకయని యెఱుఁగుమువత్సా॥

తా. శిష్యా! మనస్థూల సూక్ష్మకారణమను దేహమును, దేహేంద్రియములు పదియును, బ్రహ్మ, క్షత్రియ వైశ్యశూద్రులను చతుర్వర్ణములును, బ్రహ్మచర్య, గార్హస్థ్య, వానప్రస్థ సన్యాసములను నాలుగాశ్రమములును, ఋగ్యజుస్సామఅథర్వణములను చతుర్వేదము లును, స్మృతులును, నీవునేను, అనుటయును, సతిసోదరాదిబంధువులును, విష్ణు యీశ్వర బ్రహ్మలను త్రిమూర్తులును, సురనరులాదిజాతులను, గిరి, తరు, మృగాదిచరా చరములును [బ్రహ్మమొదలు తృణమువరకు నుగల ప్రాణులన్నియును] యెఱుకేయని తెలుసుకొనుము. వత్సా! నీ కోరికదీర్చెదను.

విశే:—దశేంద్రియములు 1 త్వక్కు 2 చక్షువు 3 శ్రోత్రము 4 జిహ్వ 5 ఘ్రాణము=ఇవి జ్ఞానేంద్రియములు 1 వాక్కు 2 పాణి 3 పాదము 4 వాయువు 5 ఉపస్థ. ఇవి కర్మేంద్రియములు

క॥ ఎఱుకే విద్యా విద్యలు,
నెఱుకే ప్రణవంబునాద మెఱుకే కళయు
న్నెఱుకే బిందువు చిత్స
త్తెఱుకే యానందమసే। తెఱుఁగు సమబుద్ధి। నీనామాట
లెఱుకె నీబుద్ధి॥ ఎఱుకే నిర్గుణసగుణ। మెఱుకే యెఱుఁగనుయిట్టు
లెఱుకను యిదియొంత। యెఱుఁగ జేసితి నీవి॥ క్లెఱుఁగు సమబుద్ధి। 47

తా. శిష్యా! విద్యయు అవిద్యయు, ఓంకార నాదము, కళ, బిందువు, చిత్తు, సత్తు, సచ్చిదానందము, నీవు నేను మాట్లాడుమాటలు సగుణ నిర్గుణబ్రహ్మము నందలిభేదము, ఎఱుక యేసుమీ! ఈయెఱుక తానేయెఱుకనని తెలిసికొనుము. ఈవిధముగా దీనిని నీకు నేజెప్పు చున్నాను. నీవు సరియగుబుద్ధితో దీనిని తెలిసికొనుము.

విశే:—పరిశీలింపనిముందు నిజముగాదోచి, పరిశీలించిన పిదప అబద్ధముగా దోచునదే అవిద్య ప్రణవనాదము= ఓంకారనాదము.

అ 1 ఆద్యమైన మహాప్రకృతి } ఈతొమ్మిది ప్రకృతులచే
ఉ 3 సత్వరజస్తమములు త్రిగుణంబులు } తనే జగత్సృష్ట్యాదులుకలి
మ 5 పృథివ్యాది పంచభూతములు } గెను —

= ౯ — నవము. ఉత్కృష్టమైన నవసంఖ్యయే ప్రణవము అ=విష్ణువు. ఉ=బ్రహ్మ, మ=ఈశ్వరుడు, అ. ఉ. మ=ఓం, ఓం అనగా పరబ్రహ్మ.

క॥ ఎఱుకే యిహపర సౌఖ్యము
లెఱుకే జ్ఞానంబు, జ్ఞేయ మెఱుకేమోక్షం
బెఱుకే భక్తి విరక్తులు,
నెఱుకే సంకల్పమనియు నెఱుఁగు, సత్కీర్తి। యొక్కడి

కొరా। యెఱుకసంపూర్తి॥ యెరుకే జీవుఁడీశుఁ। డెరుకే తదేకాంత।
మెఱుకే సర్వమునేగు। రెఱిఁగి చెప్పితి, నీకీలెఱుఁగు సత్కీర్తి॥ 48

తా. శిష్యా! ఈలోకమందలి పరలోకమందలి సౌఖ్యములును జ్ఞానమున్ను జ్ఞానసాధనములున్ను, మోక్షము, భక్తి, వైరాగ్యములున్ను, సంకల్పమును, ఇవియన్నియును యెరుకయే, యీయెఱుకు సంపూర్తి లేదు. జీవేశ్వరులును, ఏకాంతమును, సమస్తమున్ను యెఱుకయే, నేను సర్వము తెలిసినవాఁడను కావున నీకు చెప్పితిని దీనిమూలమును నీవు గ్రహించి కీర్తినిపొందుము.

క॥ చింతలకోటన యెఱుకే,
వింతల పుట్టిల్లనంగ నెలసిన దెఱుకే
తంత్రుల పేటన యెఱుకే

పంతములకుఁ జూడమూల। బలమన్న దెరుకే। జగజ్జాల।
మూలమన్న దెరుకే॥ భ్రాంతులకెల్లరు। పట్టణమన జెల్లి కాంతలపురుషుల
గలిగించుటకుమూల॥ బలమన్న దెరుకే। 49

తా. శిష్యా! ఎఱుక; చింతలకు పుట్టినిల్లు, చిత్రవిచిత్రములకు ఆటపట్టు, తంత్రములకు నివాసభూమి, పంతములకు మూలాధారము. సర్వప్రపంచమునకు జన్మకారణమగు జగత్సూత్రధారుఁడా తానే, యీయెఱుక సమస్తకోరికలకు వాసస్థానమనవొప్పి స్త్రీపురుషుల యుత్పత్తికి మూలకారణమైనదిసుమా?

క॥ అన్నియుఁదానై, తనకవి
పన్నుగ వేరనుచునోటఁ బలుకుచు, మఱితా
నన్నిటి నెఱిగెడియెరుకై

యున్నానవియెఱుక కెఱుకై యూహింపుచుండు తన।లోఁ
దాన। మోహింపుచుండు॥ ఎన్నోవిచిత్రాప్తి। యెరుక నేతలుపిగాను
యున్నదిలేదుఁలే। కున్నదికలదని॥ యున్నదియూహింపుచుండు 50

తా. శిష్యా! ఈ మొఱుక "జగత్త్రయముసనే. అయినను నాకవి వేఱగును" అని తాను చెప్పుచు తాను అన్నిటి నెఱుగు శక్తిగలదాన ననియు తనలోతాను దలపోయుచు తనమీఁదనే మోహభ్రాంతి కల్గియుండును. ఉన్నదానిని లేదనుచు, లేనిదానిని, ఉన్నదనుచు, తలపోయుచుండును. యీ మొఱుక యొక్క పనులు యెంతో చిత్ర విచిత్రములుగా నుండును

విశే:—ఉన్నది=బట్టబయలు, లేనిది=ఎఱుక.

క॥ వినుమూర్ణ నాభితాఁ బు
ట్టినమీఁదట స్వజనసేయు దినము హరించుఁ
ఘనమగు పట్టణకోట్లను
తనలోపలి దారమునను తానట్టెచనును। అట్లీ మొఱుక। తాఁబుట్టికనును॥ పనిబూని బ్రహ్మాండ। భాండానంతములును।క్షణము లోపలద్రుంచి। కనరాక వేవేగ॥ తా-ట్టెచనును॥ 51

తా. శిష్యా! సాలెపురుగుపుట్టి, తననాభినుండి పుట్టినదారము నుండి చిత్రవిచిత్రముగా గూడులను గట్టి, మఱల వాటినితానే పాడు జేసి, తానుపోవును. అట్లే ఈమొఱుకయుపుట్టి, ఈబ్రహ్మాండ భాండ ముల బుట్టించి క్షణములో వాటిని ధ్వంసముచేసి మాయమైపోవును.

క॥ తలిదండ్రులు జీవేశులు
ఇలవ్యోమము లేనిమేలు నెఱుకమరపులుఁ
కలమేల్కల్పు క్లాసప్రం
బులు సిరన్నములు ప్రకృతి పురుషుఁడాల్ మగడు। గానై మొఱుక। కెఱుకనఁబడదు॥ తెలిసి బయలున్నదని। తెలిసియూ తెలిసిన తెలివిచేసె దీని। దీసిపే యునుప్రకృతి॥ పురుషుడాల్ మగడు 52

తా. శిష్యా! తల్లిదండ్రులు, జీవేశ్వరులు, భూమ్యాకాశములు, తలిమేలుములు,జ్ఞప్తిమరుపును, కల మెలకువులు, శుక్లశోణితములు

నీరు, అన్నములును, ప్రకృతియు పురుషులును, ఆలుమగడున్ను, ఇవి యన్నియును, మెఱుకవలన గలిగినవి. ఎఱుకను సరియగుజ్ఞానమన రాదు. ఇన్నిటను మాయై పరిపూర్ణమున్నది. పరిపూర్ణమును మెఱుక సహాయమున తెలిసికొని బ్రహ్మజ్ఞానివై తత్క్షణమే యీమెఱుకను నశింపజేయుము.

క॥ ఒక దేహధారి తనువున
సకలావస్థలు జనించి చనిన విధమున
న్నకలంకమైన బయలున
బ్రికటితమైలేని మెఱుక బయలుండ జూచి। తనయుచ్చట। పరికించిలేచి॥ యొక కొంతసేపైన। యుండుటకును లేక। సకలము తన వెంట। జనుదేర జనుబట్టు। బయలుండగజూచి॥ 53

తా. శిష్యా! మనుష్యుని శరీరమందు ననేక రోగములువచ్చి పిదప తద్రోగములన్నియు నివారణమగుచున వెంటనే తనకారోగము లతో యవస్థలు నెటులమాయమైపోవునో, అట్లే బట్టబయలునందు మెఱుకపుట్టి బట్టబయలునుచూచి తనచేష్టల నూహించికొంతసేపైనను నిలువక, తన పరివారముతో మాయమైపోవును.

క॥ మెలకువ సుషుప్తిలోపల
నేలాగున దనకుదానె నేతెంచునో గు
ర్తాలీల బయలులోపల
వాలాయము తనకు దానెవచ్చునోయన్నా। వచ్చిపోచ్చి। చచ్చునోయన్నా॥ ఈలోపలనేబట్టు। బయలున్న దెటేగిపోక నిలోక మున నిల్వ। జాలదెఱుంగకుండె॥ వచ్చునోయన్నా॥ 54

తా. శిష్యా! నిద్రయందు మెలకువ తనకు దానే యేలాగున వచ్చునో ఆగుర్తుగానే పరిపూర్ణమునందు మెఱుక తనకుదానే క

బడును. తనకు తానే పెరిగి, తనంతటతానే నశించును. ఈమెఱుక చచ్చుటకుముందే పరిపూర్ణమును తెలిసికొనుము. అట్లు తెలిసికొంటి వేని మెఱుక నిలువదు. అట్లెఱుఁగకుంటివేని మఱల మెఱుక వచ్చును.

క॥ ఆటాడి యాడకుండును,
యాటాడిన మేనిబొమ్మ యాటాడక నే
యాటాడు మెఱుక యనియెడి
యాటాడించేటివాఁడు యతఁడే కర్తా॥ అంతటికిని॥ యుచ

లముకర్తా॥ చేటుపాటులు రెండు॥ చేవచ్చుఫలములు॥ మాటికి నుభ వించి॥ మరణజననములొంద॥ యతఁడేరకర్తా॥ 55

తా. శిష్యా! "శరీరములనెడి బొమ్మలను మెఱుక సూత్ర ధారునివలె, ఆటలాడించును. తానును ఆడును. తానాడక నే ఆడిం చును; ఆడించకయే తానాడును" అని తెలిసి ప్రవర్తించేవాఁడే కర్త సుమా! పరిపూర్ణమునందు సమస్తవస్తువులుండుటచేత, పరిపూర్ణము కర్తయును భోక్తయును కానేరదు. సుఖదుఃఖములు జననమరణములు మొదలగు అవస్థలతో గూడినది మెఱుక కావున. మెఱుకయే కర్తయును భోక్తయునగును.

క॥ దేహమును జూచుకన్నులు,
దేహమునకుఁ వేరులేని తీరున మెఱుకే
కోహంకస్త్వంతవ దా
సోహం సోహంబటంచుఁ జూచుచుండుసుమీ॥ తనకుఁ

దాని॥ దోచుచుండు సుమీ॥ దేహిదేహములనే॥ తెలుగున ప్రసరించి॥ దేహముగాని వి॥ దేహముగా తన్నుతా॥ చూచుచుండుసుమీ॥ 56

తా. శిష్యా! దేహమును చూచెడి కన్నులు దేహమును, వేరు గాని విధమున, ఎఱుకయే "నేనెవఁడను? నీవెవఁడవు? నేను. నేనేవాఁ డను. నేనే బ్రహ్మమును" అని తనంతటతానే యూహించుకొనుచు

తోఁచుచుండును. ఈవిధముగా నెఱుకయే, జీవులను దేహములను తనుగా వ్యాపించి, తాను దేహమునుగాననియు, విదేహినని తలఁచుచుండును.

విశే:—కోహం=నేనెవఁడను, కస్త్వం=నీవెవఁడవు, తవదాసోహం=నీకు నేదాసుండను,సోహం=నేనేబ్రహ్మమును, దేహి=దేహమును ధరించిన జీవుఁడు—"కోహాకస్త్వం" అని చెప్పుట, ద్వైతసిద్ధాంతము. "తవదాసోహం" అని చెప్పుట విశిష్టాద్వైతసిద్ధాంతము "సోహం" అని చెప్పుట అద్వైతసిద్ధాంతము. ఈమతత్రయ సిద్ధాంతములను నెఱుకయని భావము.

క॥ పిండబ్రహ్మాండంబులు
రెండును నీరెంటిలోని రెండహములు, నీ
శ్వాంతములు నాల్గుగూడి, య
ఖండంబగు నెఱుకరూపు గనరానాతండ్రీ! ఇది చెల్పిన! ఘనుఁడే తలి తండ్రి॥ ఖండా ఖండములుగ। గనుపించు నెఱుకను। దండి దామనేటియు। గ్రంథులకలనయున॥ గనరా నాతండ్రి॥ 57

తా, శిష్యా! 1 పిండము, 2 బ్రహ్మాండము, పిండమందుండు అహంకారము, 3 జీవాత్మ బ్రహ్మాండ మందుండు అహంకారము, 4 పరమాత్మ, ఈనాలుగు తునకలునుగూడి యెఱుకయయ్యెను. ఈ తునకలుగాని యఖండమైన యెఱుకను జూడుము. ఈ రహస్యమును జెప్పినఁవాడే తల్లిదండ్రిసుమా! ఈ ఖండాఖండములుగఁ గనబడు యెఱుకను "తాము తాము" అని యహంభావము నొందినవారిని స్వప్నములో జూడుము.

విశే:—అహం=నేను, ఇది జీవాత్మ పరమాత్మలుగా నుండవచ్చును. అహం భావము గలవారలు నిరర్థకులు, పిండమనఁగా పంచభూతవికారమైన ప్రకృతి దేహము, బ్రహ్మాండమనఁగా పంచభూత

వికారమైన మహాప్రకృతి పెద్దగోళము. అనఁగా చరాచరవస్తు ప్రపంచము—

క॥ పరిపూర్ణ మొంటి దక్కని
తరమైన ప్రపంచ మెల్లఁ దగఁ దెలియుము నీ
వెఱుకేయని మదిలోపల
యెఱుకే పరిపూర్ణ మౌటఁ గే దెఱుక నటఁ గేది। యొకటి
లే। దీ రెంటి నెటఁ గేది॥ యెఱుక పుట్టు గృహము। యెఱుఁగని, దీ యెఱుకే
యెఱుకే దాఁ బుట్టిన, దెఱుఁగ బో తే లేదా॥ దెఱుక నెటఁ గేది। 58

తా. శిష్యా! పరిపూర్ణ మొకటి తప్ప మిగిలిన వస్తుప్రపంచ మంతయు నెఱుకయని నీమదియందు తెలిసికొనుము. ఎఱుకయే పరిపూర్ణము నెఱుగుటకు సాధనము. తన్ను తాఁ దెలిసికొనునదియు నెఱుకయే, ఈ రెంటిని తెలిసికొనున దింకొకటి లేదు. ఎఱుక తనజన్మ స్థానము నెఱుఁగదు. తన జన్మస్థానము నెఱిఁగిన చో తనయసత్యమును తెలిసికొనును.

క॥ పాపములు పుణ్యములు భువి
ప్రాపించును యెఱుక చేత భ్రమసినవారికి
ప్రాపింప వెఱుక నెడసినఁ
దాపసులను జత్తమందు దగఁ దెలిసికొనుమీ। ఆగామి బో
ధను జెప్పవినుమీ॥ పాపలలో శుద్ధ। స్ఫటిక సన్నిభమైన। ఆపోజ్యోతి
ప్రత్య। గాత్మను మదిలోన॥ తగఁ దెలిసికొనుమీ॥ 59

తా. శిష్యా! ఎఱుకను నిజమని భ్రమ జెందినవారికి పుణ్య పాపములు లభించును. ఎఱుకను విడచిన తపోధనులకు పుణ్య పాపములు లభింపవు. ఇఁక మీఁద నేఁ జెప్పబోవు బోధను సావధానముగా వినుము. నీకంటి పాపలయందు, నిర్మలమైన స్ఫటికమునలె ప్రకాశించు చున్నదైన ఆపోజ్యోతిని జీవాత్మగా తెలిసికొనుము.

క॥ ఎఱుకన్నను, మఱుపన్నను
యెఱుకకు, నెఱుకన్న, దేహి యే, మాయయనన్
గురుతుగను సాక్షియనినన్,

స్ఫురణయనన్, ద్రష్టయనినఁ జూచు మొక్కటిగా। యిది లేకుంటె। చూడ మొక్కటిగా॥మఱిచలాచలముల। మర్మమెఱిఁగెటిదన్న యెఱిఁగితా లేనస। యెఱిఁగిపోయెసీదన్న॥ చూచు మొక్కటిగా॥ 60

తా. శిష్యా! ఎఱుక, మఱపు, ఎఱుక కెఱుక, దేహము, మాయ, చూచునది, ఆనవాలుపట్టుట, స్ఫురించుట, ద్రష్ట, అనునివి యెఱుకకు పర్యాయపదములగును, అని చూతుము. అది లేనిచో నొకటిగా చూతుము. చలము అచలము, లను యీ రెంటి మర్మములను, ఎఱుక తెలిసికొన గలదు. అట్లు తెలిసికొనిన వెటనే తానే మిథ్యయని గ్రహించి మాయమైపోవును.

విశే:— దేహి=దేహమును ధరించినది, స్ఫురించుట=సర్వవస్తు శాస్త్రజ్ఞానము, ద్రష్ట=చూచువాడు, చలము=నిత్యముగానిది అచలము=నిత్యమైనది, నిత్యముకానిది యెఱుక, నిత్యమైనది పరిపూర్ణము, మిథ్య- అసత్యము.

క॥ అనుమానము మదినూచక,
విను మింకను యెఱుకపేరు వివరించెద, బు
ద్ధ్యన, చిత్తంబన, మానస
మనిన, నహంకారమనిన, నంతఃకరణమనన్। సంకల్పమంచస, యిచ్ఛయనినన్॥ తాను నితరులని। తాగుర్తెఱిఁగెడి దన్న।తను గని యితరులం। జాను దెలిసెడిదన్న॥ నంతఃకరణమన్॥ 61

తా. శిష్యా! అనుమానము నీవుంచకొనక యాలింపుము. ఇంకను జెప్పెదను. బుద్ధి చిత్తము, మనస్సు. అహంకారము. అంతఃకరణము, సంకల్పము, ఇచ్ఛ, తాను యితరుల గుర్తెఱుఁగునది, తన్ను

దెలిసికొని యితరుల దెలిసికొనునది. అను నినన్నియును గానుక వేళ్ళేసూమా!

వి శే:—అంతఃకరణము నాల్గు భాగములు. 1 బుద్ధి=విషయము లనన్నిటిని మఱవి పోకుండ కూర్చియుంచును. 2 మనస్సు=విషయ మునకు యెఱుఁగును. 3 చిత్తము= విషయముల యుక్తాయుక్తముల నాలోచించును. 4 అహంకారము='నేనే యీవిషయముల జేయుచుం టిని వీటికి నేనే కర్తను" అనియూహించును—

క॥ విను మితుకులు యెఱుకను, సా
క్షిని పలికిరి, నేనుసాక్షి నహామని, నీతో
విను నట్లు జెప్పితిని వే
రనఁగూడదు రెండునొక్కటని, తెలుసుకోరా। మాటలభేద। మనికనుకోరా॥ అనరాని, వినరాని,। కనరాని బయలందు। తనకై తానగుదెంచి। తనకై తాఁజనునొకటేయని తెలుసుకోరా. 62

తా. శిష్యా! కొందరు, యెఱుకనుసాక్షియని చెప్పిరి. నీతో నేను, సాక్షిని అహామని చెప్పితిని. ఈ రెండుమార్గములును వేఱుగా దు. రెండును యొకటేసుమా! మాటలభేదమేగాని వేఱుగాదు. అను టకు, వినుటకు, చూచుటకు, సాధ్యముగాని పరిపూర్ణమునందు యెఱుక తనంతటతానే వచ్చి, తనంటతానే పోవును.

వి శే:— వాఙ్మనసగోచరాతీతమయినది. బయలు, అహాము నకును యెఱుకకును మాటభేదమే గాని అర్థభేదము లేదు.

క॥ వన్నియలై దొకచోటను
బన్నుగ కలసినది హృదయ పద్మంబనుచు
నెన్నెదరు, ప్రిజలెఱుకం
దున్నదనుచు, శృతులు పలుకు చున్నవినుసుమ్మా। తెలి యుటమోక్షు । మన్నవి, సుమ్మీ॥ వన్నెలన్నియు మిాలకి । యున్న

వస్తువుజూడ। నెన్నఁడెఱుంగక। యెన్నోరీతుల బలుకు॥ చున్నవి సుమిన్నా॥

తా. శిష్యా! జనులు, "ఐదువర్ణము గలిసినది హృదయపద్మ" మని యెంతురు, శ్రుతులు, "ఆహృదయపద్మమున యొకటిగలదని యు, దానిని తెలిసికొనుట మోక్షమని" పలుకుచున్నవి. ఇట్టి వస్తు లన్నియు మీఱియున్న పరిపూర్ణమును యెన్నడును తెలిసికొనక యెన్నోవిధముల శ్రుతులు పల్కుచున్నవి.

క॥ చులకని యుక్తిగనొక్కటి
తెలిపెద సందియములు దీఱును దీనన్
బలుకున గలిగిన యర్థము
పలుకును విడనాడినిల్వఁ బడుచోటెం కేది। రెందునొక్క। పలుకేయైనాడి॥ తెలియు మీలాగునఁ। తెలివిదేహములయ్యె। తెలివే తనువును బాసి। తెలివెస్థిరముగనిల్వ॥ బడుచోటెం కేది॥ 64

తా. శిష్యా! నీకిపుడు సులభమైన యొక యుక్తి జెప్పెదను దానివలన నీసందియములు తీరును. మాటకు గలిగినయర్థ మాటను విడచి యెక్కడికినిపోదు. శబ్దమును అర్థమును కలసి యొకటిగానే యుండును. రెండును విడబడియుండవు. అట్లే; తెలివియు దేహమును నొకటిగానే యుండును. తెలివి దేహమునుబాసి యుండదు. రెండును కలసిగనే యుండును.

క॥ ఎలుకైన భూతముల, నీ
వెలుగుము, యాకసము, గాడ్పు నింగలమును, నీ
ళ్ళిరు పైన, నేలయును, నే
నెఱిఁగిన పద్ధతిని నీకు నెఱిఁగించి నాను। ముఖ్యముగను। లయ్యేవీట్లతోను। పరిపూర్ణమునుఁగ। నృదుచుఁదమకుఁదామె। మఱి కానరానట్టి। మార్గముగలపీటి। నెఱిగించినాను॥ 65

తా. శిష్యా! ఆకాశము, గాలి, అగ్ని, నీరు, భూమి, ఈ యైదు పంచభూతములే యీయెఱుక, ఈపంచభూతములే జగత్త్రియ మయినవి. నాకు తెలిసిన యీమార్గము నీకు చెప్పితిని. ఇవి పరి పూర్ణమందు తమకు తామే కనబడుచు, తమకుతామే నశించును. ఈరహస్యము నీకుచెప్పితిని.

క॥ ఎఱుకుత్పత్తినిఁ దెలియఁగ
సరసిజ గర్భాదులైన జాలరనెడిచో,
నరుఁడెంతివాఁడు, వాఁడది
యెఱుఁగుదునన వట్టిమాట లివివింతగాక। తప్పదువాని। కికిరాకపోక॥ అరమరలేకని। ద్గురుమూర్తి చరణపం। కరుహాద్వ యార్చన। నెఱుఁగనివరుమాట॥ లివివింతగాక॥ 66

తా. శిష్యా! ఎఱుకయొక్క పుట్టుక తెలిసికొనుటకు బ్రహ్మాదు లైననుశక్తులుగారనునప్పుడు మనుష్యుడు దాని నెఱుగుదునని చెప్పుట వింతగదా? ఎఱుక నెఱుగుదునను మనుజునిమాటలు ఆశ్చర్యము. అట్టి వానికి జననమరణములు తప్పవు. గురువరు చరణారవిందముల పూజించిన వానికేగాని, పూజించనివానికి జననమరణములు తప్పవు.

క॥ లేనెఱుక బయలు లోపల
దానెట్లుజనించెననిన దగవిను వంధ్యా
సూనునిగతి వియదబ్జవి
ధానంబున యక్షరాజధాని విధమునన్ రజ్జుపుసర్పు। పైన విధమునన్॥ స్థాణుపురుషుని। చందాన, మృగతృష్ణ। లోనీరువిధము నన్వ। ప్నానందమును రాజ॥ ధానివిధమునన్॥ 67

తా. శిష్యా! లేనియెఱుక, పరిపూర్ణమునందు, ఏఁలాగున గలుగునని నీకుసంశయము గలుగవచ్చును. అందులకు సమాధాన మును వినుము. "గొడ్రాలిబిడ్డ, ఆకాశతామర, యక్షరాజధాని, అని

వస్తువులు లేకయే నాపేళ్లు వాడంబడుచున్నవిగదా! అట్లే యెఱుక లేనిదయ్యును దానిపేరు మాత్రము వాడఁబడుచున్నది. ఇంతే గాక; త్రాటిని సర్పమనియు, కొయ్యను పురుషుడనియు, ఎండమావులను నీళ్ళనియు, స్వప్నమందలి ఆనందమును సంతోషమనియు, అవిలేకున్నను భ్రాంతిజెందు విధముగా, పరిపూర్ణమునందు నిజముగాని యెఱుక భ్రాంతిచేతఁ దోచుచున్నది."

క॥ లే నెఱుకను నెఱుకనియుచు
లే నెఱుకెట్లాయెనసిన లెస్సగవినుమీ
లేని, మృగతృష్ణ, వంధ్యా
సూనులు, గలిగుండి వెదకిచూడ లేనట్లు। ఈ లేనెఱుక।
మేడ లేదిట్లు। స్థాణుపురుషుఁడు,। శశివిషాణము, గగన। సూనము నరుని స్వ। ప్నానందమిక వెదకి॥ చూడ లేనట్లు॥ 68

తా. శిష్యా! లేనియెఱుకకు యెఱుకని పేరును, లేనియెఱుక యెట్లుపుట్టిననియును, నీవడిగితి వేని చెప్పెదవినుము. "నీరు లేకయే, మృగతృష్ణలోని నీరనియును, గొడ్రాలి బిడ్డలు లేకనె, గొడ్రాలిబిడ్డలనియును, కొయ్యయందు పురుషుఁడు లేకనే, స్థాణుపురుషుఁడనియు, కుందేటికొమ్ములు లేకనే, కుందేటికొమ్మనియు, ఆకాశమందుతామర లేకనే, ఆకాశకమలమనియు, ఇవి అబద్ధములయ్యును పరిభాషమందెట్లు వాడబడుచున్నవో, అట్లే లేనిదయ్యును యెఱుక వాడబడుచున్నది. స్వప్నానందమెటుల లేనిదో, యటులనే యెఱుకయును లేనిదేసుమా!

క॥ ఎఱుక యుదయమెట్లన్నను,
సరళంబగు నారికేళ సలిలముభంగిన్,
యెఱుకెట్లు పోవునన్నను
కరిమ్రింగిన వెలగపండు కరణిగ నెఱుఁగు। తిరిగిరాని। కర
ణియ నెఱుఁగు। పరిపూర్ణమున్నది। యెఱుక తానెఱిఁగితే। యెఱుకె మ్రగ్గును భస్మా। నురుఁడు మ్రగ్గననాటి కరణిగ నెఱుఁగు॥ 69

తా. శిష్యా! ఎఱుకయొక్క పుట్టుక యేలాగునని యడిగెద వేని? చెప్పెద నాలకింపుము. "కొబ్బరికాయలో నీళ్లు యెట్లుపుట్టునో? అట్లే పరిపూర్ణమునం దెఱుకపుట్టును. ఎఱుక యెట్లుపోవునని యడిగెద వేని? వినుము. "ఏనుఁగ మ్రింగినవెలగపండులోనిగుజ్జు యెటులబో వునో? అట్లే పరిపూర్ణమునువిడిచి ఎఱుకనశించును" ఎఱుక తిరిగి రాని విధమెట్లనియడిగెదవేని; వినుము. పరిపూర్ణముయొక్క నిజస్థితిని తెలిసికొన్న, యెఱుక భస్మాసురునివలె భస్మమైపోవును.

క॥ సంతోసా సంతోసము
లంతనె గనవచ్చిపిదప నణగునెచటికో
వింతయి యున్నది చూచితె
యింతేసుమ్మెఱుకపుట్టు వీఁక తెలుసుకోరా। సంశయమేల।
యిదినమ్ముకోరా॥ యెంతని దెలుపుదు నీదేవమార్గము నంతట బహు
వన్నె లగుపడి, యగుపడ॥ దిఁక తెలుసుకోరా॥ 70

తా. శిష్యా! సుఖదుఃఖములు మనుష్యునకు యెప్పుడెవచ్చి యెప్పుడెపోవును. అవియెక్కడికిపోవునో మనుజులకు తెలియక వింతగా నుండును. అట్లే యెఱుకపుట్టి మాయమై యెచ్చటికోపోవును. ఇది యును వింతగానేకనబడును. కావున నీవు సంశయముమానిపరిపూర్ణ మునే నమ్ముకొనుము. ఒకప్పుడు వివిధవర్ణములుకనపడుచు మరి యొకప్పుడేమియు నగుపడక చెప్పుటకు సాధ్యముగానిదైన దేవ మార్గమును చెప్పెదను. వినుము.

క॥ రాకడ పోకడ లేకను
నేకస్థితినుండునట్టి యాబయలందుఁ
రాకడ పోకడ గలిగి, య
నేకముగాఁ దో [illegible] నెఱుకసుశీలా। ప్రీతిమనోనిపెను

మాళ్ళలీలా॥ లేక తోఁచియెఱుక లేనేలేదనుచు, నీకీ, కీలుగురునిచే నెఱుకైతేఁ జూలుళ్ళ॥ కెక్కఅకెసుశీలా॥ 71

తా. శిష్యా! జనన మరణములు లేక, యొకేవిధముగా నుండు నదియైన, నీపరిపూర్ణమందు, జనన మరణములతోఁగూడి యెల్లప్పుడును యనేకవిధములుగా, యీఎఱుకతోఁచుచుండును. మంచి నడవడిగల శిష్యా! విగ్రహమునందునుండు విష్ణుమూర్తివలె (అనగానిజముగ విగ్రహమునందు విష్ణువులేడు) అట్లే పరిపూర్ణమునందు, లేని యెఱుకతోఁచినను లేదనియే నమ్మును. ఈరహస్యమును గురుముఖమునుగా నెఱిఁగితివేని, ఎఱుకయొక్క యబద్ధము తేటపడును.

క॥ వడిగండ్లుదకము లోపలఁ
దనకై తావచ్చి తనకుఁ దానేగు, విధ
మునఁ బరిపూర్ణము లోపలఁ
దనకై తావచ్చియెఱుక తనకై తాఁజనును। అచలంబున్నవని। తా నెఱిఁగినను॥ తనలేమినిజమని తనకుఁదోఁచునుదోఁచి। తనకల్మిమృషగ భావనఁజేసి నిలువక॥ తనకై తాఁజనును॥ 72

తా. శిష్యా! వడగండ్లు, జలముతోఁగలసి తమంతట తానేవచ్చి మఱల తమకు దామే స్వరూపము మార్చుకొని నీళ్లయినీటితోఁగలసి పోవున్నవి. ఆవిధముగనే! ఎఱుక పరిపూర్ణమునందుతనంతటతానే కనబడి, మఱల తనంతటతానే పోవును. అచలమున్నదని యెఱుక తెలిసికొనిన, తన యసత్యమును గ్రహింపగలిగినదై తనయునికి యబద్ధమని యనుకొని నిలువక తనంతట తానేపోవును.

క॥ పరిపూర్ణములోఁదోఁచుచు
నెఱుకే తనుఁదనకుఁదాన యేర్పడవినుమీ
తోఁటలు ఫొమ్మిడిగలదై
తరి పీఁపులనొందుచుండు తనువనదగుమా। అచలమును

గని। తానే లేననుమా॥ యెఱిఁగిక్లైఁయుకను పెలియ। యెుఱుకే నిల్వదు గాని। పరిపూర్ణముఁదా। నెఱఁ గేపెట్లొ కగుర్తు॥తనువదనపడగునా॥ 73

తా. శిష్యా! పరిపూర్ణమునందు, యెుఱుక తనకుఁదానే కలుగును. ఆవిధముగాగల్గి నవరంధ్రములతో గూడిన దేహమై సుఖదుఃఖములకు తిగినదై యుండును. అట్టి యెుఱుక పరిపూర్ణమును గని తానే లేనని తెలిసికొని తానే నిలువకపోవును. పరిపూర్ణమును తెలిసికొనుటయే యెుఱుక నశించుటకు గుర్తు అని నీవు గ్రహింపుము.

క॥ తొలకరి మెఱుపులకైవడి

పొలుపగు నీళ్ళందుదోఁచు బుగ్గలరీతి,

న్నల సూర్యకిరణమందునఁ,

గల నీలమువలెను యెుఱుక కనుపించునయ్యా! అంతఁనో నచటఁ। గనుపించదయ్యా॥ కలకాల మొకరీతిఁ। గలిగుండ దీయెుఱుక। తిలకింపఁబగలు, రా। తిరిదిరుగువిధమున॥ గనుపించదయ్యా॥ 74

తా. శిష్యా! ఈయెుఱుక, తొలకరి మెఱుపు తీగవలెనున్ను, నీటియందలి బుగ్గవలెనున్ను, సూర్యకిరణములందలి నీలమువలెనున్ను, కనబడి వాటివిధముననే వెంటనే మాయమగును. యీయెుఱుక యెల్లప్పుడు నొకరీతిగానుండదు. రాత్రింబవళ్ళు తిరుగు విధమున నొకప్పుడుండియు మఱియొకప్పుడుండియు, కనుపించును.

క॥ కట్టియను నిప్పు లేకను,

కట్టియ నొకసమయమందుఁ। గనుపడిబహుగా

మిట్టిపడు తుదనుఁ గనుపము,

దట్టిదెసుమి యెుఱుకపుట్టు వమలవిచారా. తనకుఁదానే। పుట్టినదారా॥ పుట్టిగిట్టుటలను। నట్టేటనిలుచుండి। కట్టియలు నొండి। గట్టినఁగనుపడి॥ నమలవిచారా॥ 75

తా. నిర్మలమైన విచారముగల శిష్యా! కట్టెయందు నిప్పు

లేకయే మరియొక కట్టెతో నాకట్టెను యొరయుటచేత యగ్ని కల్గి, అది ప్రజ్వరిల్లి యావల చల్లారిపోవును. అటులనే పరిపూర్ణమునందు యొఱుక నిజముగా లేక, తనకు దానే పుట్టి సంచరించి యావల నశించును. జననమరణములతో గూడిన యొఱుక యను మహాసముద్రమున నిలువఁబడి, పరిపూర్ణమును కనిపెట్టినచో యొఱుకయను మహాసముద్రము యింకిపోవును.

క॥ తనమూలము తలి దండ్రులు
తనవలెనే వారివారి తలిదండ్రులకున్
దనవలెనెగాని యన్యము,

గన, జన్మస్థాన మొకటి గలదనతరమా। బ్రహ్మాదుల। కది తెలియతరమా॥ వినుమీ యీబ్రహ్మాండ। జననము, నీ, నా, యందునునైన దిదియుఁ గా। దని, యింకొక్కటివేరే॥ గలదనతరమా॥ 76

తా. శిష్యా! తన జన్మమునకు మూలము తన తలిదండ్రులు. వారి జన్మములకు మూలము వారి తలిదండ్రులు. తనవలెనెగాని మరి యొకవిధముగా జన్మస్థానములేదు. అందరికి యొకవేఱె జన్మస్థానమున్నదని చెప్పుటకు తరముగాదు. ఈబ్రహ్మాండ జననము మనవలన యయినదేగాని, వేఱుగాదు. బ్రహ్మాదులైనను యీమర్మమును తెలియలేరు.

క॥ కనరానిదాని శూన్యా
బనియనఁదగుగాని బయలు నగదగదుసుమీ
కనవచ్చుచున్న దిదిగో

గనుగొనలేదయ్యెనెఱుక కనుఁగొనరాదా। యొఱుకను శూన్య। మనియనరాదా॥ కనవచ్చెనా? లేదా! । గను గొంటివే దాని । యనరా। దభయమేమి?। మరుమాసించుకుమిదిగో। కనుగొనరాదా॥77

తా. శిష్యా! కనుగొనుటకు। సాధ్యముకాని వస్తువును శూన్య

మని చెప్పవచ్చును. కాని కనబడు దానిని చెప్పరాదు. కనబడు చున్న పరిపూర్ణమును శూన్యమనరాదు. కనబడని యెఱుకను శూన్య మనుము. నేజెప్పిన విధమున పరిపూర్ణమును నీవు చూచితివిగదా? చూచితివేని సందేహింపక పరిపూర్ణము సత్యముగాను, యెఱుకను శూన్యముగాను తెలిసికొని చెప్పుము.

క. ఎఱుక బయలందు లేమిని
యెఱుకను శూన్యం బటంచు నెఱిఁగింపఁ దగున్
యెఱుఁగుమిదె యాకసంబ
ట్లొప్పఁగిత్తె, యెఱుకాకసంబు లేకమా గదరా। ఆకసము బయలు। నేకమెల్లారా॥ పరిపూర్ణమిదిగోగ। న్పను శూన్యమనరాదు। యెఱుఁగుము మదిలించ। నిఁక నా చెయిచూచేప్పు॥ నేకసూగదరా 78

తా. శిష్యా! పరిపూర్ణమందు యెఱుక లేదు కావున, యెఱుకను శూన్యమని చెప్పబడెను. ఈయాకాశమునుచూడుము. యెఱుకయు యాకాశమును నొకటియగును భేదము లేదు. పరిపూర్ణ మిదిగో కన్పడుచున్నది. కావున దీనిని శూన్యమనరాదు. ఇదిగో నాచేతి గుండా చూడుము, మిధ్యయగు యాకాశము కనబడుచున్నది. మిథ్యయయిన యాకాశమును సత్యమైన పరిపూర్ణమును, నొకటి కాదు సుమా?

క॥ కనఁబడెడు బయలులోపలఁ
గనుఁగొన లేదయ్యె నెఱుక గావున శూన్యం
బనవలసె, దీని నాకస
మనవలసెను దీనివిశ్వ మాయెనోయప్పా। యింతకు వేఱే మాయ లేదప్పా॥ కనుకని యీవిశ్వ। మొకర లేదని తెల్సు। నిం జెప్పనా మెను। కనఁబోకుండనుచు! నీమాయనోయప్పా॥ 79

తా. శిష్యా! కనబడెడు పరిపూర్ణమునందు యెఱుక కనబడ

లేదు కావున శూన్యమని చెప్పవలసి వచ్చెను. ఎఱుకను యాకసమని చెప్పవలెను. ఇదియే యీజగత్తయినది. దీనినిమించిన మాయ లేదు. కావుననే, యీప్రపంచము మాయయని చెప్పితిని. యీమాయను నిజమని నమ్మవద్దని నీకు చెప్పితిని.

క॥ అహమనదుండా యచలము,
అహమున్నదొ లేదొ చూడు మది నిజమెకదా
అహమును బుట్టించదుగద
అహముదయించుకొఱకై యదియున్నదిగా। అహమె విశ్వమై। నిల్చినదిగా॥ అహమే యీముచ్చట్లు। నన్నిటెఱుఁగునుగద। అహమేతాలేనని। యెఱిగితె సరిగాద॥. అదియున్నదిగా॥ 80

తా. శిష్యా! పరిపూర్ణము "నేను" అనియనదు "అహమను నది యున్నదో; లేదో, చూడుము. ఇదినిజమేకదా; పరిపూర్ణము అహమునుపుట్టించదు. అయినను యది అహముదయించుటకు చోటై యున్నది. అహమే యీ ప్రపంచమాయెను. యీప్రపంచమందలి ముచ్చటల నన్నిటిని గాంచునది అహమేకదా- యిట్టి అహములేదని తెలిసికొనుటే సరియైన మార్గము. ఇదియే మోక్షసిద్ధి—

వి శే:—అహం= నేను, దీనినే అహంకారమందురు. దీనినే జీవాత్మ, పరమాత్మమని యందురు.

శ్లో॥ అహంకారాది దేహాంతం। ప్రత్యగాత్మేతిగీయతే॥

తా. అహంకారము మొదలుకొని దేహేంద్రియాదిపర్యంతము జడముగనుక దీని నెఱుగుచుండు ఆత్మకు ప్రత్యగాత్మయని పేరు.

క॥ ఆవరణము, నాకసము, ని
రావరణము, నచలమనుచు ననిరి మహాత్ముల్,
ఆవరణము, మిటిగల్గిన, ని
రావరణము, లేనిదని యనిరి, తెలుసుకోరా। యీరెంటిని

వేరని కనుకోరా॥ ఆవరణమునసే, సి। రావరణముఁజూచి యావరణ
మేది, నీ కావలఁమాటలే॥ దని తెలుసుకోరా॥ 81

తా. శిష్యా! ఆవరణమును నాకాశమనియును, నిరావరణ
మును పరిపూర్ణమనియును మహాత్ములు చెప్పిరి. ఆవరణమునకు
హద్దుగలదు నిరావరణమునకు హద్దులేదు. కావున నీరెంటిని వేఱు
వేఱుగా భావింపుము ఆవరణమువలన, నిరావరణమును తెలిసికొని,
ఆవరణమును లేదని గ్రహించి విడిచిపెట్టుము.

విశే:—ఆవరణము=వాఙ్మానసగోచరము, మితిగలది, నిరా
వరణము=వాఙ్మానసగోచరము కానిది. మితిమేరలు లేనిది.

క॥ ఆకాశము శూన్యంబని,
లోకులు మొఱబెట్టిదాని లోపవనాదుల్
ప్రాకటముఁగఁ బుట్టినవని
చీకాకుగఁజెప్పినారు ఛీవినరాదూ; వంధ్యాసంతు। క్షితిలో
నలేదూ॥ కాకుంటె వినఁజోద్యముగను। కుందేటికొమ్ము। కాలమున
మే। మేకంటి మనుమాట॥ ఛీ; వినరాదూ॥ 82

తా. శిష్యా! లోకులు ఆకాశము శూన్యమని మొఱబెట్టి
చెప్పి. తరువాత, ఆయాకాశమందు పవనాది పంచభూతములు పుట్టి
నవని నిరాధారమైన చీకాకు మాటలుచెప్పిరి. చి. ఛీ. యీమాట
లను వినకుము. వినుటకుచోద్యమైన గొడ్రాలి బిడ్డడనియు కుందేటి
కొమ్ములను మేము చూచితిమనియు చెప్పిన, యామాటలనెట్లైతే
నమ్మరాదో: అట్లే యాకాశము భూతములుద్భవించె నన్నమాటలు
నమ్మరాదు.

క॥ లేనెఱుక బయలందున
లేనే లేదనక యితరు లేలబలికిరో

లేనిది కలదనుట పిదప ...

లేనే లేదనుమ సిగ్గులేక యీలీల। ఛీ వినకు ఛీ కాదని కేల॥ మేరదశుద్ధమేము। తానదుకొనినుప్పి। ఘ్రాసడి ... నానుసిగ్గొక యుంతో॥ లేక యీలీలా॥

తా॥ శిష్యా! ఇతరులు లేనిదానికను బలుకుదురు; లేనేలేదని చెప్పక, మొదట కలదనియు, పిదప లేదనియు, సిగ్గులేక చెప్పుచుందురు. శరీరమునందు మేధ్యము బూసుకొని పిదప శ్రీమదుడ్డీ కడుగుకొనినట్టివిధమున. ఈవిషయము సిగ్గుగా నుండును. ఛీ, యీచీకాకు నొందవసి కేల? నీవు దీనిని వినవద్దు.

క॥ అన్నపు సూక్ష్మాంశము మన
సెన్నగ నీరంబు ప్రాణ మెఱుఁగుము, నా రెం
డున్నఁడు గలమువో; నా జే

సున్నసుమీ! యొకమాట సుగుణసంపన్నా। కలయూటె యొకటి। సుమియింతకన్నా॥ ఉన్నదె యొకటి కమూతమన్న దెవిన లేదు। యున్నదు నీభ్రాంతి। నిన్నటి నీయకు॥ సుగుణసంపన్నా॥ 84

తా. మంచిగుణములే సంపదగాగలశిష్యా! అన్నము యొక్క సూక్ష్మాంశమే మనస్సు. జలము యొక్క సూక్ష్మాంశమే ప్రాణము ఈ రెంటి యొక్క కూడిక నేమో యెఱుక. ఈ రెండును యొకటిగా నెప్పుడు కూడక యుండునో; యపుడే యెఱుక సున్నయగును. ఎఱుక తనమూలము నెఱుగదు. యట్టియెఱుకను నిజమని నమ్మకునే భ్రాంతి నీ వెప్పుడును జెందకుము.

క॥ పల్లలు తాటాకులతోఁ
బిల్లలగావించి పెండ్లి పేరంటంబుల్
కొల్లలుగఁ జేయువారల
తల్లులు గని సత్యమనుచుఁ దలఁచెర మదిని వినునీవిట్లు॥

తలఁచుసీమదిని॥ కల్లసంసారముఁ। గనిమానవులు సంతసిల్లఁగ, గురు మంత్రి। సిద్ధులు నిజమని॥ తలఁచేరమదిని॥ 85

తా. శిష్యా! చిన్నపిల్లలు తాటియాకులతో బొమ్మలనుజేసి వాటికి పెండ్లి పేరంటములు వేడుకగా జేయు చుందురు. ఆచర్యలను పెద్దవారలయిన వారి తలి దండ్రులుచూచి నిజమని నమ్మరు. అట్లే పామరులు కల్లసంసారమును జూచి సంతోషించుచుందురు. ఈయవి వేకమును గురుమంత్రిసిద్ధులు చూచి నిజమని నమ్మరు. దీనిని నీమదిలో తలఁచుకొనుము.

క॥ మేనెఱుకలనఁగ రెంటిలో,

దానిని నిది, దీనినదియుఁ దగసృజియించున్

మేనెఱుకలివియు మూలము,

లేనిది సృజనయ్యెననుచు లేనే లేదంటి। అాతెతప్పు। లేనే లేదంటి॥ మెనెఱుక లిప్పుడు దేఁదున్నవో చూచి। లేనిమేనెఱుకల॥ లేనివనుచునమ్ము॥ లేనే లేదంటి। 86

తా. శిష్యా! దేహము, యెఱుక, అను యీరెండును, ఒకొక దానినొకటిపుట్టించును. అనగా దేహము యెఱుకను, యెఱుక దేహమును పుట్టించును. ఈరెండును మూలములు లేక పుట్టెను. కావున వీటిని లేనే లేవని చెప్పితిని. అట్లు లేనే లేవని చెప్పుటవలన తప్పు లేదు. ఈరెండును దేనియందున్నవో దానిని తెలిసికొని (అనగా పరిపూర్ణము మును తెలిసికొని, లేనటువంటి దేహమును, యెఱుకను, అబద్ధమని నమ్ముము.

క॥ ఎఱుక పనిసేయుదనకుము,

యెఱుఁగుట మఱచుటలు రెండు నెవ్వగిపనులో

యెఱిఁగింపుము నాగ్రమోలను,

వెఱవకు తప్పితివిదెబ్బ వేసెదఁజూడు। అట్లనకుండ। శేసెజ

జూకు॥ వెలిపించుటేదెబ్బ। వేసైననాతండ్రి। యెఱింగించుపై మర్మ।
మెఱుకనువేదీసి॥ వేసెదఁజూడు॥ 87

తా. శిష్యా! ఎఱుక యేపనియును చేయదనకుము. తెలివి మఱుపులు యెవ్వరిపనులో చెప్పుము? నీవు నాముందు భయపడకు, నీవు తప్పినందులకై గొట్టెదను చూడుము. మరల నీవు తప్పుగా జెప్ప కుండునట్లుఁజేసెదను" అని గురువుగారు చెప్పగా శిష్యుడిట్లనియె. "స్వామీ! తమరు కొట్టెదనని భయపెట్టుట మాత్రముచాలదు. నన్ను కొట్టియైనను నాకా యెఱుకయొక్క మర్మమును తెలుపుడు" అని శిష్యుఁడు కోరెను—

క॥ లేనికల గలిగినప్పుడు
దానికి దశదిశలయందుఁ దగ మొదలుకొనక
దానంట కున్న మేల్కను
లేనిక లేచూచెనేని లేకపోవుగదా। కలలో మేల్క లేక
పోదుగదా॥ లేనెఱుక బయలు। నీలాగున నీకెపుడు। గానవచ్చి తెబోధ।
గావలెనన వపుడు॥ లేకపోవుగదా। 88

తా. గురువర్యుడిట్లనుచున్నాడు. "శిష్యా! నిజముకాని కల నీకు కలిగినపుడు, ఆకలలో ప్రపంచమంతయు నీకు కనఁబడును. మేల్కొని చూచినచో కనబడినదంతయు అబద్ధమనితోచును. కలలో నీవు మేలుకొన్నట్లేయుండునుగదా? అట్లే లేనియెఱుకయును నీకు నిజముగనే కనబడును. నీవుపరిపూర్ణమును గాంచినతోడనే యెఱుక నీకుకనఁబడదు.

క॥ ఒంటికు దాపలి బిందొక
టంటించిన కొలఁదిలెక్క యధికంబగు, నా
యొంటుకు వలపలబిందొక
టంటించిన లెక్కవుళ్ళ క్కాయొగదోయీ। ఒంట్లుండ

తేజా! సాక్షివాయి॥ దాంట దీసుచూడు! దానివలెనె యొకటి। కాంచు

బయటనుతాను। గలుగుచు తనకుల్ల కాయగదోయి॥ 89

తా॥ శిష్యా! ఒకటియను సంఖ్యకు కుడివైపున సున్నయుంచి

నచో పెక్కు యధికమౌను. ఆ యొకటిసంఖ్యకు, యెడమవైపున

సున్నయుంచినచో విలువ నేమియు నుండదు. యొకటి సంఖ్యయొక్క

వసేయున్నది గాని యెక్కుడికిని పో లేదుకదా! అట్లే యొకటి యెడమ

వైపునున్నవలెను పరిపూర్ణము కుడివైపునున్నవలెను విలువలను

చూపును.—

వి శే:—1 అను సంఖ్య, కుడివైపునున్నవల్ల 10, 100, 1000,

గా మారును. ఎడమవైపు 01, 001, 0001 ఇట్లు సున్నలు పెట్టినను,

అది, ఒకటేఅని చెప్పవలెను.

క॥ ఎటుగొక్కటుండె నేవయు

యొకటే యీవిశ్వరూప మేర్పడ దాల్చెన్

యొకటొక్కటి లేకుండిన

యొకటైన ప్రపంచమన్న దెవ్వరికిన్ లేదన్నన్ముని!

సెవసున్నాళికను! పరిపూర్ణమయినట్టి బయలున్నగని పెట్టి గురుని

వాక్యముబట్టి! గురుతుపట్టితె॥ ఎవరికిన్ గేరికను॥ 90

తా॥ శిష్యా! ఒక్కటొకటి యుండుటవలన నాయొక్క

ప్రపంచవిభవము దాల్చియున్నదన్న అద్దియే ప్రపంచమ్మునుమా! అది

లేని యడల ప్రపంచము యున్న దన్నట్లే సిద్ధిన్ని తెలుసుకొన్నవారెవరు?

ప్రపంచము కలుగుటకు యొకటొకటితప్ప దేనికిని సాధ్యము గాదు. గురుని

వాక్యమునుబట్టి పరిపూర్ణమును గనిపెట్టి తెలిసికొనవలెను.

క॥ వెలుపు-మృదమ్మను-మధురము

గలవస్తువు చక్కరనుచు గనుగొన్నట్లా

తెలిసి విశదముగా జగమ్మతెలిసి

(కలనస్సు) బిందువను ఙ్ఞానము గదాగొనరాదా। నేదెలిపితె। విపిన్నంగరానా" తెల్ప ఖియ్యబండ తెలిపియా తెలివిపిం। దెలివి నేతనుబట్టి తీసివేసిన బ్రోను। క్షనుగ్గొనరాదా॥

తా॥ శిష్యా! తెల్లుపుగను, మొత్తగను, తీపిగను, యుండు వస్తువు చక్కెరయని యెట్లు తెలిసికొన్నావో ఆ తెలిసికొన్నవివేకము చేత నేయావస్తు ప్రపంచమంతయు తెలిసికొనజేయునది "బిందువు" అని చెప్పఁబడును, నేజ్ఞానబోధకు నమ్ముము. ఎఱుక వల్లననే పరిపూర్ణమును నాశంగ్ని పరిపూర్ణమును నెఱుఁగుసాధనమైన యెఱుకను వదలివేసితివేని తనకు దానేయదిపోవును.

విశే:—బిందువు=వివేకము=ఎఱుక అని తెలియుజేయుశక్తికి పేరులు.

క॥ లేనటుక బయలులోపలఁ
దానై తన కేరుపడిన తనమూలమునే,
తానెఱుఁగఁ దలచినప్పుడు
తానే లేకుండు దృష్టాంతము వినుమిచట। కలదోఁచదే। తనకై తానచట॥ తానై తోఁచినకల తనమేల్కొనఁగఁబోతె। దానై తనకు లేదు। తెగియున్న న॥ దృష్టాంతరమువినుమిచట॥ 92

తా. శిష్యా! ఒక దృష్టాంతమును జెప్పెదవినుము. తనకు తానే తోఁచిన కలమేల్కొని చూచినచో; తాను లేకుండ పోవును అట్లు లేనియెఱుక తనంతటతానే తనకుపరిపూర్ణముగాదు తోఁచి; తన మూలమును తెలియఁగోరినపుడు తాను లేనిదిగా తెలిసికొనును.

విశే:—మూలమనగా తనకాధారమైన పరిపూర్ణము.

క॥ చచ్చుటపుట్టుట మొలకువ,
వచ్చుట గాఢపు సుషుప్తి వచ్చుట, ...॥
లచ్చుముగ, స్వప్నాత్మ ...

పొచ్చిము యీ యెఱుక నిల్వ బోదు మాయప్పా! అచల ముకట్టు! లేదుగదప్పా! మచ్చికతో రెంటి! మర్మము నీకిప్పుడెచ్చుగ తెలిపితి తెలుసుకు! యెఱుకనిల్వ!! బోదుమాయప్పా!! 93

తా. శిష్యా! ఎఱుకకు, చచ్చుట, పుట్టుట, మెలకువవచ్చుట నాశనమగుటలు, యీ యవస్థలు నాలుగును సహజముగా నుంటు న్నవి. నాయనా! ఈ యెఱుక అబద్ధమైనది. యిదినిత్యముగా నుండనేరదు. పరిపూర్ణమున కీయవస్థలు లేవు. కావున యది నిజమైనదై నిత్యమునై యుండును. ప్రేమతో యీ రెంటిమర్మములు నీకు జెప్పితిని తెలిసికొనుము.

క॥ యెఱుకను కలలోఁ బురుషున
కెఱుకే యీ విశ్వమగుచు నేర్పడు, కలగా
నెఱుక బయలుకని, తానెం
తెఱిఁగిన, నెఱుకది మేల్కని యిదినమ్ములెస్సా! ఎఱుక తోపాందు వదిలేదేబిస్సా! ఎఱుకనే కలనీకు॥ యెప్పుడు దోచితె! యెఱుక లేదను మేల్క! నెఱుఁగు మొప్పుకు చాలు॥ యిదినమ్ములెస్సా॥94

తా. శిష్యా! ఎఱుక యనే కలలోని పురుషునకు యీ యెఱుకనే విశ్వమంతయు దానగును. [అనఁగా యెఱుకయును, స్వప్న మందుగనబడు విశ్వపురుషుఁడును సమానములు.] కలయందగపడిన ప్రపంచము మేలుకొన్న తరువాతెట్లు కనబడదో అట్లే కలలో వంటి యెఱుక మేలుకొనుటనే పరిపూర్ణమును గాంచినతోడనే మాయమగును. ఎఱుకనే కల నీకెప్పుడు వచ్చునో: పరిపూర్ణమనే మెలకువనొంది యెఱుక లేదని గ్రహింపుము. ఎఱుకతో సంబంధము వదలుటయే నీకు సరియైనమార్గము.

క॥ చిత్తరువు రంగుగోడల
నెత్తెఱుఁగున దెలిసినావా నీవిప్పుడుసీ

చిత్తమున జగము నెఱుఁకను

నుత్తబయలట్లదెలియు మూహాత్మోడుతను। తెలిసివిడువు
మూహా జగములను॥ అత్తెఱంగునఁజేసి। యూవలిమాటను। ఋత్తెఱుగునఁ
దెలియ। నెవరుండేః రటుమీఁద॥ నూహాత్మోత్సుత॥ 95

తా. శిష్యా! చిత్రమయిన రంగుగోడలను నీ వేవిధముగా తెలిసికొందువో ఆవిధముగానే ప్రపంచము, ఎఱుకను, పరిపూర్ణమును, తెలిసికొనుము. నీమదిలో నూహించి ఎఱుఁగుటకు సాధనమైన, యెఱుకనన్ను, ప్రపంచమునున్నను వదలిచూడుము. అట్లువదలి యెఱిఁగిచెప్పుటకు యెవ్వరును లేరని గ్రహింపుము.

క॥ పరిపూర్ణములో లేసదె,

ఎఱుకొకట్టిలోచినన్ను నెఱిఁగినమ్ముపగా,

నెఱుకవిడుచునది యెట్లనఁ,

గరములు తిమపనులు తామె గడుపునట్లుగను। ఇది
గాకుండె। కలఁదొకటివిను॥ మఱికానిదీమాట। మంచిదీమాటని। పరి
పరి విధముల। పల్కుపల్కులవని॥ గడుపు నట్లుగను॥ 96

తా. శిష్యా! చేతులు తాముచేయవలసిన పనులను తామే చేసుకొనుకు. తరువాత యూరకుండును. అట్లే పరిపూర్ణమున లేని యెఱుక సంప్రాప్తించి, తన విధిప్రకారము తన్నుఁతా తెలిసికొని, తనకల్పితనమును గ్రహించి తానేపోవును. ఇదియునుగాక, ఇదిమంచి మాట యిదికానిమాటయని, పరిపరివిధముల పల్కుపల్కులు శాశ్వతముగా నుండును

క॥ తలయెత్తిమూడ జాలునె,

యలచీఁకటి యెదుటనిలచి యజ్ఞాప్తకళం

గలవచ్చి మెలకువందున

కలచేష్టలు బ్రమోలసిలిచి కనుగొన కలదా॥ అట్లనె

నెఱుక। కనుఁగొనవలదా॥ యుపగోవ గురుబోధ। చిత్రీగ నరునిఁ
చేష్టలు గొంచె నుశ్శూన్య సద్గురుబోధాంటి॥ కనుఁగొనవలదా॥ 97

తా. శిష్యా! చీకటి సూర్యకిరణములయ నెట్లు నూతలేదో; కల
యుందలి చేష్టలు మెలఁకువ యందెట్లు కనబడవో; అట్లే గురుబోధ
చెందిన వానిని యెఱుక మరోడలేదు. సద్గురుబోధ వినని వానికి చేష్ట
లేమియునుండవు.

క॥ అంటదు, కల, మెలఁకువ, మే,
ల్కాంటదు, కలనెన్నటికిని నదినిశ్చయమిదా,
రెంటి క్రియగురుతు బయలుల,
రెంటిని రెండంటకుండు రెండిటిలోను। కలయెఱుక
రెండు, మిథ్యాను॥ దంటమెలఁకువ, బయలు। లుంట యెప్పటి కెఱిగి।
గొంటుము పై రెంటికల యెఱుకల॥ రెండిటిలోను॥ 98

తా. కలను మెలఁకువయు, మెలఁకువను కలయు యెప్పుడును నంటియుండవు, యీ రెంటివిధముననే; పరిపూర్ణమును యెఱుకయు నొకటి కొకటి యంటియుండవు. ఇందులో కలయు, యెఱుకయు, అబద్ధములు మెలఁకువయు పరిపూర్ణమును, సత్యములు. పై అబద్ధమైన వాటిరెంటిని వదలి, నిజమైన రెంటిని గ్రహింపుము.

క॥ ఎఱుఁగదు సుషుప్తి జాగ్రత
నిరవందర గల సుషుప్తి నెఱుఁగదు మెలఁకువ
ల్లరయ నెఱుక మఱపుల, బయలు
లెఱుఁగదు యెఱుకయీ రెంటి నెఱుఁగుచునుండు। గురుని
ము, మునః నెఱిగి యీరెండు॥ స్థిరముగ నెఱుకను తీసివేసితె చాలు।
పరులు నేననియెడి పల్కుకు. లేకుండు॥ యిట్లెఱుఁగుమీ రెండు॥ 99

తా. శిష్యా! నిద్ర మెలఁకువ నెఱుఁగదు. నిద్ర మెలుఁకువల వలె యెఱుకయు మఱపులుయుండును. యీ యెఱుక మఱపులను

పరిపూర్ణము యెఱుఁగదు యెఱుక; మఱుపునున్ను పరిపూర్ణము నున్ను యెఱుఁగును. ఈవిషయమును గురుముఖముగా తెలిసికొని "నేను పరులు" అను అహంభావమును జెందియుండు యెఱుకను తీసివేయుము.

క॥ సంకల్పము లేనిదని
స్సంకల్పములోఁపల గోఁచక దోఁచిచనున్
సంకల్పమె తప్పని, ని
శ్శంకన్ మదిఁదెలిసె నేని చనుతా లేననుచూ॥ నిస్సంకల్పము నలిచెదననుచూ॥ సంకల్పించుటకింక॥ సంకల్పమేది నిస్సంకల్పమందుటల్॥ సంకల్పమెఱిఁగితె॥ చనుతా లేననుచు॥ 100

తా. శిష్యా! తనకెట్టి సంకల్పములేని యపుడు నిస్సంకల్పము తోఁచి,తోఁచకపోవును. సంకల్పించుటతప్పని తెలిసిన తరువాత సంకల్పము తానేపోవును. నిస్సంకల్పమే సరియనిన యెడల సంకల్పించుకొనుటకేమియు నుండదు. కావున, సంకల్పన, నిస్సంకల్పనములు రెండును నిత్యములుగావు.

క॥ ఎఱుక తనకుఁదావిడిచి, పో
దెఱుకను విడిపింపలేరు యెవ్వరుధాత్రిన్
గురుఁడొకఁడు తప్ప గురునకు
పరిచర్యసేయనర్పి బోధపద్ధతి వినినన్॥ తిరిగిరాని॥ పద్ధతి గనినన్॥ బరిపూర్ణమెఱుకనే॥ ర్పఱచు నెఱుకయులేక॥ హరినింగలలోఁగన్న॥ కరినుగ్గినట్లయా॥ పద్ధతివినినన్॥ 101

తా. శిష్యా! ఎఱుక తనంతటతాను విడువదు, దానిని విడిపించువారెవ్వరును లేరు. గురువు మాత్రమే దానిని విడిపించఁగలఁడు. కావున గురునకు శుశ్రూషలుచేసి మఱుజననము గలుగని మార్గమును గనుఁగొనుము. అంతట,సింహామును కలయందు జూచిన యేనుఁగు

నశించువిధముగా, పరిపూర్ణమును, యెఱుకను, తెలిసికొను యెఱుక నశించును.

క॥ అపరోక్షమగా నె మనుజుల
కుపరోక్షంబైన బయలు గురుకృప లేకన్
అపరోక్షమగాను, మనుజుల
కుపరోక్షంబైన బయలు గురుకృప గలుగన్। కీల్తెలసిన। యెఱుక తాఁదొలగన్॥ విపరీతబుద్ధిని విడిచి నీవెప్పుడు।నుపచారములు చేయుచుండుము। గురుకృపకలుగన్॥ 102

తా. శిష్యా! మానవులకు; తెలియుటకు సాధ్యముకాని పరిపూర్ణము గురుకటాక్షములేనిచో; తెలియదు. తెలియుటకుసాధ్యము కాని యీపరిపూర్ణము, గురుకటాక్షమున్నచో తెలియును. కావున నీవెప్పుడును విపరీతబుద్ధి నుంచికొనక, గురునకు శుశ్రూషలుచేయుచుండుము. అతనికి కృపగలిగిననీకెఱుకఁగించుచు. ఈమర్మముచు దెలిసికొంటివేని యెఱుకతానే తొలఁగిపోవును.

క॥ నేనెవ్వఁడనును జీవుఁడు,
నేనే నేననును, శివుఁడు నీరెండనకన్
దానుండు నచలమున్నిట
నేనరిగిన తాను పైది నే నెట్లనిసీ। నేవనకున్న। దా నెట్లనీసీ॥ నేనన్న దాన నే। నానీప్రసంగము। తానన్నఁదాన నే। తలపోయవలె, నట్లు॥ నేనెట్లనెనీ॥ 103

తా. శిష్యా! జీవుఁడు "నేనెవ్వఁడనని" సందేహము నొందుచుండును. శివుఁడు "నేనునేనే" యని చెప్పుచుండును. పరిపూర్ణము యీరెంటిని జెప్పదు. నేనుపోయిన వెనుక "తానుయెట్లు" అని చెప్పును. నేను నేనని జెప్పకున్నచో "తానుయెట్లు" అనును. నేననే ప్రసంగమంతయు, అహంభావమువలన కల్గుచున్నది. తానన్న దాననే యోచింపవలెను.

క॥ తొమ్మిదిగలమే
న్మట్టికి యొక రెంటిలోన మలకలు నాల్గుం
డెఱ్ఱది తెల్లది నల్లది,
కట్టివి దానగ్రిమందు కలదొక్కతూటు॥ అదియొకనే।
పులుగుంచుచోటు॥ కుఱ్ఱ గురుబోధను॥ గొడ్డలిచేఁబూని॥ మట్టిపులుగు
లరెంటి॥ మలచి కాకపోని॥ కలదొక్కతూటు॥ 104

తా. శిష్యా! దేహమను మట్టిచెట్టునకు తొమ్మిది తొఱ్ఱలు గలవు (అనఁగా నవరంధ్రములని భావము) ఆతొఱ్ఱలలో రెండింటిలోపల నాలుగు మలకలుగలవు. అవి, 1 ఎఱ్ఱగ, 2 తెల్లగ, 3 నల్లగ' 4 కట్టిగనుండును. కట్టివాని కొనయందు యొకరంధ్రముగలదు. అదియే యొకయనెడుపక్షి వసించెడిచోటు. కుమారా! నీవు గురుబోధయను గొడ్డలిచేబట్టి, ఆమట్టిచెట్టును, అందుండు పక్షినినఱికివేయుము.

విశే:— దేహమునందు నవద్వారములుండును. దేహమును చెట్టుతోపోల్చుటవలన నవద్వారములను తొఱ్ఱలని చెప్పబడెను ముక్కురంధ్రములు 2, నేత్రరంధ్రములు 2, కర్ణరంధ్రములు2 నోరు 1 గుదరంధ్రము 1, ఉపస్థ, 1, మొత్తము తొమ్మిది. ఈపద్యమునందు చెప్పిన రెండుతొఱ్ఱలు, రెండుకన్నులు, కంటికి నాల్గుమూతలుగలవు. అనగా 1 (గుడ్డులోనుండుయెఱ్ఱని రక్తనాళము 2 కంటిపైనుండు తెల్లపొరగల తెల్లగుడ్డు, 3 నల్లగుడ్డు 4 గుడ్డులోనుండుపాప, ఈనాల్గింటికిని పైనను నాశీ మొట్టిగనుండు లేక రూపములగ్రహించు నాళీ. బ్రహ్మనాళమందురు, ఈబ్రహ్మనాళమునందే యొకయుండును. ఈయొకయే హంసయని యందురు.

క॥ తనువునఁ గలిగిన యొకకే
తనువును దనునసుమఁ గన్న దానసియొకుగున్॥

తనువును బాసిన మీఁదట,

దను నాదేహమును రెండు దానెఱుఁగదపుడు। అదిగనుక।
తానె లేదపుడూ॥ అనుమానరహితమిం। దచలమున్నది గంటె। దన
మాటఁ జలపోయ॥ దనకుసిగ్గై తన్నుఁ। దానెఱుఁగదపుడు॥ 105

తా. శిష్యా! దేహము వలన కలిగినయెఱుక. తనువును తను
వనియు, తన్ను యెఱుకయనియు, తెలిసికొనును. దేహమును వదలిన
పిమ్మట తన్నుగాని, దేహమునుగాని, యెఱుఁగనేరదు. అందువలన
యెఱుక లేనిదగును, సందేహము లేక యిందచలమున్నది కనుగొనుము
ఎఱుక యచలమున్నదని తెలిసికొనిన తన్నుదలపోసి సిగ్గుపడిమాయ
మగును.

క॥ ఉప్పిని జెఱుగద తనువొ
క్కప్పుడు విత్తనమువచ్చు నారెంటికి, నీ
త్రిప్పలు తప్పవు ధర యే

త్రిప్పలు తానెఱుఁగనట్లు తెలిసికోవో యీ ।తనువెఱుకల
బయలెల్లెఱుఁగోయీ॥ గొప్పయిన గురుబోధ। చొప్పున నెఱిఁగి, పై
త్రిప్పలుగలవాని। దప్పతీసె తెచాలు॥ తెలిసికోవోయీ॥ 106

తా. శిష్యా! గాలి వానకు [పురుగుచేత] చెట్టు చచ్చును.
మఱియొకప్పుడు విత్తనము నశించును. ఈరెంటికిన్ని త్రిప్పలు
తప్పవు. భూమికి యీత్రిప్పలేమియు తెలియవు. అట్లే ఎఱుక నశిం
చును. దేహము నశించును. ఈరెంటికిని నాశము తప్పదు. పరిపూర్ణ
మునకు యీరెంటిపాట్లును తెలియదు. కావున నీవు గొప్పదయిన
గురుబోధ తెలిసికొని, చావు పుట్టుకులతోకూడిన శరీరమును యెఱు
కను విడిచిపెట్టుము.

క. మతములవారలు తమ, స
మ్మతమైనటువంటి శాస్త్రమర్యాదలచే

మితమేరు పఱచుకొని, బహు
గతులను గలహింతురట్టి గతినీకేమిటికి॥ చపలతఁ జెందే
స్థితినీకేమిటికి॥ ప్రతిలేని యీబట్టబయలు గను జూచి సంతసము లేనెఱుక
తే। దనినమ్ముమికఁ వారి॥ గతినీకేమిటికి॥ 107

తా. శిష్యా! మతవాదులు తమకు సమ్మతమైనటువంటి శాస్త్రానుగుణ్యమైన విధములచేత హద్దులేర్పఱచుకొని తమ యాచారము లే సరియని యొకరితో నొకరు యనేకవిధముల కలహింపుచుందురు. అట్టిగతి నీకేమియు లాభము లేదు. అతిచాపల్యము నొందించును. నీవుయన్నిటికిని యతీతమైన పరిపూర్ణమును గ్రహించి శాశ్వతముగనుండని యెఱుక గల్గియుని నమ్ముము.

క॥ ద్వైతాద్వైత విశిష్టుల,
నైతురు విననైన రెపును నైపకపిదపక,
నైతురు క్రమమున వేఱని,
నాతతమదిజీవశివుల నవి వినబోకు। నేబోధించి। నవివిను
నబోకు॥ పూతమగాబయలు చు। బొడఁజూచి గురుని చే। ద్వైతాద్వైత
విశిష్టా। ద్వైతములననూను॥ మవి వినబోకు॥ 108

తా. శిష్యా! ద్వైతమతస్థులు జీవేశ్వరులు వేఱనియు, అద్వైతమతస్థులు; జీవేశ్వరులొక్కటనియు, విశిష్టాద్వైతమతస్థులు ఈశ్వరుఁడు వేఱనియు, వాదింతురు. జీవేశ్వరులు వేఱైనను తంతు పట న్యాయంబుగ నొక్కటియని జెప్పుచుందురు. వారి మాటలను విన కుము. నే బోధించినది వినువబోకుము. గురునిచేత పూజనీయమైన పరిపూర్ణము తెలిసికొని, మతత్రయములవారి వాదములను వినకుము.

విశే:—మతత్రయములు, 1 ద్వైతము, 2 అద్వైతము 3 విశిష్టాద్వైతము, షణ్మతములు. 1 శైవము, 2 వైష్ణవము 3 శాక్తేయము 4 గణాపత్యము 5 సౌరము 6 కపాలము. ఇవే హిందూదేశమందలి

ముఖ్యమతములు—ప్రపంచమందలి మతములనుగూర్చి సకలార్థసాగరమందీక్రింది విధముగా వ్రాయబడియున్నది— 1 సాంఖ్య 2 సేశ్వర సాంఖ్య 3 పాణిని. 4 చార్వాక 5 విరోచన 6 లోకాయిత 7 హిరణ్యగర్భ 8 వాచస్పతిమిశ్ర 9 మీమాంశక, 10 వైశేషిక 11 అక్షపాద 12 భాట్ట 13 ప్రాభాకర 14 రాధావల్లభ 15 హరిదాసు 16 ఉదాసీన 17 మాలక్దాస 18 శ్యామక్ 19 ఆనంద 20 మీరాబాయి 21 కబీరు, 22 వీరశైవ 23 పాశుపత 24 శైవ 25 శివాద్వైత 26 సమ్మోతిళశైవ 27 మహావ్రతి 28 శివసమవాది 29 ఐక్యవాది 30 సంక్రాంతివాది 31 ప్రవాహేశ్వరవాది 32 అవికారవాది 33 ఊర్ధ్వశైవ, 34 అనాదిశైవ 35 ఆదిశైవ 36 మహాశైవ 37 గుణశైవ, 38 క్రియాశైవ 39 చతుష్పాదశైవ, 40 శుద్ధశైవ 41 యోగి 42 అభినవగుప్తాచార్య 43 చైతన్య 44 వల్లభ 45 మహానుభావ 46 వల్లభాచార్య 47 ఆర్య 48 దివ్యజ్ఞాన 49 బ్రహ్మ 50 లోకైక 51 శాక్తేయ 52 బౌద్ధ 53 మాధ్యమిక 54 యోగాచార 55 సౌత్రాంతిక 56 వైభాషిక 57 జైన 58 అర్హత 59 పారశీక 60 గ్రీకు 61 రోమక 62 స్కాండినేవియా 63 మెక్సికో 64 తార్తార 65 జపాను 66 సయాం 67 పెరువియన్ 68 కనడా 69 పెగు 70 పిలిప్పియన్ 71 మలాకా 72 సుమేత్రా 73 జావా 74 లఫ్సంజ్ 75 సింహళ 76 మలయ 77 లాప్లాండ్ 78 మిస్సిసిప్పి 79 ఫ్లోరియన్ 80 కారబీ 81 గినియా 83 జెవిన్అడ్రా 83 కాంగో 84 ఆంగోలా 85 అరకాన్ 86 కాఫిరియన్ 87 కాంప్యాకస్ 88 తాయి 89 ఐగుప్త 90 మహమ్మదు 91 యూధ 92 క్రీస్తు 93 యాదవ 94 భాగవత 95 మనస్సాక్షి 96 అద్వైత 97 విశిష్టాద్వైత 98 శ్రీవేదాంత దేశికాచార్య 99 ద్వైత, మొదలగు మతములున్ను లూథర్, బాప్టిస్టు, వెస్లియన్, గ్రీకు, ప్రోటస్టాంటు, ఒయిష్ఫీల్ఫిష్టు, కాన్వినిష్టు, అంటినోమియన్,

ప్రిస్బిటెరియన్, యూనిటేరియన్, లండన్, స్కాట్సు, క్వాకర్, స్వీడెన్, బర్గిన్, ప్రిమేసన్, సాసియన్ యూనిటేరియన్ మొదలగు క్రైస్తవ మతసంఘములును గలవు. ఈసంఘములనుగూర్చి, బ్రహ్మశ్రీ కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రులువారు వ్రాసిన ఉపన్యాస పయోనిధిలో వివరముగాగలదు పైమతములనుగూర్చి శ్రీ శ్రీ శ్రీ నారసామయ్యగారిచే వ్రాయబడిన సర్వార్థసారములో వివరములు గలవు,

క॥ కొందరు దశవిధనాదము

లందున నభంచక్రంబు నందుసంజ్ఞక్రొ

లందున లక్షధ్యానముల

లందున హంసందుబుద్ధి నాటింతురోయీ। యోగములందు నటియింతురోయీ॥ అందుసిద్ధులచేత నా। నందింతురు, కొంద। రెంద, రేమన నిబో। ధ జేయుండుము॥ నాటింతురోయీ॥ 109

తా. శిష్యా! కొందరు దశవిధనాదములందును, కొందరుపంచవిధ యాకాశములందును, కొందరు షడాధారముల యందును కొందరు పంచముద్రల యందును. కొందరు సగుణధ్యానమునందును, కొందరు హంసధ్యానమునందును, బుద్ధి నిల్పి ధారణచేయుదురు, కొందరు యోగమువలనను, కొందరు అష్టసిద్ధులవలనను, యానందింతురు. వీరందరేమనినను వారిమాటలను వినకుము. ఈపరిపూర్ణబోధనేనమ్మియుండుము.

విశేషం:— దశవిధనాదములు=1 జల 2 భేరీ 3 మృదంగ 4 ఘంటా 5 శంఖ 6 వీణా 7 వేణు 8 తాళ 9 చిణి 10 చిణిచిణీ [ఓంకార] నాదములు. పంచాకాశములు=1 పుటా 2 చిదా 3 ధారా 4 మహా 5 హృదయాకాశము. ఇవే హృదయాకాశములని యందురు షడాధారములు=1మూల2స్వాధిష్ఠాన3 మణిపూర 4 అనాహత 5 విశుద్ధ 6 ఆజ్ఞేయములని ఆధారములపేర్లు. పంచముద్రలు= 1 ఖేచరి 2 భూ

[illegible] 3 [illegible] 4 శాంభవి 5 షణ్ముఖి ఇవే పంచముద్రిలు (షడా [illegible]ములకు చక్రములనియు పంచముద్రిలను లక్ష్యములనియు చెప్ప [illegible] యోగములు రెండు విధములు= 1 అభ్యాసము 2 జ్ఞానము, అభ్యాసయోగమే ప్రాణాయామ మనబడును. ఈ అభ్యాసయోగము [illegible] విధములు_1 ప్రాకృతము 2 వైకృతము 3కుంభము. ప్రాకృ [illegible] మంత్రయోగము, వైకృతమే లయయోగము, కుంభకమే హఠయోగము జ్ఞానయోగమే రాజయోగము. కావున మొత్తం యోగములు నాలుగైయునవి, మంత్ర, హఠలయ, రాజయోగములు అష్టసిద్ధులు=1 అణిమ 2 మహిమ, 3 గరిమ 4 లఘిమ 5 ప్రాప్తి 6 ప్రాకామ్య 7 ఈశత్వ 8 వశిత్వ అనునవి అష్టసిద్ధులందురు హంస అనగా కంటిలోని నీలిగుడ్డు వెనుకనుండునాళము. దీనినే బ్రహ్మ నాళమందురు ఈపైనచెప్పబడినవి పూర్తిగా వివరించి వ్రాయుటకు [illegible] పెనుండెను. ఇవి గురుముఖమునగాని వేదాంతగ్రంథము లందు గాని తెలిసికొనవలెను—

క॥ కొందఱు ముద్రిలు గనవలె
సందురు మఱికొందరధిక మందురు ద్రిష్టన్
కొందఱు భజనే లెస్సని,

యందురు యివి యన్ని యెఱుకె యని తెలుసుకొనుమిా॥ [illegible] వినుమిా॥ ముందుగ బరిపూర్ణ । మున్నది, గని [illegible] నెగడం గొట్టినజాలు॥ నని తెలుసుకొనుమిా॥

తా. శిష్యా! కొందరు పంచముద్రిల నెఱుగ వలయునవియు, [illegible] సాక్షియైనద్రష్ట గొప్పదనియు, కొందరు భజనయే గొప్ప దనియు, చెప్పుదురు. ఇవన్నియు నెఱుకయనియే తెలిసికొనుము. [illegible] పనిలేదు. పరిపూర్ణమును తెలిసుకొని యెఱుకను లేకుండ [illegible]ము.

క॥ దేవుని నీవు నెఱుఁగవు
నీవిప్పటి కెట్టి వాఁడవో నేదెలిపెద, నీ
కావెట్టి బోధ లెందుకు
కావున నద్దేవునిదిగో కనుఁగొనవోయీ॥ నామరూప। కర్మ లేవోయీ॥ నీవా దేవునిలోన। నినులెస్స వెదకిన। నావల, ముచ్చట। నడుగోయి దెల్పెద॥ కనుఁగొనవోయీ॥ 111

తా. శిష్యా! దేవునిఁ నీవిదివఱకు తెలిసికొనలేవు. నీవెట్టివాఁడవైనదియు నీకునే దెలిపెదను. నీకావెట్టి బోధ లెందుకు? కావున దేవ్రని తెలిసికొనుము. దేవునకు నామరూప క్రియలుండవు. ఆదేవునియందు నిన్ను నీవు బాగుగా వెదకి, పిదప నన్నడుగుము. తెలిపెదను. [అనగా పరిపూర్ణమునందు తానైన యెఱుకను వెదకిన తాను లేకపోవును]

క॥ మానవుఁడు సేయఁబూనిన
దానిని లోఁ దెలిగి చేయ దగునని మదిలో
నేనెఱిఁగి నీకు జెప్పితి
పూనుము రుచిబుట్టదేని పోని, నీమనసు। రుచిపుట్టితె। పూనునీమనసు॥ నేనేమియనబోతే। నీకేమితోచునో। లేనినిష్ఠురములు। లేకుండుటెలెస్స॥ పోని, నీమనసు॥ 112

తా. శిష్యా! మానవుఁడేకార్యముజేయ నెంచినను ముందుగాదాని మంచిచెడ్డలు విచారించి చేయవలయునని నామనస్సులో నేనెఱిఁగియే నీకు చెప్పితిని. నాయుపదేశము నీకిష్టము గలిగినచో చేయుము. అదినీకు సమ్మతిగానిచో వదలిపెట్టుము. నేనేమియో చెప్పుచుండిన నీమనస్సున కేమితోచునో; నాయుపదేశమును నీవువేఱుగా భావించి లేని నిష్ఠురము పడుటకుంచిది కాదు. కావున నేజెప్పుదానిని బాగుగా గ్రహింపుము.

క॥ పంచాక్షరంబులతోడ బ్ర
పంచము తానుద్భవించె బ్రణవాక్షర ముం
దుంచు శ్రుతులెంచె దాన్నెఱు
కంచని నీవెఱిఁగి యెఱుగు ,మచలముదీనిన్। నిల్పకు మే
ఱుక। నచలములోనన్॥ చంచల మతిచేత॥ చతురాక్షరెక్కువం॥ చెం
చెద వెందుకు?। యిడెనమ్మి యెఱుగుమి? ట్లచలముదీనన్॥ 113

తా. శిష్యా! ప్రపంచము పంచాక్షరముల వలనగలిగెననియు వానికి మూదు ఓంకార స్వరూపమయిన ప్రణవాక్షర ముండెనని శ్రుతులు చెప్పెను. దీనిని యెఱుకయని నీవు యెఱిఁగి తెలిసికొనుము పరిపూర్ణమున యెఱుకను నిలుపకుము. నీవు చంచలమనస్సు గలవాడవై చతురాక్షరీ మొదలగు మంత్రములెక్కువని తలపోయకుము.

ఓ శే:—ప్రణవాక్షరము=అకార ఉకార మకారములుఓంకారము అగును. ఆదేయేకాక్షరి. పంచాక్షరములు. న.మః, శి. వ.యః. చతురాక్షరములు. నమః. శివ. శివచతురాక్షరి నారాయణా. విష్ణు చతురాక్షరి.

క॥ ఎఱుకే చిజ్జడ మీాఁగ
మరయఁగ బరిపూర్ణమేమి యనరాదధియూ
యెఱుక జగము లస్థిరములు
పరిపూర్ణము శాశ్వతమది పాటించికనరా। కావారెంటి।
పాటినినివిన నా గనముక్షమున వీటి। నరుఁడు గుర్తెఱిఁగిన। దిరిగిపుట్టు
మురాశి। క్షోణిపై మనుపటివలె॥ పాటించి కనరా॥ 114

తా. శిష్యా! ఎఱుకే చిత్తును, జడమును, జగత్తును, అయియున్నది. ఆలోచించి చూడగా పరిపూర్ణమిట్టిదని చెప్పుటకు నలవిగాదు. ఈ ప్రపంచమంతయు యెఱుకగానేయున్నది కాని యివి శాశ్వతములు కావు. పరిపూర్ణము మాత్రమే శాశ్వతమైనది. ఈ రెంటి నిర

యగును గురుముఖమున బాగుగా తెలిసికొనుము. ఈరెంటిస్వర్గయు
మును తెలిసికొనిన నరుఁడు యీభూమిమీఁద తిరిగి పుట్టఁడు

క॥ కొందరు భూతము లయిదిటి
యందునఁ జిత్తంబునుంతు రధికములనుచుఁ
గొందరు యేమియు లేదని
యందురు గుఱుతెఱుఁగుమిన్ని యుపశబ్దములురా। యివి
యన్ని నిలువలు వని తెలియవలెరా॥ యెందతేమనిననీ। కెందుకుబయ
లును। ముందుగఁగని గుఱు। తెందుండ నీకిన్ని ॥యుపశబ్దములురా॥ 115

తా. శిష్యా! కొందఱు పంచభూతములే శ్రేష్ఠములని వాటి
యాఁదు మనస్సునిల్పుదురు. మఱికొందఱు యేమియు లేదనియందురు.
నీవీ విధము లన్నియు తప్పులని తెలిసికొనుము. ఈతప్పులు నిలువ నే
రవు. ఎందరెన్ని చెప్పినను, నీకెందుకు? నీవు ముందుగా పరిపూర్ణమును
చూచి, యెఱుకను వదలి పెట్టుము.

క॥ కొందఱు కర్మము నేబా
గందురు, మఱికొందఱెక్కు నందురు, తనువున్
గొందఱుప్రాణము లధికం
బందురునీకిట్టి! వట్టి యాశ లేమిటికి। వారితోఁ బొందు।
చేసేవేమిటికి॥ నెందఱిమాట। లెన్నైననీబోధ। కిందివేగానిపై।
కెగిరేవికావిట్టు॥ లాశ లేమిటికి॥ 116

తా. శిష్యా! కొందఱు యజాది కర్మములే యుత్తమమని
యందురు. మఱికొందరు దేహమే యెక్కువనియందురు. కొందరు
ప్రాణములును, ప్రాణాయామాది యోగాభ్యాసము లధికమని చెప్పు
దురు. నీకిటువంటి వట్టియాశ లెందుకు? వారితో నీవు స్నేహమెందుకు
జేసెదవు? వీటిని మానుము. యెందరెన్ని చెప్పినను అవియన్ని
యును నీబోధకంటె తక్కువైనవేగాని హెచ్చువనవిగావు

వి శే:—అష్టాంగయోగములు 1 యమము 2 నియమము 3 ప్రాణాయమము 4 ప్రత్యాహారము, 5 ద్యానము 6 ధారణ 7 మననము 8 సమాధి—

యోగములు 1 మంత్ర 2 హఠ 3 లయ 4 రాజయోగములు.

యాగములు 1 అశ్వమేధ 2 రాజసూయ 3 విశ్వజిత్తు 4 పుత్రకామేష్టి 5 సర్ప 6 సత్రయాగములు

చతుర్విధముక్తులు 1 సామీప్యము 2 సాలోక్యము 3 సారూప్యము 4 సాయుజ్యము.

చర్యాపాదచతుష్టయము 1 సర్వదేవాలయములుదర్శించుట 2 ఇష్టదేవతల నారాధించుట 3 ఇష్టదేవతల ధ్యానించుట 4 సర్వదేవతాస్వరూపములను భావించి తద్వినాయితరపదార్థము లేదని నిర్ధారణ చేయుట.

క॥ తను వెలుకలు రెండొక్కటి
యని, యనరాదనుచుఁ గొందఱందురు భువిలో
దను వెలుకలు తుదినొక్కటి
గను, గప్పడకుండు రెండు గనరాయోయన్నా । రొండొక్కటి। వినరామాయన్నా ॥ అనుమానమిఁక నేల। యందఱిమాటలు । వినఁబోక నేబోధిం। చిన, రీతిసిప్పుడు॥ గనరాయోయన్నా॥ 117

తా. శిష్యా! కొందఱు దేహమును నెలుకయును నొకటే యని చెప్పరాదని యందురు. దేహమును నెలుకయును నొకటిగానే కనబడుచు మరల రెండును వేఱుగానే కనిపించును. ఈ రెండును యొక్కటేయని తెలిసికొనుము. నీవు సందియబందక యందఱిమాటలను వినక నేబోధించిన విధమిప్పుడు తెలిసికొనుము.

క॥ కన్నుల ప్రక్కల వ్రేళ్ళిడి,
తిన్నగ భ్రూమధ్యమందు దృష్టినిలిపియు

దున్నది, వెన్నెలలో, బయ

లున్నాకను మందు రెఱుక యదినిల్వదోయి । తనువులో
బోవు । నని తెలియవోయి॥ ఎన్నితనువులువచ్చి। యేగినఝణకక।
యున్నబయలుఁజూచి యుళ్ళక్కెఱుకనువిడు॥ మదినిల్వదోయి॥ 118

తా. శిష్యా! రెండుకన్నులప్రక్కనుఁవ్రేళ్ళనుంచి, కనుబొమల
మధ్యప్రదేశమును దృష్టినిల్పి చూచిన వెన్నలకనబడును. ఆవెన్నెల,
యందే బయలున్నదని యుపదేశముచేయుదును. అదియే యెఱుక
ఆయెఱుకదేహముతోడ పోవునని తెలిసికొనుము. ఎన్ని దేహములు
వచ్చిపోయినను పరిపూర్ణము మాత్రము కదలకుండనుండును. దానిని
గురువర్యునిచే తెలిసికొని అసత్యమైన యెఱుకను విడిచిపెట్టుము.

క॥ జనులాత్మానుభవంబై
నను, ముక్తని పలికిరిట్లు నమ్మకు, మెఱుకే
కనరాదెచ్చట గురుకృప

ననుభవ మెవ్వరికినయిననామాట నిజమా అనుభవముళ్ళ।
క్కామాటనిజమా॥ వినజెప్పు నీరెండు। వివరించిపైమాట । వినిసే
ముందరిబోధ। వినిపింతు వేవేగ॥ నామాటనిజమా॥ 119

తా. శిష్యా! ఆత్మను తెలిసికొనుటయే మోక్షమని కొందఱు
చెప్పిరి. వారిమాటలనునమ్మకుము. అది యెఱుకయేగాని వేఱుగాదు.
గురువుకృపచేయనుభవము యెవ్వరికిసరాదు. గురువాలాగునజెప్పెడు.
అది నిజము కాదు. ఈరెండును నీకు బాగుగా వివరించి, దానిపైముం
దరిబోధను వినిపింతును.

క॥ తనుఁదాగని ననుమోక్షం
బని పలికిరి, గాని, జనము లదినమ్మకుమీ
తనుఁదాను బట్టబయటను,
గనబోయిన తనకుఁదా నె కానరాదోయి। విశ్వ ముతనకు॥

గానరాదోయి॥ తనవలన నైనదిగనుక। దానువిశ్వము రెండు। గనుపిం
చుటుళ్ళక్క। గావున తనకుఁదా॥ గానరాదోయి। 120

తా. శిష్యా! కొందరు, తన్నుదాను దెలిసికొనుటయే మోక్షమని చెప్పిరి. అవి నిజము కాదు వారి మాటలను నమ్మకుము. పరిపూర్ణమునందు తన్నుఁదాను దెలిసికొనబోయిన తనకుఁ దాని లేకపోవును. ఈప్రపంచము తనకు కనబడదు. ఈప్రపంచము తనవల్లపుట్టినది కావున; నిజము తెలిసికొనఁ బోయినపుడు తానున్న, యీప్రపంచమున్న, కనబడకుండపోవును.

క॥ మాయగదా; లేనియహం
కారమెఁగదా; తనకుఁదాన యచలము నొప్పిం
దామెఁగదా; మాయన, లే
దామెఁగదా; మాయచిత్ర మామెఁగదోయి। సంశయ
మంత। పోయెఁగదోయి॥ మాయనమూలము। మాయచూచు చుండ।
మాయమైపోయెను॥ మాయకేయిది చిత్ర॥ మాయెఁగదోయి॥ 121

తా. శిష్యా! లేని యహంకారమే మాయసుమా; పరిపూర్ణము తనకుఁదానే యయినది పరిపూర్ణమునందు మాయ లేదుసుమీ! ఈ మాయ చిత్రముగా లేదా? నీసందియము తెల్లదీఱెనుగదా? మాయ యొక్క మూలమును మాయయే చూచుచుండ మాయ తనంతట తానే మాయమయి పోవును. ఇది మాయకే చిత్రముగా గనఁబడును

క॥ లేనియహమున్న బయలును,
లేని ప్రపంచమును; దన్ను లెస్సగఁదనలోఁ
దాను విమర్శించిన, నా
లేనిది లేకుండు నవల లేను యేమాట। ఇట్లన నయిన। లేమ
యేమాట॥ లేని యహమీబయట। లేనే లేదని చూచి। లేనిది కలదని।
లేని మాటాడేవు॥ లేదు యేమాట॥ 122

తా. శిష్యా! 1 నిజముకాని యహమును, 2 నిజమైనపరిపూర్ణ మును 3 లేని ప్రపంచమును, 4 తన్నును, చిక్కగా తనలోఁదాను విమర్శించి చూచి చూచినచోఁ; నిజముకానిదైన యహమును, ప్రపంచమును, యెన్నటికిని లేకుండఁబోవును. అవల యేమాటయును లేదు. దానిని చెప్పుటకే మాటయురాదు. శాశ్వతమైన పరిపూర్ణము నందు, లేసహాయము లేదని కనుగొనిన పిమ్మట, నీవులేనిదానిని కల దని చెప్పలేవు.

కll పరిపూర్ణ మెఱుక లెట్టివో;
గురుముఖమున రెంటిలెస్సఁ గుఱుతెఱిఁగెఱుకన్,
పరిపుచ్చుకున్న మృషయని
పరిశుద్ధపుబోధ యిదియె పాటించికనరా। శివ రాముల। పద్ధతియిదిరా॥ నరులు కొందఱుపల్క। రెఱుకను మ్రింగి యిరా। పరి పూర్ణమయ్యెనం। చెఱుఁగక చెడుటకై॥ పాటించి కనరా 123

తా. శిష్యా! పరిపూర్ణమును, యెఱుకను, గురుముఖమున యెట్టివో; తెలిసికొని ఈ రెంటి మంచిచెడ్డలను గ్రహించి, యెఱుకను యబద్ధమని వదలుటయే పరిశుద్ధమైన పరిపూర్ణబోధ దీనిని బాగుగా గ్రహించుము. ఇదియే శివరామదీక్షితులవారి మార్గము. మానవులు కొందఱు; యెఱుకను మ్రింగి పరిపూర్ణ మయ్యెనని చెప్పుదురు. అది పాడుచేయుమార్గము కావున నీవది వినకుము.

కll బిందువు తనువునఁ బుట్టును,
బిందువు తను వింద్రియముల బృందంబసువుల్,
అందముగాఁ గలుగును, దే
నందునఁ బుట్టినదో తెలియ నజునికిఁదరమా। మూలము లేని। దని తెలిసికొనుమా। అందుకె బయలున్న। దరసిమూలములేని। బింద్వాది కంబుల। వేను దెగ తెలియ। నజునికి దరమా॥ 124

తా. శిష్యా! దేహమునుండి బిందువు జనించును. ఆబిందువు వలన యింద్రియములతోఁ గూడిన దేహముగల అందము బిడ్డజనించును. ఇట్లుపుట్టుటకేది మూలమో దానిని దెలిసికొనుటకు బ్రహ్మకైనను దరముకాదు. అందువలనే నీవు పరిపూర్ణమును తెలిసికొని మూలములేని దేహముల జోలికిబోకుము. మూలములేని బిందువు మొదలయిన వానిమూలమును గ్రహింప బ్రహ్మకే శక్యముగాదు. నీకెందులకు?

క॥ జను లనిరి, దేవుఁడెవరికిఁ
గనరాఁడని, నామరూప కర్మజననము
ల్గన నతనికి లేవని శ్రీయా
జన వాక్యము బయలుకెపుడు సహజమా వినరా॥ అనుమానము॥ చాలించికనరా॥ కని, నామరూపాది॥ కములున్న మొఱుకను॥ వినబోక విడిచి॥ పెట్టినబోవు [తానంత]॥సహజమా వినరా॥ 125

తా. శిష్యా! దేవుఁడెవరికినిఁ గనఁబడఁడనియును. నామ,రూప, క్రియా, జన్మములులేని వాఁడనియును, లోకులు చెప్పుమాటలు పరిపూర్ణమునకు సరిపోవును. నీవు సంశయములనెల్లవిడిచి, కనుగొనుము. కనుగొని నామరూప క్రియలతోఁగూడిన మొఱుకను నమ్మక విడిచిపెట్టుము. అంతమొఱుక తనంతటతానే పోవును.

క॥ అంతటఁగలదీ మొఱుకని
యెంతో వాదింపుచుంద రెఱుఁగని వారల్
ఇంతట నంతటఁ గనుపడు
నంతటిదేకాని మొఱుక యంతటఁగలదా॥ అదినిజమై॥ నగుపడవలదా॥ అంతటఁగలదొక్క॥ యచలముగా నెఱుక॥ యంతటఁగలదని యనవాదు వినరాదు॥ అంతటఁగలదా॥ 126

తా. శిష్యా! జ్ఞానములేనివారు కొందఱు, మెఱుక యెల్ల చోటులందు నిండియున్నదని వాదింతురు. అది అక్కడక్కడ యుండు నట్లు కనబడునదే కాని; స్థిరముగానుండ దని కాదు. అంతటను నిండి యున్నదయినచో కంటికి కనబడవలయును గదా? అట్లు కనబడకుండుట వలన మెఱుక, అంతటను గలదని చెప్పరాదు. వినరాదుసుమా; పరిపూర్ణ మొక్కటియే సర్వత్రా నిండియున్నదని నమ్ముము.

క॥ బయలాకసమని కొందఱు
భయపెట్టిన రందునలస భయపడకుసుమీ
బయలందు శబ్దమున్నన్ ,

బయలాకసమని నమ్మి బతుకునీచేత। శబ్దము లేదీ। భ్రమ మొందుచేత॥ బయలాకసముగాదు। పరిపూర్ణమనినమ్మి। నయముగ నెఱుకను। నమ్మకవిడిచిపోః। బతుకు నీచేత॥ 127

తా. శిష్యా! కొందరుమానవులు, పరిపూర్ణమే యాకాశమని చెప్పిభయపెట్టుదురు. అందులకై నీవు భయపడకుము. పరిపూర్ణము నందు శబ్దమున్నచో యాకాశమే యని నమ్మవచ్చును. కానిపూర్ణము నందు శబ్దము లేనందున యది యాకాశము కాదు. నీకీభ్రమయెందు లకు? బట్టబయలు పరిపూర్ణమేగాని యాకాశముకాదనినమ్మి, నేర్పుతో మెఱుకను నమ్మక విడిచిపెట్టినచో; ఆభ్రమ తనంతటతానే పోవును.

క॥ కలమేల్క మెఱుక బయలుల
కిలసామ్యము చేసి చూడు మీ భ్రమతొలఁగున్
ఫలమేమి? పెక్కుచదువుల

వలనను జపయోగ వ్రతముల వలనన్। శమదమ ముల। శమముల వలనన్॥ తలకిందుగాఁబడ్డ। తనువునేఁగానన్న। కలమే ల్కనతా నెక్కడ। పిలువదట్టులే॥ వ్రతములవలనన్। 128

తా. శిష్యా! పెక్కువగా చదువుటవలనను, జపతపములవలనను యాగయోగములవలనను, వ్రతములవలనను, శమదమాదులవలనను, నూరు యాగములు చేసినను ప్రయోజనములేదు. తలక్రిందులతపముఁ జేసినను దేహమునీవుగానేరవు, నీభ్రమలన్ని నశించుట కొకయుక్తి యున్ని చూడుము. ఎట్లనఁగా మెలుకను కలగాను, పరిపూర్ణమును మెలకువగాను భావించి విమర్శింపుము. "కలలోఁగనబడినవి మెలకువయందుఁ గనబడక మాయమగును. అట్లే మెలుకయందు కనబడిన దేహాదులు పరిపూర్ణమునందు మాయమగును. అప్పుడు నీకంతయు విశదమగును.

క॥ నీకలలోనినుు నన్నును
లోకుల లోకములఁజూచి లోపలభ్రమచే
నాకరుణ వడసి మెలకువ
చేకొని కలకల్లఁజేసి చేరెద వెటకో। సర్వమునీతో।జేరెను నెటకో॥ ప్రకటముగబట్టు బయలెఱుకలీరీతి। నీకుఁదెలిపిన వెనుక నిలువక వేవేగ॥ చేరెదవెటకో॥ 129

తా. శిష్యా! నీకలలోనిన్నును, నన్నును, లోకులను, లోకములను, చూచి నిజమని భ్రమ జెందుచున్నావు. మెలకువ గాంచి చూచిన యేవియునుండవు. అట్లే నీవు తెలిసికొనక యీప్రపంచమంతయు నిజమని నమ్ముచున్నావు. నీవు కలగాంచు వానివలె యీకల్లను నమ్ముచున్నావు. యిప్పుడు నా దయవలన జ్ఞానమను మెలకువనొంది వీటి నన్నిటిని కలలోనివని గ్రహింపుము. తరువాత నీ వేమయ్యెదవో చూడుము. యిదంతయు నీతో జేరి యెక్కడనుండునో గ్రహింపుము. [అనగా జ్ఞానియయి పరిపూర్ణమునందు చేరును] పరిపూర్ణమును మెలుకను తెలిసికొన్నపిమ్మట నీవు యెక్కడికి జేరెదవో తెలిసికొనుము.

క॥ హరికరనఖముఖ విదళిత
కరిమస్తక గళితమైన ఘనమౌక్తికముల్

దొంతికిన నెఱుకలు; గుజిబలె
ధరియింతురు రెంటివెలలు తమరెఱుఁగలేక। అట్లనే బోధ। క్రమము నెఱుఁగలేక॥ పరిపూర్ణబోధను। నెఱిఁగింపుచుండియూ। యెఱుకకే కొందఱు। మఱిగేది మర్మము॥ తమరెఱుఁగలేక॥ 130

తా. శిష్యా! సింహముయొక్క కాలిగోళ్ళచే జీల్చబడిన యేనుఁగు కుంభస్థలములనుండి రాలిన గొప్పవగు ముత్యములను, ఎఱుకల కుల స్థులు గురివిందపూసలవలె ధరింతురు. వారికి ముత్యములయొక్కయు గురిగింజలయొక్కయు విలువ తెలియదు. ఆవిధముగనే; పరిపూర్ణ బోధను చెప్పుచుండినను దాని ప్రభావమును, యెఱుకయొక్క అల్పజ్ఞ తయు కొందరు తెలిసికొనలేక, యెఱుకనే నమ్మెదురు. వీరికి యీరెం టితారతమ్యము తెలియదు.

క॥ తనువో, బహిరింద్రియములో,
మనసో, ప్రాణములో, విషయ మమతో; నేనం
చని, నీవని, యది, యిది, యని
యనుమానించెదవదేల। యదిత్రోవగాదు। నీవెన్నడు। పది వినలేదు॥ వినుమీ పరిపూర్ణము। గని, లేనియామీఁది॥ తనువధికము లే। దనిగురువుచేఁ దెలియుము॥ మదిత్రోవగాదు॥ 131

తా. శిష్యా! నేను, నీవు అది, ఇది యని చెప్పునది; శరీరమా। లేక బహిరింద్రియములా? లేకమనస్సా? లేక ప్రాణములా? లేక విష యములా? లేక మమతయా? అని యనుమానించెద వెందులకు. అది సరియైన మార్గముకాదు. నీవిదినఱకెన్నడును దీనిని వినలేదు. కావున చెప్పెదను వినుము. పరిపూర్ణబోధను తెలిసికొని, ఆపైని దేహమధికము కాదని గురుముఖమున తెలిసికొనుము—

క॥ నిను, నను; బ్రపంచమును, నిజ
మని యెఱిఁగెడు నెఱుకచేత నచలమును. గనుం

గొనినను జగమనియెఱింగెడి
యెఱుకను తత్క్షణమెమాను మిద్ధవివేక । చాలుసీకర్తమ।
మెఱుఁగుదాక॥ నిను నన్నుపైరెం । డింటిని విశ్వము బయు। లన
రాదున్న। దనిగుర్తులేకుండు॥ సిద్ధవివేక॥ 132

తా. మంచివివేకముగల శిష్యా! నిన్నును, నన్నును, ఈలోక
మును, నిజమని తెలిసికొనెడి యెఱుకచేత పరిపూర్ణమును తెలిసికొ
నుము. తిరువాత, మనలను శాశ్వతముగానెంచు నెఱుకను విడిచి
పెట్టుము. నీకీపద్ధతి తెలియువరకును, మనలను, యీజగమును, బయ
లని చెప్పరాదు. అవి బయలని చెప్పుటకు గుర్తుగానియు లేదు.

క॥ ప్రొద్దున నిద్దుర మేల్కని
వద్దికి నే తెంచి, గురుని వక్త్రజనితమౌ
సుద్దులు, మ్రొక్కివినుము, యే
ప్రొద్దువి, బలుముద్దుసుమ్మి పుట్టినందులకు। గురుచరణము
లు। పట్టినందులకు॥ సిద్ధహూభక్తిచే। నీవిట్లు చేసితె। దిద్దితిర్చిబోధ।
తెలుగుచూపును. నీకు॥ పుట్టినందులకు॥ 133

తా. శిష్యా! నీవు తెల్లవారుజామున నే లేచి, శ్రీగురుని దగ్గరకు
వెళ్ళి, ఆయనకు భక్తితో నమస్కరించి, ఆ గురుబోధయను విషయము
లను వినుము. ప్రతిరోజును యట్లు చేయుటయే నీవు భూమిమీఁదపుట్టి
నందులకును, గురుశుశ్రూష చేసినందులకును, యెన్నవఫలమై సార్థక
మైన కార్యమగును. మంచిభక్తిచేత గురుచరణార విందముల నాశ్ర
యించితివేని; నిన్నాతఁడు చక్కగాదిద్ది, బోధయొక్క రహస్యమును
తెలుపును:—

క॥ గురుఁడు పరిపూర్ణమును, జూ
పెఱుకే లేదనుచుఁదెలిసి, యుకదలకుము

చెలఁగించక, విడిపోవునె,

మెఱుక నరుల్ సాధనముల నెన్ని చేసినను। లక్ష్యణముద్రి
లెన్ని చూచినను॥ హరిహరబ్రహ్మ। సురాసుర ముఖులైన। ధరణీసు
రాద్యష్టా। దశజాత్యుద్భవులైన॥ నెన్ని చేసినను॥ 134

తా. శిష్యా! మానవు లెన్నిసాధనములుచేసినను, లక్ష్యణ
ముద్రి లెన్నిచూచినను, మెఱుక వదలిపోనేరదు. బ్రహ్మవిష్ణుమహే
శ్వర సురాసురలైనను, బ్రాహ్మణులాదిగా పదునెనిమిది జాతుల
వారైనను, గురు పరిపూర్ణమును చూపి "యీఁక మెఱుకను దలపకు
ము, అదిలేదు" అని మెఱింగించే వరకున్ను మెఱుక వదలిపోనేరదు
విశే:—(౧) జ్ఞానసాధనములు—1 శ్రవణము, 2 మననము, 3 విధి,
4 ధ్యానము— సాధనములు= 1 శమము 2 దమము 3 ఉపరతి
4 తితీక్ష 5 సమాధి 6 శ్రద్ధ—

(౨) లక్ష్యణముద్రిలు— 1 భూచరి 2 ఖేచరి 3 మధ్యమ 4 శాం
భవి 5 షణ్ముఖి—

(3) పదునెనిమిది జాతులు 1 బ్రహ్మ 2 క్షత్రియ 3 వైశ్య
4 శూద్ర 5 వ్యాపారిక 6 గోరక్షక 7 శిల్పక 8 పంచాణ 9 కుంభ
కార 10 తంతువాయ, 11 క్షౌరక 12 రజక 13 వస్త్రచ్ఛేదక 14
చర్మకారక, 15 తిలఘాతక 16 లుబ్ధక 17 చండాల 18 మాతంగ
జాతులు—

క॥ బలధన విద్యా ధైర్యం
బులు, చక్కదనంబుసత్త్వబుద్ధ్యాదులిలం
గలలోనివి, లేనివను

ష్యుల జగమును దననుఁదాను జూచి మానవుకు। మేల్క
నినేని। చూడలేఁపోకడు॥ కలమేల్క లెఱుకబయు। లులకట్లుఁతగూర్చి
కల మెఱుకల, దేశి। కులచేవీడితెచాలు॥ చూచి మానవుఁడు॥ 135

తా. శిష్యా! బలమును, ధనమును, విద్యయును, ధైర్యమును, చక్కదనమును, మేలైన బుద్ధియును, ఇవియన్నియును కలవంటి వని తెలిసికొనుము. కలలోఁగాంచిన లోకము, మేలుకొని చూచిన నేమి యుకనబడదు. కల మెలకువలకున్న సంబంధమువలెనే, యీయుక పరిపూర్ణములకు జతకూర్చి, గురుని కృపచే విమర్శించి, కలను, యె యుకను విడిచిపెట్టుటమంచిమార్గము.

క॥ ఈవట్టి బట్ట బయలును
నీవిప్పుడు నుండజూచి నిజముగ నెఱుక
న్నీవని నేనని జగమని
భావింపుము పిదపదీని బాయుమనిశమున్। నేమఱకుము।
నీవహర్నిశమున్॥ శ్రీవనితా శారద। జీవ సంభవభవ। దేవేంద్రాదుగు
లనింక। సేవించ తలపేల॥ బాయుమనిశమున్॥ 136

తా. శిష్యా। ఈసర్వమలమైన పరిపూర్ణమును తెలిసికొని నిజ మునినమ్మి, నీవును, నేనును, ఈజగమును, యెఱుకయని భావించి, తరువాత యెఱుకను వదలిపెట్టుము. సదా ఈభావమును మఱచి పోకుండ నుండుము. లక్ష్మి, సరస్వతి, గౌరి దేవులను, బ్రహ్మవిష్ణు మహేశ్వరాది దేవతలను। పూజింపవలయుననెడి భావము నుంచుకొన కుము.

విశే:—సగుణధ్యానము చేయరాదు.

క॥ లేదనక మున్నదిదిగో
నేఁదెలిసితి ననకుదీని నీవెఱిఁగెదవా,
కాదది నీచేదెలియను,
యేదిరసన్మాత్రసమితి యీబట్టబయుట। దీనికిసాటి। లేని
యెచ్చోటి॥ వాదేలనిఁక యెఱుక। త్రోదీనికనిపెట్టి। పోవోలు నెఱుకని।
కేదిబట్టదుచాలు॥ యీబట్టబయుట॥ 137

తా. శిష్యా! నీవు, పరిపూర్ణము లేదని చెప్పకుము. "ఇదిగో యున్నది నేను తెలిసికొంటి" ననియు చెప్పకుము. నీవు దీని నెఱుఁగ లేవు. తెలిసికొనుటకు యీపరిపూర్ణమునందు పంచతన్మాత్రలు లేవు. పరిపూర్ణమునకు సరియైన దేదియును లేదు. వాదములు పెట్టుకొనక యెఱుక చేత పరిపూర్ణమును తెలుసుకొని, యెఱుకను విడిచిపెట్టుము. నీకు సుఖదుఃఖములు పొందవు.—

విశే:—పంచతన్మాత్రలు=1 శబ్దము 2 స్పర్శము 3 రూపము 4 రసము 5 గంధము.

క॥ కనవచ్చునదిట్టిట్టని,
యనరాకుంకునది, బయలు నజె కనుగొనుమీ,
కనరాకపోతె శూన్యం
బనుమిట్టిది యట్టిదనుచు బలుకవచ్చినను। నెఱుకయా
లోపలికిజొచ్చినను॥ వినుమాబయటను నేవే। మనిననొప్పెదగాని। ప్పను నీమాటను నీజె। ప్పినరీతిగనరాగ॥ బలుకవచ్చినను॥ 138

తా. శిష్యా! పరిపూర్ణమును కనబడునదియనిగాని అట్టిట్టిదని గాని చెప్పుటకు సాధ్యముకాదని తెలిసికొనుము. దానిని యిదిగో; చూడుము. నీకు కనబడనిదాని శూన్యమని చెప్పుము. పరిపూర్ణమిట్టిట్టిదనినను, యెఱుక పరిపూర్ణమందు జొఱబడెననియైనను, చెప్పిన యెడల నేను నవ్వుదును. నేను నీకు చెప్పినవిధముగ పరిపూర్ణమునుండి చెప్పెదవేని సమ్మోదను.

క॥ కనవచ్చు బయలు లేదని
యనవచ్చునె, యిట్టిదట్టిదనవచ్చునె, ఛీ
యనరాదెఱుకను నెన్నడు
...నునె నీబయలునెల్లకాలమునుంచుచుంది। దీనందెఱు, కే

కాలము లేందీ॥ వినుము లేనెఱుకను। వివరింపు శూన్యమై,యనుమాన
మేయెఱుక। గనువిశ్వపుట్టి దే। ముంచుందీ॥ 139

తా. శిష్యా! కనబడుచుండునట్టి పరిపూర్ణమును లేదని చెప్ప
రాదు. ఈపరిపూర్ణమిట్టిట్టిదని చెప్పుటకు సాధ్యముకాదు. యెఱుకయే
నిజమని చెప్పుదమా? ఛీ; అట్లు చెప్పరాదు. కావునసే పరిపూర్ణము
సర్వకాల సర్వావస్థలయందు శాశ్వతముగానున్నది. దీనియందెఱుక
యేకాలమందును యుండదు. బాగుగా విచారించినచో యెఱుక
శూన్యమై యనుమానప్రాయమై నిలుచును. ఆయనుమాన మీయెఱుక
యని తెలిసికొనుము ప్రపంచము యెఱుకవలన బుట్టినదికావున, అది
యును నిజముగానిదని తెలిసికొనుము.

క॥ పరిపూర్ణమనిన నెట్టిదో,
యెఱుకెటేగిన నెఱుక నైట కేగినయెఱుకే
యెటుకకు శూన్యంబయ్యెను
యెఱుకను జన్మించినట్టి యీవిశ్వమంత। నెఱుకయుంద
గానె। నెఱుకవిశ్వము. లేనెఱుకే యువిగూడ। నెంతోవింతైతోచు॥
యీవిశ్వమంత॥ 140

తా. శిష్యా! పరిపూర్ణమనగా యెటువంటిదో తెలిసికొనిన
యెఱుకతాను వెంటనే పారిపోవును. అట్లుపారిపోయి యెఱుకయే
తాను శూన్యమని తెలిసికొనును. అంతట యీ శూన్యమందుబుట్టిన
ప్రపంచము శూన్యమై యెఱుకకంటె దూరముగా తొలగును.
యెఱుక పరిపూర్ణమును గాంచనిముందు, తానును ప్రపంచమును
వింతవింతగా కనబడుచుండును.

క॥ గురుమూర్తి చూపకున్నను
బరిపూర్ణం బెట్లుతనకుఁ బ్రత్యక్షమగున్
గురుమూర్తి చూపెనేనియుఁ,

బరిపూర్ణము తనకులెస్స ప్రత్యక్షమకా గా। మాటి కె
యెఱుక। పారిపోవునురా॥ యెఱుకపోయిన వెనుక। నెదిరాక్షిత్వము
యెఱిగిట్టి దట్టిదం। చెఱ వారలమీఁద॥ ప్రత్యక్షమకా గా॥ 141

తా. శిష్యా! గురువుబోధించకున్నచో పరిపూర్ణము ...
ప్రత్యక్షముకానేరదు. గురువుబోధించినచో చక్కగా తెలియును. ప
పూర్ణమును తాను చూచిన వెనుక యెఱుక పారిపోవును. ...
పోయినపిమ్మట పరిపూర్ణమిట్టిట్టిదని చెప్పువారెవరును,

క॥ పరమపదమనఁగ, బయలన
గురుగుహ్య, మనంతయనిన గోప్యంబనినన్
పరిపూర్ణ, మచల మనినను
తిరమనఁగా, బట్టబయలు తెలియుమయాయప్పా। తెలిసిన మీఁ
తెలివిమానప్పా॥ యెఱుక నెఱిఁగినదాస,। నెఱుక మీఱినవాఁ
నెఱుక మరుపులు లేని। పరవస్తువన, బయలె। తెలియుమయాయప్పా॥ 142

తా. శిష్యా! పరమపదము, బయలు, గురుగుహ్యము, అనం
తము, గోప్యము, పరిపూర్ణము. అచలము, తిరము, అను పేర్లన్ని
యును బయలునకు మాఱుపేళ్ళని తెలిసికొనుము. అటుల ...
బుద్ధితో తెలిసికొన్న తెలివిని వదలిపెట్టుము. ఎఱుకను ...
యెఱుకను మించినదియు, ఎఱుకమఱపులు లేనిదియు, ...
మైనవస్తువే పరిపూర్ణమని తెలియుము.

క॥ బట్టబయలనుచు దీనికి
నొట్టమొదల్ పేరులేదు ముదమున, నెఱుకే
పుట్టియుఁ బేరిడి దీనికి
బట్టుకల వ్వాడలేక పాఱిపోవురా। కనరాదిందు ...
నేరదురా॥ పుట్టి చచ్చుచుమళ్ళి। పుట్టిగిట్టుచునుండు। నిట్టితిప్పలు నొం ...
నెఱుకే బయలునుజూడ॥ పాఱిపోవునురా॥ 143

తా. శిష్యా! దీనికి మొట్టమొదట బట్టబయలని పేరులేదు. దీనియందు యెఱుక పుట్టి తరువాత దీనికి పేరుబెట్టి దీనికడ నిలువఁజాలక పాఱిపోవును. కాని, యెఱుక యీపరిపూర్ణ మందుండక, దీనియందు చేరనేరక, మాటిమాటికి పుట్టుచు చచ్చుచు నుండును. ఎఱుక పరిపూర్ణమును చూచినయెడల నేయవస్థలులేక పారిపోవును.

క॥ వినుమా నేనని యెఱిగెడి
తనువందున లేదుబయలు తానిండినదో.
గనుఁగొను మదిగనుఁ గొనియీ
తనువును విడనాడుమింత తడవేలనోయీ॥ యీపనికింత॥ గడువేలనోయీ॥ అనుమానముంటె। యాఘనులైన, శివరాములను। దీక్షితులు చేసిన। యచలగ్రంథము నందు॥ సరిచూడవోయీ॥ 144

తా. శిష్యా! ఇది వినుము. నేను నేనని యహంభావమువహించు శరీరమందు పరిపూర్ణములేదు. బయలు సర్వత్రనిండియున్న దని పరికించి, నీమనస్సు నదానిని గనుగొని యీశరీరమును విడిచిపెట్టుము. ఇందుల కాలస్యమేల? దీనికి గడువుకావలయునా? ఇందులకనుమానముండినచోఁ పాపరహితులగు నాగురువర్యులు శివరామ దీక్షితులువారు రచియించిన యచల గ్రంథమునందు సరిచూచుకొనుము. నీయనుమానము తీరును.

క॥ దేహాకారము గానిది
యాహంభావంబులేని యఖిల జనులు, దా
సోహం సోహంబనినను,
మోహముజెందనిది బయలు మొదలెఱుఁగవలెరా। నొడిగిన యెఱుక। తుదకరుగవలెరా॥ కోహంకస్త్వంబని। కూతలుగూసెడి దేహిదేహములని। తెలియనిదీబయలు॥ మొదలెఱుఁగవలెరా॥ 145

తా. శిష్యా! పరిపూర్ణమునకు దేహములేదు. అహంభావ

మును వదలిన మనుజులు దాసోహంబని చెప్పను, అది సోహము
జెందదు. దీనిమూలమును తెలిసికొనుము. తెలిసికొన్నచో దాస
మారముగా తొలగును. "నేనెవఁడను? నీవెవఁడవు?" అని
నాయునవి "దేహి దేహము" లని యీపరిపూర్ణము తెలియజేయు.

విశే:—దాసోహం= నేను దాసుడను, సోహం=పరమాత్మ,
పరమాత్మసంబంధ మయిన శక్తియు—

క॥ ఏవస్తువు చేతనుదా
నావిర్భవమొందు దేహమును తనువనియున్
ఆవస్తువె దానికి, వి
త్తైవెలయును దాన్నిసాక్షి ద్రష్టనుగనుమీ। యెఱుకతో
స్పష్టము వినుమీ॥ భావించి చూచుకొమీ। బట్టబయలునుభూమి
యావిత్తుచెట్టున్న। దరయుగవిత్తనే॥ ద్రష్టనుగనుమీ॥ 146

తా. శిష్యా! ఏవస్తువచేత శరీరమును నట్టిచెట్టుపుట్టునో, యా
వస్తువే శరీరమను చెట్టునకు విత్తనముగును. అదియేసాక్షి. అది నీ
ద్రష్టయని తెలిసికొనుము. అది నీవెఱిఁగితివేని యంతయు స్పష్ట
మగును. భూమియను పరిపూర్ణమందున్న చెట్టువంటి దేహమునకు
విత్తనమువంటి ద్రష్టనుగనిన యెఱుక స్పష్టపడును.

క॥ ఏపరిపూర్ణము మేనికి
లోపలవెలి నిండియుండు లోపము లేకన్,
ఆపరిపూర్ణమె|జగతికి,
లోపల వెలినిండి దానిలోనే యున్నదిరా। పయిరెండుదేహ
లేని వెన్న టురా॥ ఈపూర్ణబోధచే। పైప్రపంచశరీరమూపము
మీాపట్లనే దాస॥ లోనేయున్నదిరా॥ 147

తా. శిష్యా! ఏపరిపూర్ణము దేహమునకు లోపలను వెలుపల
నిండియున్నదో; ఆపరిపూర్ణమే యీాప్రపంచమునకు లోపలను వెలు

లను నిం డి దానియందేయున్నది. పైఁజెప్పబడిన దేహముప్రపం చము లేనివని తెలిసికొనుము. యీరెంటిని గణనసేయకుము యీపూర్ణ బోధవలన శరీరప్రపంచముల దూరము జేసి, నిలిచియున్న పరిపూర్ణ మును గ్రహింపుము.

క॥ ఎఱుకనగా నెఱుగుట, మఱి
మఱుపనఁగా నెఱుకతనను మఱచుట, యీరెం
డెఱుఁగనిదే ?యలన, నీ
వెఱిగెఱుకను మఱువు మిప్పు డెఱుకచే విడరా। విడిచితె పై మాట। లెఱిగేదెవ్వఁడురా॥ యెఱుకే పరిపూర్ణమని। యెదిరించి వదిరేవు। పరిపూర్ణమై తెమూ। పరబయలందలిదాని॥ నెఱుక చేవిడరా॥

తా. శిష్యా! ఈసకలవస్తుప్రపంచమును తెలిసికొనుట యెఱుకనియును, అట్లు తెలిసికొన్న తెలివిని మఱచిపోవుట మఱుపనియును ఈరెంటిని యెఱుగనిదే పరిపూర్ణమనియును. నీవు తెలిసికొని యెఱుక మఱపుల రెండిటిని యెఱుకచేత వదలిపెట్టుము. యెఱుకను విడిచిన పిదప పైవిషయమెఱుఁగు వారెవ్వరును లేరు. యెఱుకను పరిపూర్ణ మనబోకుము. యెఱుకే పరిపూర్ణమయినచో బయలునందు నూపుము (అనగా యెఱుక బయలునందుండదు.)

క॥ లేదన్నను గనుపడు గద
నేదెలిపెద నన్నబయట నేనిలదుగదా
నేదీసి వెనుక గదనా
కేదోమూలంబిదేగ నిఁక లేదెచ్చోటు। గనుకను। [illegible] ననుమాట॥ సకలవస్తు విషయ। సాక్షిత్వమునకుదా। నొక రూపమై యుంట। నూహింపుమనుభ్రాంతి॥ యిఁక లేదెచ్చోటు॥ 149

తా. శిష్యా! పరిపూర్ణము లేదని చెప్పినను గనబడుచు నుండు. నేను దెలిపెదనని యన్నచో, నేనను అహంభావము పరిపూర్ణము

నందు లేదుగావున, నేనునది పరిపూర్ణమునకు వెనుకవచ్చును. నాకు మూలమయినది యిదేగాని మరేదియును లేదు. కావున నేనుయనునది యబద్ధము. నేనుఅనునది పోయినపిమ్మట యెఱుక మాయమగును. ఎల్లవస్తువిషయ సాక్షిత్వములకును తాను నొకటే తీరున నుండుటచే యచలమును తెలిసికొందుమను(భ్రాంతి కలిగినది. కావున యచలమును గాదుము.)

క॥ సత్యమగు బట్టబయాలు, న
సత్యమగు నెఱుక నెఱిఁగి సద్గురుకృపచే
సత్యముగానది గొనుఁగొనెఱుకను,
సత్యముగా నమ్మియుండు చాలుచాలన్న । వానితోటి

సాటెవ్వారన్న॥ సత్యాసత్యములయొక్క। నిర్ణయమెఱిఁగి। నిత్యుఁడై। యుండెడు। నిజభోధగిలిగితే॥ చాలు చాలన్న॥ 150

తా. శిష్యా! నిజమైన పరిపూర్ణమందు అబద్ధమైన యెఱుకను సద్గురుని దయవలన, నిజమైనది కాదని తెలిసికొని నమ్మకముగా నున్నచో చాలును. అట్టివానితో సమాను లెవ్వరును లేరు. ఏది సత్యమో, ఏదిసత్యము కాదో, వాటిని నిర్ణయించి నిత్యుఁడై యుండెడి గురుబోధ గలిగినచో అదియే చాలును.

క॥ పరిపూర్ణములోఁ దోఁచిన
యెఱుకే కలలేనియెఱుక నెఱిఁగిన పృథివినా
మఱుఁగెఱుక నెఱుకదెల్పిన
నెఱుగుట మేల్కనదుసుమ్మి యిదియేమఱవకుమీ।

సద్గురునాన్న। కెదిరి మీరకుమీ॥ యెఱుక నారీతిగ। నెఱిగిపోయిన నెనుక। పరిపూర్ణమొకటుండు। పలుకరాదట్లుండు॥ నిదియేమఱకుమీ॥

తా. శిష్యా! పరిపూర్ణమునందుఁ దోఁచినయెఱుక కలవంటిది. లేని యెఱుకను తెలిసికొన, యత్నించినచో అబద్ధమౌను, మఱు

గెఱుకను, యెఱుకను, తెలిసికొన్నయెడల మేలుకొనుటయు తెలిసికొనుటయు జరుగను ఇది పొరబడకుము. గురువుచెప్పిన దానికి యెదురు పలుకకుము. యెఱుక యూహలికాక ము తన్నుతానెఱిగి మాయమయిన తరువాత. పరిపూర్ణమొక్కటే నిలిచియుండును. పరిపూర్ణమిట్టిదని చెప్పుటకు సాధ్యము కాదు. (అవాఙ్మానసగోచరముగా నుండును)

క॥ నేటగు కాటుకపక్షుల
కూటమిమైన నడుమనల్ల గ్రుడ్డున్నది, యా
మేటైన గ్రుడ్డునడుమును,
నాటుక నొక తేజమున్న దటుగాననన్నా। బట్టబయలు నలవందునన్నా॥ పటుతర నోణము। భ్రమనీ పీతాది। పటలములో నుంచి। పరమైతా వెలుగొందు॥ నటుగాననన్నా॥ 152

తా. శిష్యా! కాటుక పక్షులతోఁ గూడినట్లు కంటినడుమ నొక నల్లగ్రుడ్డుండును. ఆగ్రుడ్డునకు నడుమ నొక తేజమున్నది. (దానికే ఆపోజ్యోతియనిపేరు.) దానిని నీవు కనుఁగొనుము. అది యెఱుపు. తెలుపు నీల, పచ్చ, మొదలగు వర్ణములకు మీఱి బట్టబయలు దివ్యముగ ప్రకాశించుచుండును. దానిని బాగుగా తెలిసికొనుము.

క॥ వినుమెఱుకె యడగనుగొను
వినుతింపఁగ బయలటన్న వినుతెరువనినా
తనుఁగొన చాత్రలు గనుపడు
తనువన నవయవములన్ని తగదొంతియనిన। గుండలిభూత తతిజాగ్రతనిన వినుమట్లు యెఱుకన్న। వివరింతు తత్వాలు। మనసందు గట్టిగ। నుఱువకుమీమాట॥ తగదొంతియనిన॥ 153

తా శిష్యా! పరిపూర్ణమును యెఱుకేకనుగొనును. ఈ యెఱుక

నొక్కొక్కచోట నొక్కొక్కపేరున పిలుతురు. ఈమాటలన్నింటిని నీమనస్సునందుంచుకొని మఱువకుండ నుండుము. బయలు, తైజసపాత్రలు గనబడు తనువు, అవయవములదొంతి, కుండలి, భూతతతి, జాగ్రత, యివియన్నియు మెఱుకయొక్క తత్త్వములు.

క॥ సారసరంటి దుంపయనినను
దరువులు ధనమనిన గినలు ధారుణియనినన్
గిరియన్న రాళ్లగుట్టన
ధరణిన్ ముళ్ళనిన తత్త్వ తతిమెఱుకంచనిన। మెఱుక
సుస్థితి। లెప్పగనిన॥ నెఱుకచేసిన విశ్వ। మెఱుకవంటిదె బయలు
నెఱుకగు రైజెంగితా! నెఱిగితే సరితత్త్వ॥ తతిమెఱుకంచనిన॥ 154

తా. శిష్యా! సారతీగయన్నను, అరటిదుంపయనినను చెట్లయగుచున్నవి. భూమియన్నను, రత్నములన్నను, ధనమే యగుచున్నవి. గిరియన్నను, రాళ్ళగుట్టయన్నను. కొండలేయగుచున్నవి. అట్లే ముళ్ళనినను తత్త్వములన్న మెఱుకయొక్క తత్త్వములేయగుచు. మెఱుకను బాగుగా కలుగొని ఆమెఱుకచేఁగలిగిన యీప్రపంచమంతయు, అబద్ధమని తెలిసికొని, అట్టిలేని మెఱుకను పరిపూర్ణమందు తెలిసికొనుటయే సరియైనపద్ధతి.

క॥ పెనుమాయనుజూడుమ యిదె
జనకునిజఠరంబువలన జననీగర్భం
బునఁజొచ్చి మాఱురూపున
జనియించును నవయవములు జనితమైభువిని। వినఁగనఁదిన
మూర్కొనవచ్చునని॥ దినదినమభివృద్ధి। దీనిచే బయలునును॥ సిగసి
యీమాయల మఱల॥ గదమాయించుముపోసీజనితమై భువిని॥ 155

తా. శిష్యా! ఈపెద్దమాయను జూడుము తండ్రికడుపున రేతస్సురూపమునసుండి తల్లికడుపులో ప్రవేశించి, అవయవములు

గల్గి మాయరూపములతో శిశురూపమును భూమియందీ దేహము పుట్టును. ఇదివినుటకు, చూచుటకు, తినుటకు, నాసనచూచుటకు, అలవాటుపడి దినదినాభివృద్ధి జెందును. దీనిపర్యాయమున పరిపూర్ణ మును తెలిసికొని, యీ పర్యాయములను గదిమి మాయారూపంబైన శరీరమును వదలుము—

క॥ పెట్టియలోపలి గారిడి
చెట్టుపయిన్ గానవచ్చి చెట్టునిచూడన్
గట్టుపయినోచు నది, కను
కట్టునుమీ! దీనివలెనె గనుపించు నెఱుక। అంతలో నెచటం। గనుపించ దెఱుక॥ దిట్టమగాబోధచే। పట్టియెఱుకను, తిరిగి పుట్టకుండగ దాని! పట్టిముంచుము, లేపదే॥ గనిపించు దెఱుక॥ 156

తా. శిష్యా! గారడీవాడు, ఒకానొకవస్తువును పెట్టెలో నుంచును. ఆవస్తువులను పెట్టెతెరచి చూడగా పెట్టెలోలేక చెట్టు మీఁద గనబడును. మరల కొంతసేపటికి యీవస్తువు చెట్టుమీఁద నుండక గట్టుమీఁద నుండును. మరల కొంతసేపటికి ఎక్కడను కనబడ కుండును. ఇది కనుకట్టువిద్యసుమీ! దీనివిధముగనే నెఱుకకూడ ఒకప్పుడు కనుపించియు మఱొకప్పుడు కనబడకయు నుండును. లేనిదె యెఱుక కనబడియు, కనబడకయు నుండును. గురుబోధచే నెఱుకను తెలిసికొని మరల పుట్టకుండునట్లై దానిని నాశనము చేయుము.

క॥ నేననని బ్రహ్మములోపల
లేనిది సంభవమునొంది లీలతనరుఁదా,
మేనుజగములై వెలసెను,
నేనది మృగజలమురీతి నిజముగానదు ము। లోనుల నెఱు। గజ బజవినుము। మానసమున వారి। మాటకామోదించి। దానిబోధను। దగునంచు వినఁజేసితి॥ నిజము గాదనుచు। 157

తా. శిష్యా! నేను నేనని చెప్పునటువంటి, పరిపూర్ణమునందు నా యొక్క పుట్టి తనకుదానే శరీరముగను ప్రపంచముగను పరిణమించెను. నేననెడి "అహంకారము" యెండమావులవలె నిజము కాదని లోకులు నోటికివచ్చినట్లు మాటలాడుమాటలను, నీవువిని మనస్సునందు సరియగునా? కాదా? యని గ్రహించుటకే ఈపరిపూర్ణబోధను నీకు తగునని చెప్పుచున్నాను.

క॥ కలనెడ బాసిన మనుజులు
కలలోపలి పనులుసేయఁ గలవారలె, యా
కలవారుగారు, నాగల
నలెనెంఱుకను గురుకృపచే వదలెఱుకలోన। గలదనిసేయు। నలదెఱుకలోన॥ కలవారంచనినోట। బలుకుట యరయక। పలికిన వారికిఁ। దొలఁగదు పాపము॥ వదలెఱుకలోన॥ 158

తా. శిష్యా! కలగనువారు యాకలయందలి పనులనుచేయుదురుగాని మేలుకొన్న తరువాత యాపనులను జేయలేరు. అటులనే గురుకృపచే నెఱుకను వదలినవారు, మఱల యెఱుకకు జిక్కరు. వీరు పరిపూర్ణజ్ఞానులు, వీరిని కలలోని వారని చెప్పినవారికి పాపము విడవకుండును.

క॥ గుడమే, మధురము, మధురమె,
గుడ, మీగుడ మధురములను గొనకొనితొలుతఁ
బొడమినదే తన సరిగా
బొడమిన దొకటిగను రెండు పోనట్టుగదరా। తను వెఱుకలి। ట్లిగుట్టుగదరా॥ సోదాచిదయులు, ని। ప్పుడె మేనెఱుకలజోలి విడరా వేసిడేరుము। పెదచెప్పవిడకవిను॥ పోనట్టుగదరా॥ 159

తా. శిష్యా! బెల్లమే పంచదార, పంచదారయే బెల్లము. ఈ ... భేదము లేదు. ... రెండు నొకటి మఱియొకటిగాఁ బుట్టి

నవి. రెంటియందును తీపుగలదు. అతీసిపోయినచో యీరెండును పోవును. అట్లే మెఱుకయే శరీరము. శరీరమేమెఱుక, ఈరెంటికిన్ని సంబంధముకలదు. నీవుపరిపూర్ణమును జూచి, మెఱుక శరీరములను విడిచిపెట్టుము. నామాట పెడచెవిని బెట్టక వినుము. అవిరెండును స్థిరమైనవికాదు.

క॥ ఇదియున్నది యిదియున్నది,
యిదియున్నది యనుచు, బయలు నెఱింగి యెఱుకచే
నిదిలేనిది దిదియులేనిది
యిదిలేనిది యనుచు నెఱుక నెఱింగితే సరిరా। అపైనుండే
దె। ట్లుండువినరా॥ ఉదయాస్తమానము। లుడుగక, యిదినీ, నె మ్మది
లోననమ్ము, నా। మాటనిశ్చయ ము॥ ల్లెఱింగితే సరిరా॥ 160

తా. శిష్యా! ఇది యున్నదున్నదని పరిపూర్ణమును తెలిసికొని, అట్లు తెలిసికొన్న మెఱుకను లేదులేదని తెలిసికొనుటయే సరియైనమార్గము. ఆపైననుండు పరిపూర్ణమును నేను నోటజెప్పుటకు సాధ్యముగానందున, నామాట నిజమనినమ్మి రాత్రింబవళ్ళు దృఢమైనమనస్సుతో నీకు నీవే పరిపూర్ణమును గనుగొమ్ము. ఇదియే సరియైనమార్గము.

క॥ ఎఱుఁగననుటయును నెఱుకే
యెఱుఁగుదునని తన్ను బరుల నెఱుఁగుట యెఱుకే
యెఱుక నెఱుంగుదునని తా
నెఱుఁగుచునుండు నదియెఱుకె నిరుపమబుద్ధి! నీవెఱుఁగుట
నిగమపరిసిద్ధి॥ గురుమంత్రమని యెఱు! గునుపముతోడ, నీఁయెఱుక
కుండువేరు! నెఱింగి త్రివ్వితేచాలు! నిరుపమబుద్ధి॥ 161

తా. సాటిలేనిబుద్ధిగలఓశిష్యా! దీనిని నేనెఱుగను. నేనన్నిటికి మెఱుఁగుదును, అనునది యెఱుకయేసుమీ! తన్ను యితరులు తెలి

యునట్టిదియును యెఱుకయే, యెఱుకను నేనెఱుగుదునని చెప్పునది యును యెఱుకయే ఈయెఱుకనే వేదములుగూడ ప్రసిద్ధముగాచెప్పు చున్నవి. గురూపదేశమను గునపముతో నెఱుకయను వృక్షము యొక్క వేరును తెలుసుకొని తెగఘాచుటయే సరియైనమార్గము సుమా

క॥ ఎఱుకే చదువులఁ జేయును
యెఱుకే విను జదువునెఱుక యెఱుకే, తిరమం
చెఱిఁగించును శంకించును
యెఱుకే కొనకేమిలేక నేగునో రన్నా। బయలేచదువ
నెఱుఁగదోయన్నా॥ యెఱుకే యెన్నటికైన। బరిపూర్ణమున్నద।
చెఱిఁగితే లేనని। యెఱిఁగితే నిలువక॥ నేగురోరన్నా 162

తా. శిష్యా! వేదశాస్త్ర పురాణేతి హాసాదిచదువులకు కార ణము యెఱుకయే, వినునదియును, చదువునదియును యెఱుకయే ప్రపంచము నిత్యమని తెలియజేయునది యెఱుకయే. సందేహముఁ జెందునది యెఱుకయే, చివరకీ యెఱుక యేమియునులేక మాయ మగును. పరిపూర్ణమున కేలాటిచదువులును తెలియవు. యెప్పుడో యొకప్పుడీయెఱుక తాను, పరిపూర్ణమున్నదని తెలిసికొని, తాను లేనని గ్రహించి, నిలువక పారిపోవును.

క॥ చూపులలో గలవస్తువు
చూపులఁగను వస్తువులును జూపులు చూడఁ
లేపకు నెఱుకని తెలియును,
చూపులు లేవట్టిబయలు చూచేదింకేది। యెఱుకే లేమ।
చూచేదింకేది॥ దీపమువలె, గను। పాపలలో గలవస్తు। వేపరమాత్మని
జూపు నెఱుకని॥ చూచేదింకేది॥ 163

తా. శిష్యా! గురుతునే నెఱుఁగఁదగిన చూపులుగలదియును

లిపూను॥ గురునిచే పరిపూర్ణ। మరసియూ తెలిసిన। మెఱుక నెన్నటికి
నీ। వెఱుగకు మిదివట్టి॥ దీజోలిమాను॥ 166

తా. శిష్యా! గురుకటాక్షముచేత, ఎచటను నిలువని మెఱు
కను, నిత్యమైన పరిపూర్ణమును తెలిసికొని, సదా మెఱుకను నమ్మి
యున్న వారలమార్గము నీకెందులకు? వారిమార్గమున చేరకుము.
మెఱుక లేనటువంటి పరిపూర్ణ మార్గముసుబట్టుము. గురునిదయచేత
పరిపూర్ణమును తెలిసికొని, యీ తెలిసిన మెఱుకను నీ వెన్నడును
మెఱుంగకుము.

క॥ లేనికల దోచినప్పుడు
లేనివిచిత్రంబులన్ని లేకయె తోచున్
లేనికల మేలు కొన్నను,
లేనివిచిత్రములు తాను లేకపోవునురా। అనుమానము లే
దించువినరా॥ లేనెఱుక యీరీతి। గానె బయలుచుజూడ। దానుదను
త్రయము। పూనెందునిలిచుండ॥ లేకపోవునురా॥ 167

తా. శిష్యా! ముందు లేనిదయిన, కలదోచినప్పుడు లేనివస్తు
వులన్నియు యున్నట్లేకనబడును, ఆకలనుండి మేలుకొనగానే యీ లే
నివస్తువులు, యాకలయును, లేకుండబోవును. ఇందునీకు సందియ
ముండదు. ఆవిధముననే. లేని మెఱుక పరిపూర్ణమును జూచిన వెంటనే
తాను సూలసూక్ష్మ కారణంబులను మూడు శరీరముతో నిలువక
పారిపోవును.

క॥ మరణ సుషుప్తులఁ జెందిన
పురుషుఁడు మేల్కానినవాఁడు భువితదితరుఁడౌ
పురుషుఁడు కలగనువాఁడని
మెఱిగుండము మొదటియతఁడౌ నెఱుఁగవిచెంటిని।
రెండవ పురుషుఁ। డెఱుఁగునీ రెంటిన్। ఇరువురొక్కటిసుమ్మి। తిరిగి

పుట్టుదు రిల! గురునిచే మేల్కొనిన(! దిరిగిపుట్టనేపుట్ట! డెఱుగ(డీ
కెంటికా॥ 178

తా. శిష్యా! మరణప్రాయమైన నిద్రను జెందినవాఁడొకఁడును మేలుకొనియుండినవాఁడొకఁడును. అసు రెండు విధములు. ఈరెండును గానివాఁడు స్వప్నమునందున్న వాఁడని తెలిసికొనుము. వీరిలో మొదటివాఁడు కలమెలకువలను యెఱుఁగఁడు. రెండవవాఁడు కలమెలకువలను రెండుని యెఱుఁగును. ఈయిరువురును యొక్కటేయగుదురు. వీరు తిరిగి పుట్టుటయు చచ్చుటయు గలవారగుదురు. గురుని దయవలన మేలుకొనినవాఁడు దేనిని యెఱుఁగఁడు. యీతనికి చావు పుట్టుకలు లేవు.

క॥ ఎఱుకే యెఱుకకు కొడుకులు
యెఱుకే తలిదండ్రులెఱుక కెఱుకే యితరుల్
యెఱుకే యెఱుకకు మూలము
యెఱుకకు మూలంబు బయలం దెట్లుండువోయి!ఎఱుక లేక
యేమిలేదోయి॥ లేని యుత్తయెఱుక పరి! పూర్ణమునుజూచి! ఎఱుకే
తా లేనని! యెక్కఁగిపోయిరపై, మా॥ ఉట్లుండువోయి॥ 169

తా. శిష్యా! ఎఱుకకు, బిడ్డలు యెఱుకయే, ఎఱుకయే తల్లి దండ్రియితరమైన వారలును యెరుకగును. ఎఱుకయేయెఱుకకు మూలము. అది యట్లుండయెఱుకకు పరిపూర్ణము మూలమని యెట్లుచెప్పవచ్చును? అనగా చెప్పరాదు. యెఱుక లేని యెడల నేమియును లేదు, లేనియెఱుక పరిపూర్ణమునుజూచి తాను వట్టిదాననని తెలిసికొని మాయమగును. అప్డు పూర్ణమును అనఁగా యెఱుక లేనియపుడే ప్రపంచమే యుండదు.

క॥ గురుతుగఁ గలలోపలనే
సరులూరక వచ్చిపోంది, నయమగుసుతులన్

వరకన్నియలను గాంచియు

గురువరుచే మేలుకొనిన గురుతుండదన్నా! ఆపైమాట
నెఱిఁగేదేదన్న॥ ఎఱుకొక్కటుండిన! నేర్పాటులుండును! నెఱుకొక్క
టీగితే! యేర్పాటుచేసెడి॥ గుఱుతుండదన్న॥ 170

తా. శిష్యా! సంసారమను నీకలయందు మానవులు స్త్రీపురు
షులను గుఱుతులుగలిగివచ్చి నొకరితోనొకరుసంభోగించి కొడుకులను
కూతుళ్ళనుగాంచి, గురుకటాక్షముచే మేలుకొనినపిదప స్త్రీపురుషుల
గురుతుండదు. ఆగుఱుతులయొక్కభేదమును తెలిసికొనునది యెఱుక.
ఎఱుకయున్నప్పుడే యీభేదములన్నియు నుండును. ఎఱుకపోయిన
యెడల యీభేదమును జూపుగురుతు లేవియునుండవు.

క॥ నినునను నివునుగాంతువు
నినుననుఁ గలలోనగాంతు నేనొకవేళన్
నినునను నీవును నేనను
గనుగనుఁ గొనగలమెమేలు కొనమీఁదటను! గురుబో
ధిట్లు! వినినమీఁదటను॥ మునుపు గలిగి యెఱుక! మొదటికేనిలువదు!
నినునన్ను నేనిన్ను! నినునీవెరుఁగుట॥ కనిన మీఁదటను॥ 171

తా. శిష్యా! కలయందునీవు నిన్నును, నన్నునుచూడగలవు.
నేను నన్నును, నిన్నును, చూడగలను. మేలుకొనినతరువాత [illegible]న్ను
నేనున్ను నన్నునీవును చూడలేము. అట్లే గురుబోధనందిన [illegible]
మునుపు గలిగినయెఱుక మూలముతో నశించును. అప్పుడు [illegible] నే
నును, నన్ను నీవును, తెలిసికొనిన నేను నీవు అను [illegible]

విశే:—నామరూపములతో గూడిన యీ[illegible]
యునుఁ జూచి కలయనియు. పరిపూర్ణము [illegible]
నియు, గ్రహింపవలెను.

క॥ నిను నీవు నన్ను నేనును
నను నీవును నేను నిన్ను నను నెఱిఁగిన దే
తను నెఱుఁగని దానిని గని.

తనకలిమి ప్రపంచుఁ దెలిసి తా నేగినను। అది మొదలగవలవా। యెవ్వఁ డెఱుఁగుచు॥ ననునీవు నేనిన్ను। వినిపింతు మొఱ్ఱోరు। లనుట కిద్దరికిపుడు। మునుపున్న యెఱుకేది॥ తా నేగినను॥ 172

తా. శిష్యా! నిన్ను నీవెఱుఁగుటయు, నను నేనెఱుఁగుటయు, నన్ను నీవెఱుఁగుటయు, నిన్ను నేనెఱుగుటయు, ఎఱుకవలన నేయని తెలిసికొనుము. ఆయెఱుక తన్ను మెఱుఁగనట్టి పరిపూర్ణమును గాంచిన వెంటనే తన సంపదయంతయు కల్లయని తెలిసికొని తాను పారిపోవును. ఎఱుక పారిపోయిన తరువాత దాని విధాన మెఱుఁగు వారలెవ్వరో యోచింపుము. ఎవ్వఁగా యెవ్వరు నుండరు. మనకు ముందఱనుండిన యెఱుక లేకుండుటచే, నేను, నీవు, అను పరస్పరవ్యవహారముండదు.

క॥ తిమిరారి యందు లేనిదె
తిమిరము తనుదా నవచ్చి తేజోసధిగ్యై
తిమిరారి యుసికి గ్రైకొని
తిమిరము దానిఁబువనట్లు తెలిసికోరాదా। బ్రహ్మలెఱుకలు। తెలసి రూపమైన॥ భ్రమరూపమ్మైనట్టి। బ్రహ్మాండ మెఱుకలు। భ్రమఁజేసి వేసిన। భ్రాంతిపుట్టను మాఱు॥ తెలిసికోరాదా॥ 173

తా. శిష్యా! సూర్యునియందు లేని చీకటి తనకుదానే కలిగి వ్యాపించి సూర్యప్రకాశను జూచి తనకుతానే పారిపోవును. అట్లే పరిపూర్ణమునందు లేనటువంటి తనకుదానే కలిగి, పరిపూర్ణమును గాంచి తనంతతానే తనకుదానే పారిపోవును. ఈయుపమానమును తెలిసికొనుము. సుగుణరూపముచే భ్రమరూపమయిన బ్రహ్మాండ మెఱుకల భ్రమను నిలిపివేసినచో, తిరిగి భ్రాంతిపుట్టదు.

క॥ లేదని లేదని యొందరు
వాదించిన లేకపోదు పరిపూర్ణముతాఁ
బోదని బోదని, నిలిపిన
బోదని యనుకోనీ యెఱుక పోనేపోతుంది। గట్టిగ లేచి। పోనే పోతుంది॥ వాదభేదములేని ఇంటిచే నెఱుకను। పాసుకదలించెను। పద్ధతి నెఱిఁగిన॥ బోనేపోతుంది॥ 174

తా. శిష్యా! పరిపూర్ణమును లేదులేదని యెందరు వాదించినను, అది లేకపోలేదు. ఉండును, ఎఱుకను పోదని పోదని యెంతపట్టు బట్టి నిల్పినను యది పోదని యనుకొనకుము. తప్పకుండ పోవును. కావున వాదభేదములులేని పరిపూర్ణులైన మహాత్ములచే యెఱుక యొక్క మూలమును నశింపఁజేయు పద్ధతిని తెలిసికొనినచో యెఱుక మాయమై పోవును.

క॥ మేనెఱుకల రెంటనునొక
దానిని నెడఁబాసి చేయతరమా పనులన్
మేనికి నెఱుకకు గావున
మేనన నెఱు కెఱుకయనిన మేనని యెఱుఁగు। రెంటిని నీవు। నేనని యెఱుఁగు॥ యెఱిఁగి వీటిలో బయలు। నెఱిఁగి మేనెఱుకల। తిరిగి చూడకుచూడ। గురుపాదములాన॥ మేనని యెఱుఁగు॥ 175

తా. శిష్యా! శరీరమును యెఱుకయు, ఒకదాని నొకటివిడచి యేపనులనైనను చేయజాలవు. కనుక దేహమే యెఱుకనియు, యెఱుకయే దేహమనియు తెలిసికొనుము, ఈరెంటిని "నేను" అను అహంకారముగా తెలిసికొనుము. వీనివెనకనున్న పరిపూర్ణము [illegible] తిరిగి యెఱుకను దేహమును జూడకుము. చూచితివేని నీగురుపాదములే యొట్టుసుమా!

క॥ మఱపు సుషుప్తియు మూర్ఛయు
మరణంబు సమాధియనుచు మానవు లెఱుకన్
దొఱగిన నరుని శరీరము
నెఱిఁగెదరా నరుఁడు మేను నెఱుఁగఁడో యన్న। తనన్నైన
తా। నెఱుఁగఁడో యన్న। యెఱుఁగ కుండినవాఁడు। తిరిగిపుట్టుచు
నుండు। తిరిగి పుట్టఁడు వాఁడి। గురుబోధగల్గిన॥ నెఱుఁగఁడో యన్న॥176

తా. శిష్యా! మఱపు, నిద్ర, మూర్ఛ, మరణము అనునీనాల్గిం
టిని మానవులు సమాధియని చెప్పుదురు. ఎఱుకచే విడువబడిన
నరునిశరీరమును యెవరును నెఱుఁగజాలరు. సమాధియందున్న వాఁ
డును తనశరీరమును యెఱుఁగజాలఁడు. తన్ను తానెఱుఁగజాలఁడు. అట్లు
యెఱుఁగనివాఁడు తిరిగిపుట్టుచు చచ్చుచు నుండును. గురుబోధ
లభించినవాఁడు తిరిగిపుట్టఁడు. [ఇతఁడు పరిపూర్ణము గనుటచే మోక్ష
మునొందును]

క॥ పరిపూర్ణ మెఱుక లివియని
యెఱుఁగని బయలందు లేని యెఱుక తనకుఁదా
ఒరుపెడుచుట గురుశిష్యుల
తెలుగున మాట్లాడి రెంటి తెలిసితాఁజనును। ఆపైమాట।
పలికేపేదికను॥ అరయగలేకనే। నెఱిఁగించిపట్టియూ! గురుబోధ పాత్రు
లు। నెఱుఁగక తెలుపకు॥ తెలిసి తాఁజనుచు॥ 177

తా. శిష్యా! ఇది పరిపూర్ణము, ఇదియెఱుకయని గుర్తుపట్ట
జాలని పరిపూర్ణమందు లేని యెఱుక తనంతటతానే తోఁచి గురుశిష్యుల
విధముగా మాట్లాడి, పరిపూర్ణమును యెఱుకను తెలిసికొని తాను
పోవును, అంతకుపైమాట చెప్పనది లేదు. నీకు సందేహము లేకుండగనే
సుపదేశముఁజేసిన యీగురుబోధను, నీవు పాత్రాపాత్రములు తెలిసి
పాత్రునకు మాత్ర ముపదేశముఁ జేయుము.

క॥ మఱపు సుషుప్తియు మరణము
పరిపూర్ణంబునకుసాటి పఱచి యెఱుకకున్
మఱువమి మెలకువ పుట్టువు,
లిరుదెఱుఁగుల నెఱిఁగియెఱుక నెగరజిమ్మోయి। ఆపైనుండే। దెఱిఁగేదెట్లోయి॥ గురుమంత్రి మిదెసుమ్మి। మఱువక యే ప్రొద్దు। స్మరణ జేసితివేని। తిరిగిపుట్టవు నీవ। లెగర జిమ్మోయి॥ 178

తా. శిష్యా! మఱపు, నిద్ర, మరణము వీనిని పరిపూర్ణముతోఁ బోల్చి, తెలివి, మెలకువ, పుట్టుక, వీనిని యెఱుకతోఁ బోల్చి, యీ రెండువిధములు బాగుగా తెలిసికొని యెఱుకను యెగురఁగొట్టుము యెఱుక నశించిన పిదప ఆపైనుండునది యెఱుఁగుటకు శక్యము కాదు. ఇదే గురుమంత్రముసుమా! దీనిని మరచిపోక యెల్లప్పుడును స్మరింపు చుంటివేని నీవు తిరిగి జన్మించవు.

క॥ క్షితిలోననరుఁడు, పక్వా
న్నతతిని వెలిగ్రక్కి మరల నాకునె, యతిసం
స్కృతివిడిచి తిరిగి పూనునె,
వితరణ శాలిచ్చినట్టి విత్తముఁడుగునా। సత్యశాలి। సత్యముఁడుగునా॥ ప్రీతిలేనిగురుబోధ। స్థితిఁజెంది, యెఱుకన్। గతి సంగ్రహించఁడు। కృతకృత్యుఁడిచ్చిన॥ విత్తముఁడుగునా॥ 179

తా. శిష్యా! మానవుఁడు షడ్రసోపేతాన్నమును వమనము చేసి, ఆక్రక్కిన దానిని మరల గ్రహింపఁడు. యతిసంస్కారము విడిచి మరల పూనఁడు. దాతయైనవాఁడు తాను దానముగానిచ్చిన ధనమును మరల తీసికొనఁడు. సత్యవంతుఁడు సత్యమును తప్పఁడు. అట్లే గొప్పదయిన యీగురుబోధను గ్రహించి యెఱుకను విడచిన కృతకృత్యుఁడు మరల యెఱుకను గ్రహింపఁడు.

క॥ మఱుపనఁ దొలిమేనులు మూ
డెఱుకన నాలవ శరీర మీ రెండొకటే
పరిపూర్ణమందలి దీయని
యెఱుకను గురువాక్కుచేత నెగర జిమ్మినమా । పోవును లేని। యెఱుక నెఱిగినమా॥ఎఱిఁగేదే లేకుండ। యేమోయావలిజాడ। నెఱిఁగే వారెవరింక । నింతే చాలెఱుగను॥ నెగరజిమ్మినమా॥ 180

తా. శిష్యా! మఱుపనఁగా ఆది దేహములుమూడు. ఎఱుక యనిన నాలుగవదేహము (అనగా 1 స్థూల 2 సూక్ష్మ 3 కారణ దేహములు వీటినే మఱపందురు. 4 మహాకారణ దేహము దీనినే యెఱుకందురు) ఈ యెఱుక మఱపులు రెండును ఒకటేయని తెలిసి కొనుము. ఈనాల్గింటిని మించినదే పరిపూర్ణము. గురునిదయచేత పరిపూర్ణమును తెలిసికొని, యెఱుకను పారదోలినచో లేని యెఱుక పోవును. పిదప యెఱుగు వారెవ్వరు నుండరు. తరువాత యెఱుగు వారెవ్వరు నుండక పోవుటచే చాలును.

క॥ నానావిధావ యవములు
నానావిధ నామరూప నటనలు మాయల్
నానావిధముల యూహాలు
నేనను మెఱుకందునిన్ని నిబిడమైయుండు। యములనుగని లే। నిలుపలేను॥ నేను మేనులు రెండు। లేనే లేకుండిన। మేను లేదది లే। నేనెలిచే పెల్లన్న॥ నిబిడమైయుండు॥ 181

తా. శిష్యా! నేను అను అహంకార రూపమైన యెఱుక యందు, అనేకవిధములైన యవయవములు, నానావిధనామరూప క్రియలు, మాయలు, వివిధములైన యూహాలు నిండియుండును. ఈ మెఱుక పరిపూర్ణమును గాంచినచో నిలువదు. యెఱుక పోనిచో దేహముండదు. దేహములేని "నేను" అనునది నశించును. (అనగా

యొఱుకతో శరీరాత్మలు కూడా నశించును.)

క॥ జగము వలన సంకల్పము
జగమా సంకల్పమునను జనియించును, వే
రగుపడదు జన్మమందిర
మగుపడదెవబాసినిల్వ వారెండెన్నటికి! బయలునుగనిన।
నివి రెండెన్నటికీ॥ ఇంక దలంచఁబోకుము । యివిబుట్టుటుళ్ళక్కి । న్నృగ
తృష్ణయగుపడ। మిథ్యం చెఱిగిన మాడ్కి। నా రెండెన్నటికి। 182

తా. శిష్యా! జగత్తువలన సంకల్పమును సంకల్పము వలన జగత్తును పుట్టును. ఈ రెంటికిని పుట్టుటకు కారణమైనది మరియొకటి కనబడదు. ఈ రెండును ఒకదాని కొకటి కారణముగా నున్నవి. ఇవి యొకదానినొకటి విడిచిపెట్టి యుండజాలవు. ఈ రెండును పరిపూర్ణ మును జూచి నశించును. ఈ రెండును మఱల బుట్టుట యబద్ధము. ఎండమావులను అబద్ధమని నీ వెట్లు తెలిసికొంటివో; అట్లే జగత్తును సంకల్పమును అబద్ధమని తెలిసికొని, ఇంక మీఁదట వాటిసితలం పకుము.

క॥ పరిపూర్ణమనెడు పలుకే
యొఱుకను నల్పాక్షరముల నెచ్చటగనినఁ
దిరమైయున్నది గనుఁగొన
నెఱుకను నల్పాక్షరముల సికగట్టిపెట్టు॥ ఎవరికి తెలియు।
దిదిమూలగుట్టు॥ గురుమూర్తికరుణచే। నెఱిఁగి తెలిసితి వేని। బరిపూర్ణ
బోధను। పరులు తెలిపినబోధ। సికగట్టిపెట్టు। 183

తా. శిష్యా! పరిపూర్ణమనెడిమాట శబ్దముగాదు. దానిసిట్టి దని చెప్పుటకు వీలులేదు. యొఱుక యనునది తక్కువ యక్షరములచే యెచ్చట జూచినను స్థిరముగా గనబడుచున్నది. అనగా మూఁడు అక్షరములతో ప్రతివాని నోటియందును అనుచుందురు. అట్టియొఱుక

యును అల్పాక్షరములను గట్టిపెట్టుము. దీని మూలరహస్య మెవ్వరి
కిని తెలియదు. నీవీరహస్యమును గురువరుని కరుణచే నెఱిఁగి
పరిపూర్ణబోధను గ్రహించి యితరులు నీకుచెప్పిన బోధను వదలుము.

క॥ చూపించి చూపరానిది
  చూపించితి దానినుండ జూచితివి గదా
  చూపించగఁ జూచెనిది దీ
  న్నే(ప్రొద్దిఁక దలచబోకు మిదెగురుబోధ। నిన్నంటను।
యితరప్రబోధ। నాపాపనాకూన। నాచిన్ననాయన। నాపెన్నిధానము।
నారత్నములకొండ॥ యిదె గురుబోధ॥ 184

తా. శిష్యా! నాబిడ్డా! నాకూనా! నారత్నమా! నాపెన్నిధానమా! చూపించియిట్టిదని చెప్పుటకు వీలుగానిదైన పరిపూర్ణమును నీకు తెలిపితిని. పరిపూర్ణముండుటయు నీవు తెలిసికొంటివిగదా నేనుచూపించగా నీవుచూచినదైన యెఱుకను యిఁక దలఁచబోకుము ఇది మే అచలబోధ దీనిని గ్రహించితివేని నీకెట్టిబోధయును రుచింపదు.

క॥ నామము రూపము నటన
  స్తోమము బయులందు లేదు చూడుమునీవా
  నామము రూపము నటన
  స్తోమము యెఱుకయందుగలవు చూడుమీనిజము। బయ
టలుకల। జూచిచూడరుము॥ వేవరాంరు నేనెంత। విన(జెప్పినగాని॥
సమార్గమాతెప్ప। యిక లేదు రెండనది॥ చూడుమీనిజము॥ 185

తా. శిష్యా! పేరు, రూపు, కార్యములనెడి వృత్తిత్రయము పూర్ణమునందు లేదు. నిన్ను వాసిని గనుగొమ్ము. ఈనామరూప క్రియలనెడి వృత్తిత్రయము యెఱుకయందుగలదు. బాగుగాచూచి తెలిసికొనుము పరిపూర్ణమును యెఱుకను కనుగొని. యెఱుకను

త్యజింపుము. నీకు నేనెన్ని మారులెంత జెప్పినను ఈమార్గమొక్కటే దప్ప యింక రెండవది లేదు.

క॥ గురుఁడు గురుబోధ శిష్యుని
కెఱిఁగించెడు వేళ శిష్యు. డెఱిఁగెడు వేళన్
యిరువురు వైశ్వానరక
ర్పూరములవలె వెలిగియవల పొడచూపరోయి! అట్లనె నీవి! క్కడ దెలియుమోయి॥ పరిపూర్ణమెఱుకల! యెఱిఁగి యీవిదట! ఎఱుకను విడచుటే! గురుబోధంచెఱుఁగుము॥ పొడచూపరోయి! 186

తా. శిష్యా! గురువర్యుఁడు శిష్యునకుపదేశించు వేళయందును శిష్యుఁడా గురుబోధ తెలిసికొను కాలమందును గురుశిష్యులిద్దరును, అగ్నికర్పూరములవలెఁ బ్రకాశించి తరువాతఁగనబడరు. [అనఁగా వారిరువురకును భేదభావమగుపడదు] అట్లే యుచటమానుము. పరిపూర్ణమును యెఱుకను యెఱుకచే తెలిసికొని, ఆపిమ్మట యెఱుకను వదలుటయే గురుబోధయని తెలిసికొనుము.

క॥ సతికౌఁగిట తత్పతి, త
త్పతికౌఁగిట సతియుఁజేరి పవళించికడున్
రతిఁజెంది మేలుకని, సు
స్థితులయి, యొకరొకరుపడిన చేష్టదెల్పుదురా! సిగ్గై లియా! చేష్టదెల్పుదురా॥ ప్రతిలేనిగురుబోధ స్థితిజెందియున్న, సం॥ తతి తిరిగిలేనెఱుక! గతియిట్టిదపరాని॥ చేష్టదెల్పుదురా॥ 187

తా. శిష్యా! భార్యకౌఁగిట భర్తను, భర్తకౌఁగిట భార్యయును, జేరి పవళించి రతిక్రీడలయందు పొద్దుపుచ్చి, అవల మేలుకొనిసుస్థితులయి తాముకామోద్రేకంబుననొనరించిన క్రీడావిశేషములు వారొకరితోనొకరు సిగ్గువిడిచి చెప్పుకొందురా? చెప్పుకొనరు. అటులనే గురుశిష్యులు సాటిలేని యీపరిపూర్ణబోధను తెలిసికొని, యెఱుకలేనిదని

వదలినపిదప యెఱుకయందు తాము పడినపాట్లసంగతి చెప్పుకొనరు.

క॥ రానిది పోనిది బయలని
లేనిదియెఱుకనుచు, నీకు లెస్సగదృఢమౌ
దాకను నీవీమాత్రము
మానక జపియించుచుండు మాబుద్ధిశాలీ। లేనిదె లేను। మఱువకజాలీ॥ లేనిదె లేదని పూనినిశ్చయమైతే। తానొక్కటుండును। గానియట్లనువినుః మాబుద్ధిశాలి॥ 188

తా. శిష్యా! జననమరణములు లేనిది. పరిపూర్ణమనియును, నిజముగానట్టిది యెఱుకయనియును, నీకు బాగుగా నమ్మకము గల్గువరకును నీవీమంత్రమును వదలక జపించుచుండుము. ఓ బుద్ధిశాలీ! లేని యెఱుక లేదుగావున యీవిషయమును మఱువకుము. లేనియెఱుక లేదని బాగుగానమ్మకమైనచో శాశ్వతముగానుండునది యొక్కటుండును. అదియే పరిపూర్ణము.

క॥ ఉన్నది పరిపూర్ణము, లే
నెన్నటికిని యెఱుకయనుచు నిదిదృఢపఱదా
కెన్నము నేబోధించిన
తిన్నని యీబోధశిష్యతిలకమఱువకుమీ। సుజనులబ్రోవం। బలుకనేమఱువకుమీ॥ నిన్ను కుమతులువచ్చి। నీలోతడిగిన, వారి। కెన్ని విధములని। నెఱింగింపకిది శిష్య॥ తిలక మఱువకుమీ॥ 189

తా. శిష్యా! శిష్యులలో తిలకమువంటి వాడా ఉండునదే పరిపూర్ణము. ఎన్నటికిని లేనిదే యెఱుకయని నీకు నమ్మకము గోచునంతను యీపరిపూర్ణబోధను ధ్యానింపుము. నేనుబోధించినదానిని మఱవకుము. మంచివారికొఱకుట దీనిని యెఱింగించుటకు భయపడకుము. వారికిబోధించుము. దుర్మార్గులు నీదగ్గఱకువచ్చి నీలోతడిగినచో, వారలకేవిధముగానైనను దీనిరహస్యమును నీవు చెప్పకుము.

ను వదలిన శిష్యుఁడు నీప్రపంచముపై విరక్తుఁడుగా నుండును.

క॥ ఎఱుకను విడనాడిన యా
పురుషుని స్థితియెట్టిదనిన పొందుగవినుమిా
సరిపడు సరిపడ దనకను,

సరిగా వర్తించుచుండు సమరసబుద్ధిన్ ॥ కార్యములందు సహజప్రబుద్ధిన్॥ పరిపరివిధములు। బరువులు పెట్టను। మరి వైరాగ్యము చేత। మానుకొని యుండు॥ సమరసబుద్ధిన్ ॥ 194

తా. శిష్యా! ఎఱుకను వదలిన పురుషునిస్థితి యెట్టిదనిన చెప్పెదను జాగ్రతగావినుము. అతఁడు ఇదిఒప్పు, అదితప్పు అనిచెప్పక న్యాయమార్గము ప్రవర్తించుచు మంచిబుద్ధితో నుండును. సర్వకార్యములందును స్వభావసిద్ధమైన బుద్ధితో మెలగుచు, నడుచుకొనును. అతడు దేనినైనను యాశించి పరితపించడు. ఒకదానిని యక్కర లేదని వైరాగ్యముపూనడు. అతనికి వైరాగ్యముగాని కోరికగాని సమముగానేయుండును.

క॥ కలమేలు కొన్నపురుషుఁడు
కలలోపలి బాములెఱుఁగ గలిగుండక రో
తలబోయు లేరు గురుకృప

దెలిపొందిన వారికింక తిప్పలున్నవా। తెలుపరకొక్క గొప్పలున్నావా॥ తలిదండ్రి దొరతాత । కులదైవ మాప్తులు। కల బాంధవులు, దేశ। కులసినమ్మి తెలుంక। తిప్పలున్నావా॥ 195

తా. శిష్యా! పురుషుఁడు కలలోన భవించిన కష్టములు మేలుకొనిన తరువాత కనబడవు. అట్లే గురునికృపచే జ్ఞానముపొందిన వారికి యెటువంటి కష్టములైనను తలపునకురావు. వారికి సంకటము లుండవు. సుఃదుఃఖములు హెచ్చు గొప్పలు సమానముగనే యుండును. గురువే, తల్లి, తండ్రి, రాజు తాత కులదైవము, మిత్రుడు, తమ్ముం

గల చుట్టములు అని యెంచు వారికి యెటువంటి కష్టములును గలుగవు.

క॥ ఈరీతిస్థితి గలిగిన
నేరుపుశాలితరజనుల నిందాస్తుతులన్
దా రేగి జేయఁడెన్నఁడు

వారలుమఱిచేసి రేని వలదని యనఁడు। చెవియొగ్గి కావలె
నని వినఁడు। వారుమీవారు, మా। వారువీరనుకొంచు। సాక్ష
వీరితో। పోరాడివారిని॥ వలదనియనడు॥ 196

తా. శిష్యా! పైరీతి స్థితిగలిగిన నేర్పరి యితరుల దూషిం
పడు, భూషింపడు, యితరులను తన్ను దూషించినను భూషించినను
తానువలదనియనడు. వారిదూషణ భూషణములను కోరి [illegible]
వినడు. వారుమీవారు వీరుమావారు అని వాదించుచు పోరాడి
వారిని వారింపడు.

క॥ ధ్వని మొదలగు తన్మాత్రలు
గనుఁగొనఁగా లేశమైనఁ గాన్పించని, చో
టును బట్టబయలుగాఁగని

ధ్వని మొదలగు తన్మాత్రలున్న దానిని నెఱుఁగకను [illegible]
యూరేట్ల। చేసి నెఱుఁగకను॥ ఉనికి గలిగినయట్టి పురుషుని సన్నుతి
జేయు। జనులకు శక్యము। చనరాదు, వినరాదు। దాని నెఱుఁగకను 197

తా. శిష్యా: ధ్వనిమొదలగు తన్మాత్రలు కొంచెమైనను లేని
పరిపూర్ణమగునట్టి పంచతన్మాత్రలుగలిగినదే యెఱుకయని తెలిసి
కొని యెఱుకను నమ్మక, ఈ రెండింటిలో దేనిని జూడకయున్న
మహాత్ముని స్తుతి చేయుటకు మానవులకు శక్యము కాదు.

వి శే:— పంచతన్మాత్రలు 1 శబ్దము 2 స్పర్శము 3 రూపము
4 రసము 5 గంధము.

క॥ నామదిగిలెస్సగ వినుమీ
సామాన్యంబనుచుఁ జూడఁ జనదీబోధన్
ప్రేమాతిశయమునం గని
వేమాదిది గురుసనోట వినవలెనుమీ। నిత్యముచదువు కొనవలెనుమీ॥ నామరూపక్రియ। నటనలు గలిగి, న। దేవస్తువో దాని। నెటుపిల్వనీయకు॥ వినవలెనుమీ 198

తా. శిష్యా! నాయభిప్రాయమును బాగుగావినుము. ఈబోధ నుసామాన్యమైనదిగా చూడనగదు. దీనినియనేకసారులు గురుముఖ మున యత్యాదరముతో వినవలయునుసుమీ! ప్రతిదినమును యీయుచలబోధను బోధించే పుస్తకములనుచదువుకొనవలెనుసుమా నామరూపక్రియాసహితమైన యెఱుకను యెచ్చటను నిలువనీయక పారదోలుము.

క॥ నే మొదట నిన్ను గనుఁగొని
యేముక్కలు నీదుచెవిలో నిముడించితినో
యాముక్కల మూడింటిని
నేమాత్రము మఱువకుండ నీబోధనస్తి। అందుకె యింతి। గాబోధజేస్తి॥ ప్రేమతోఁ జదువుము। దేమార కెప్పుడు। కామితార్థము లిచ్చు। నీమముతో నుత॥ నీబోధనస్తి॥ 199

తా. శిష్యా! మొదటనేను నిన్ను చూచినప్పుడే యేమాటలు నీమనస్సుసస్థిరముగానుండునట్లు నీచెవిలో చెప్పితినో; ఆమాటలమూడిం టిని మఱువకుండ నుండుటకే నేనింతవరకు నిను బోధించితిని. నీవు దీనిని మరువక యెల్లప్పుడు ప్రేమతో చదువుచుండుము. నీవీ నియ మముతోనున్నచో నీకోరికలు సిద్ధింపఁజేయును.

వి శే:—మొదటచెప్పిన మూడుమాటలు. 1 పరిపూర్ణము నిత్యమైనది 2 ఎఱుక అనిత్యమైనది 3 ఎఱుకను విడువుము.

క॥ అన్నము దిన్నను నాకలి
తిన్నగనీరంబుఁ ద్రావ దృష్ణయు, రోగం
బెన్నగ నౌషధసేవను
జన్నక్రియ యెఱుకనిల్వ జాలదోయన్నా।

చెవులతోవిన్నా॥ కన్నులతోఁజూచి। కడముట్టఁజదివిన। ...
నీయెదుట। నిలుచుండి కనుఁగొన॥ జాలదోయన్నా॥

తా. శిష్యా! అన్నము తినినచో యాకలియు, నీరు త్రాగిన దాహమును. ఔషధము సేవించిన రోగమును, ఎట్లుపోవునో అట్లు యీబోధను నీచెవులతోవిన్నచో యెఱుకయును పోవును. ... కమును కన్నులతో చూచి సాంగముగాఁ జదివినచో; యెఱుక ... జేరియెదుటనిలువబడిచూడజాలదుసుమా.

క॥ జనన మరణప్రవాహము
లణచును నీబోధపట్టుఁడని, సాధువులి
చ్చిన నొల్లకుండువారలు
జననపుఁడాబోధమీఁద జనియించుపేర్మి।

జనచేష్టలేమ॥ యని త్రోచినీకునునే। వినఁజెప్పవలసె, ...
నువల్ల। ననకుపొంకదునుళ్ళి॥ జనియించుపేర్మి॥

తా. శిష్యా! "ఈయచలబోధ జననమరణములను ... ట్టును. దీనిని మీరు గ్రహింపుడని" మహాత్ములు యుపదేశించి నచో కొందరు గ్రహింపనొల్లరు. ఆమహాత్ములు వెళ్ళిపోయినత యీబోధమీఁదపేర్మిగల్గి నాతనిని వెదకుదురు. "ఇదిమానవ ... వముసుమీ! యనినాకుత్రోచినీకు చెప్పితిని. నీవీబోధను ... కుము తరువాత కావలెనన్నచో మఱిదొరకదు.

క॥ మఱుపుకు దన్మాత్రలుగల
వెఱుకకు దాన్మాత్రలున్న వీరెండొకటే

పరిపూర్ణమునకు లేవని

పరిపూర్ణంబెఱుక గాదు పరికించవోయి॥ వెదకినదీని। సాటి లేదోయి॥ పరిపూర్ణమెఱుకల।పరిశోధించి గ్రంథము। రచియించినీకిస్తి। మఱువక పరిపూర్ణము॥ మఱుపుగాదోయి। 202

తా. శిష్యా! మఱుపునకు శబ్దస్పర్శాది పంచతన్మాత్రలు గలవు. ఆ. తన్మాత్రలు యెఱుకకును గలవు. ఈరెండు నొక్కటేయని తెలిసికొనుము. పరిపూర్ణమునకు తన్మాత్రలు లేవు. కావున పరిపూర్ణ మును, యెఱుకయును యొకటిగాదు. నీవు బాగుగా నాలోచించుము. యెంత వెదకినను పరిపూర్ణమునను సాటిలేదు. నేను పరిపూర్ణమును యెఱుకను శోధించి యీగ్రంథము వ్రాసి నీకిచ్చితిని. నీవు దీనిని మఱువకుండ చదువుము. పరిపూర్ణము మఱుపు గాదని తెలిసికొనుము.

క॥ అందముగా సద్గ్రంథము
చందము వినిపింతుదాని జదివిన వినినన్
ముందుగ బయలెఱుకై, యే
సందున లేనెఱుక లేక జనవలెనుమ్మి। మఱియిదెవినిని। చదు వుమునమ్మి॥ యెందుకు నీకింక। యితరశాస్త్రములు, జో। లాదుగుర్తె ఱింగి। పోదదిగాన దీయెఱుక। జనవలెనుమ్మి॥ 203

తా, శిష్యా! బాగుగా మంచిగ్రంథమువలె నీవిని వినిపింతును ముందుగనే పరిపూర్ణము కనబడి యెక్కడను లేని యెఱుకపారిపోవల యునునుమా! నీవీగ్రంథమునునమ్మి, విని చదువుము. నీకితరశాస్త్ర ములతోలెందుకు? వాటిని నమ్మినచో యీయెఱుకపోజాలదు కావున యీగ్రంథమునే చదువుము.

క॥ చక్కెర యొక్కని రోగులు
చక్కెర మాధుర్య మెఱుంగ జాల, రటువలెన్,
మక్కువతో, వినివిడువక,

చక్కగ గ్రంథార్థమెఱుఁగ జాలరాజనులు! కావున నీవు! చాలించిపనులు॥ చొక్క మీగ్రంథము! చూడుము! కొన వెళ్ళ!దిక్కడి తోజన్మ! మెత్తవుసరి తెలియు॥ జాలరాజనులు! 204

తా. శిష్యా! చక్కెరను తిననిరోగులు చక్కెరయొక్క మాధుర్యమును తెలిసికొనలేరు. అట్లే; ఈగ్రంథము శ్రద్ధగావినని యెడల యీగ్రంథసారస్యమును లోకులెఱుగజాలరు. కావున నీవిత రపనులన్నియువదలి శ్రద్ధగా నీగ్రంథమును మొదటినుండి కడవఱకును చదువుకొనుము. అట్లు చదివినచో యీజన్మతోనసరి, నీవిక జన్మమెత్తవు.

క॥ గూఢార్థమెఱిఁగినతఁడా
రూఢుఁడైనతఁడు గ్రంథ రుచిఁగొనరుభువిన్
గాఢతరాజ్ఞానంబున

మూఢుండైయున్నవాఁడు మొదటనేవినఁడు! సుజనులజూడ! ముదమొప్పగనఁడు॥ వాఁడు వీఁడనరాని! వాఁడేగ్రంథమువిను! వాఁడు నిశ్చయమిట్టి! వార్త లెఱుఁగనివాఁడు॥ మొదటనేవినఁడు॥ 205

తా. శిష్యా! రహస్యార్థముఁ దెలిసినవాఁడును, ఆరూఢుండైన వాఁడును యీగ్రంథముచందలి సారస్యమును గ్రహింపజాలరు. ఏమియు తెలియని మూఢునకు యీగ్రంథమును మొదటనేవినఁడు, మహాత్ములగొప్పతనమును చూడజాలఁడు వాఁడు వీఁడు అనిభేదము లేక యుండెడి పరిపూర్ణుఁడే యీగ్రంథమును వినుట కధికారియగును. నిజముగా యీరహస్యమెఱుగని వాఁడేగ్రంథమును మొదటనేవినఁడు.

విశే:— గూఢార్థ మెఱిఁగినవాఁడు=సాంఖ్యాది మతస్థుఁడు, ఆరూఢుండైనవాఁడు-యోగము నభ్యసించువాఁడు, వీరిరువురును యితర మతములనన్నియు యుందురు. పరిపూర్ణుఁడు=పరిపూర్ణమును తెలిసికొన్నవాఁడు, అధికారి=తగినవాఁడు—

క॥ తాబేటి తలపుచేతను
దాబేలై యిలక్షుధార్తి దనరుట దెలియన్
తాబేటి గర్భమందును
దాబేలై పుట్టకున్న దరమె యితరులకు। సద్గురుబోధ। ట్లోక
యనితరులకు॥ నేబోధ లెఱుఁగని। యీబోధగలవారి। చేబోధపడయక।
చేకొనఁదలఁచితె॥ తరమె యితరులకు॥ 206

తా. శిష్యా! మనుజుఁడు తాబేటియొక్క తలంపుచేత (అనఁగాకుత్సితముగా) ప్రవర్తించిన క్షుద్బాధాది బాధలందు చిక్కి కష్టపడునేగాని. తాను తాబేటిగర్భమునందు పుట్టకుండ తాబేలు కాఁజాలఁడు అట్లే సద్గురుబోధకోరినవారు తాము పరిపూర్ణులచేత తెలిసికొనవలెనేగాని, యితరబోధలకు నాశ్రయించిన కష్టములే గల్గునుగాని, పరిపూర్ణులు కానేరరు.

క॥ ఈఁతేయపేక్షను మనుజులు
నూతిదరిం జేరి నిలిచి నోటగొణఁగినట్లు
యీఁతేల వచ్చువారికిఁ
జేతులతో నీళ్ళమీఁద జేరియీఁదకను। మును నేర్చిన।
వాఁగీదించకను॥ ఈతీరుగనె దేశి। కేంద్రుఁడు పెల్పక। చాతుర్యమున
బోధ। సాధింపనయ్యేన॥ చేరియీఁదకను॥ 207

తా. శిష్యా! ఈతనేర్చుకొన నభిలాషగల మానవులు బావిదొడ్డకు వెళ్ళి నిలచి నాకు యీతరావలయునని నోటితో గొణగుకొన్నంత మాత్రమున యీఁతరాదు. ముందు యీఁతనేర్చినవారు సహాయముచేసి యీఁదించిన పిమ్మట తాము నీళ్ళమీఁద చేతులతో గొట్టి యీఁదిననేగాని యీఁతరాజాలదు అటులనే యీఁయచలబోధచాతుర్యముతో నాకుపట్టుపడవలయునని కోరిన మాత్రమున పట్టుపడదు.

సద్గురువర్యునకుపదేశము చేసిననేగాని పట్టుపడదు. కావున గురువు నాశ్రయింపవలయును.

క॥ ప్రవిమల చిత్తుఁడు శిష్యుఁడు
సవినయముగ దేశికునకు శరణాగతుఁడై
త్రివిధప్రసాదములుగాని

భవనాశస్థితులులేని పద్ధతివినినన్। తిరిగిరాని। పద్ధతిగని నన్॥ భువిలో వానిసాటి। బోల్పనెవ్వరులేరు। అవిరళభక్తియు। వాని సనొందునీ॥ పద్ధతివినినన్॥ 208

తా. శిష్యా! నిర్మలమైన మనస్సుగల శిష్యుడు వినయముతో గురువర్యుని శరణుఁజొచ్చి మూడువిధములయిన గురుప్రసాదముల నొంది, సృష్టిస్థితిలయములులేనిదియు తిరిగిజన్మము లేకుండఁజేయున దియునైన యీయచలబోధను వినినను చూచినను యీభువిలో వానితో సమానులెవ్వరు యుండరు. సాటిలేని భక్తి వానిని పొందును.

విశే:—త్రివిధప్రసాదములు=త్రివిధదీక్షలు 1. దృగ్దీక్ష (చేప గ్రుడ్లుబెట్టి తిరిగి చూచినంతనే పిల్లలగును. అట్లే యుపదేశకాలమున గురువు శిష్యుని యపరోక్ష సాక్షాత్కార బ్రహ్మభావము కలవాఁడ గునా? యని వీక్షించుట) 2 స్పర్శదీక్ష (పక్షులు గ్రుడ్లుబెట్టి రెక్కల చేనాసని కాపాడుచుండిన యవి పిల్లలగును. అట్లే గురువు తన్నాశ్ర యించిన శిష్యుని శరీరమును హస్తముచేనిముడుట) 3 వాగ్దీక్ష తున్మెద మంటిలోనుండి పురుగును తీసుకొనిపోయి దానినొక చోబెట్టి వానిచెవిలో కూసి కూసి తనరూపముగా దానిని చేసికొనును. అట్లేం గురుబోధచేసి శిష్యుని దనవలెఁ జేసికొనుట. —

క॥ ఉపనయనముగానిదె తా

నుపనయనము మీఁదిచదువు నూహానెఱిఁగినన్

విపరీతమగును దానను,

చపలుఁడు బ్రాహ్మణుఁడుగాఁడు చర్చించిచూడ। శూద్రుఁ
డువాఁడు। చర్చించిచూడ॥ ఉపముచే బోధట్టు। లూహించని యట్టి।
కపటచిత్తుఁడుసాధు। గణముతో సమమౌని। చర్చించిచూడ॥ 209

తా. శిష్యా! ఉపనయనము కానిదే, యుపనయనమైన
తరువాత చదువ వలసిన వేదాదివిద్యలను తానభ్యసించెనేని విపరీత
మగును. ఆచపలుఁడు బ్రాహ్మణుఁడుకాడు. ఆలోచింపఁగా నతడు
శూద్రుఁడేయగును. ఆవిధముననే గురువునొద్ద సంస్కారము నొందక
యచలబోధను గ్రహించిన కపటచిత్తుఁడు సాధుకూటమిలో చేరఁడు.
ఆతఁడు దూరుడేయగును—

వి శే:—ఉపనయన మనగా బ్రహ్మజ్ఞానమును తెలియునట్టి
కంటిని తెరచుట ఉపనయనమందు గురూపదేశము నొందిననే గాని
యెవ్వరును బ్రహ్మజ్ఞానమున కర్హులు కాజాలరు.

క॥ మంత్రముచే పంతెట్లగు
తంత్రము లేకున్న గాదుతంత్రము చేతన్
మంత్రము లేకను వడిగల

మంత్రము తంత్రము రెండు। మఱిగూడుకొని కార్యము
లన్ని। జరిగించుపూని॥మంత్రతంత్రములలో। మర్మము గురుఁడెఱుఁగు।
మంత్ర తంత్రములలో। మర్మము గురునిచే॥ మఱిదెలుసుకొని॥ 210

తా. శిష్యా! తంత్రము లేకుండ, మంత్రమొక దానిచేతనే కార్య
ములు నెఱవేఱవు. మంత్రము లేకుండ తంత్రమొక దానిచేతనే కార్యములు
నెఱవేఱవు. ఈమంత్రతంత్రములు వేర్వేఱుగా నేమియు చేయనేరవు
సరియైన మంత్రతంత్రములు రెండును కూడికొనిన సకల కార్యములను జరి
పించుచున్నవి. ఈ రెంటియొక్క మర్మమును గురువు తెలిసికొనును. కావున
నీవు గురువునాశ్రయించి యీమంత్రతంత్రరహస్యమును తెలిసికొనుము

క॥ సంకల్పాదిక గుణములు
సంకులమీ యెఱుకయందు సమకూడుండున్
సంకల్పాదిక గుణముల
సంకులమని యెదను జూడ జాడలేదన్నా। యీరెండును।
వేఱుగావన్నా॥ కొంకక నీరెంటి॥ గూర్చి గ్రంథముజేస్తి సంకోచింప
క చదువు। శంకపుట్టదింక॥ జాడలేదన్నా॥ 211

తా. శిష్యా! ఈయెఱుకయందు, సంకల్పాది గుణముల యొక్క గుంపు కూడియుండును. ఈసంకల్పాది గుణసంకులమును మనస్సున జూడగోరినచో జాడ తెలియదు. ఈరెండును వేఱుగాదుసుమా! ఈరెంటిని యొకటిగాజేర్చి యీగ్రంథమును వ్రా[illegible] సంకోచింపక నీవు దీనిని చదివితివేని సందియ ముండదు.

క॥ హాటమున కుటిలాత్ముని జం
పుటకై, భటకోటి కాజ్ఞ భూపతియిడినన్
భటులటు వలెఁ జేసెడిచోఁ
పటుకుటిలుఁడు పడినపాట్లు పాటించికనునా। అట్లనెగురుని।
నోటదావినినా॥ యిటువంటిబోధను। యెటువంటి నరుఁడైన । అటు
వెనకటితనచేష్ట। లెటువంటివోదాని॥ పాటించి కనునా॥ 212

తా. శిష్యా! రాజు కోపముతో నొక దుర్మార్గుని యురిదీయుటకై భటులకు నాజ్ఞయిచ్చినచో భటులు, ఆదుర్మార్గుని యురిదీయ బోవునపుడు, ఆదుర్మార్గుడు తాను ముందుచేసిన తప్పుదలపోసి విచారింపడు. అట్లే గురుముఖంబున యీబోధ తెలిసికొని, యెఱుకను విడచిన మానవుఁడు. తానుముందెఱుక యందు గావించిన దుష్టచేష్టలు [illegible] పగవఁడు.

క॥ సకల జనుల సమ్మతిగా
నొకఁడైనను సకునజాలవుర్వీస్థలిపై

మకరాంక జనని జనకా

ద్యకలంకులలోన, నీవవన నేమగణనా। బోధందితర! జను లేమి గణనా॥ వికలమానసుండవై। వెతజెందబోకు, నీవకుటిలభక్తుండ। వనిదెల్పితిబోధ॥ వననేమిగణనా॥ 213

తా. శిష్యా! ఈభూమిమీద; అందరికిని నిష్కళమగునటుల నొకండైనను నడువజాలడు. మన్మథుని తండ్రియగు విష్ణుమూర్తికిని, యితరదేవతలకును సర్వానుమతముగా నడుచుకొనుటకే సాధ్యము కాదు. అట్టియెడ నీబోటివాడొక లెక్కయగునా? బోధనందిన యితరజనులొక్క లెక్కయగుదురా! యితరమతస్థుల కనుగుణ్యముగానడుచుకొనుటకు నీకు సాధ్యముకాదు. వారిమాటలనువిని చంచలత్వము పూనకుము. నిష్కపట మానసుండవైన భక్తుండవని నీకీబోధ చెప్పితిని.

క॥ బలధన విద్యలు దుష్టుల

కిలగలిగిన నొరుల నొంతు రెంతయునీర్షన్,

బలధన విద్యలు శిష్టుల

కిలగలిగిన నొరులబ్రోతు రెంతోమోదమునా నీవీరెంటి! నెఱింగి మోదమునా। కలలోననైన దు। ష్టులచెంతం జేరకు! మెలమి శిష్టులచెంత! కలనైన వదలకు॥ మెంతో మోదమునా॥ 214

తా. శిష్యా! ఈభూమియందు దుష్టులకు బలము, ధనము, విద్య, యీమూడును కలిగినచో; వారలు యితరులయందసూయవహించి కీడుచేయుదురు. సజ్జనులకు బలము, ధనము, విద్య యీమూడును యున్నచో; వారలుపేమతో యితరులను కాపాడుదురు. నీవీరెండు విధములవారి గుణములను గ్రహించి కలయందైనను దుష్టులతో స్నేహము జేయకుము. మంచివారి సాంగత్యమును కలయందైనను వదలకుము.

క॥ అందమగు స్వాతివర్షపు
బిందువు లెందెందు బడునొ పృథివీస్థలి, ద
ద్బిందువులు పాధినశేమునఁ

జెందును తగనామ రూప చేష్టాదికమును। అట్లనెనీవు। జెం తే
వన్నియును॥ మందితో జతగూడి। మాట్లాడినంతలో। నందుకే సహ
వాస। మరయుము తగువాస। చేష్టాదికమును॥ 215

తా. శిష్యా! స్వాతికార్తెలో కురియు వానచినుకులు అనేక చోటులందుపడి యాస్థానగుణ విశేషములచే యనేక నామ, రూప, చేష్టలు వేర్వేర గలిగియుండును. అట్లేనీవును దుష్టులతో చేరినచో దుష్టుఁడవగుదువు. శిష్టులతో చేరినచో శిష్టుఁడవగుదువు. నీవు స్నేహము చేసిన వారిగుణములే కలవాఁడవగుదువు. కావున తగినవారిని పరిశీలించి స్నేహము చేయుము.

విశే:—స్వాతికార్తెయందలి వానచినుకులు శుక్తియను నత్తగుల్లలో పడినచో ముత్యములగును. ఉపాధి=కారణముచేత, ఎంత చోటునందు తానుండునో అంతచోటునందు గలవస్తువు లభిన్నత్వమును చూపించి, తాను వేఱేకనబడుట.

క॥ జారులకు లోకులందరు
జారులవలె దోచబడుట సహజగుణంబౌ
చోరులకు సకలజనములు

చోరకులని మదికిదోచు చునికి సహజముగా। అట్లనెదు।
ష్టాత్మునికి సహజమురా॥ సారములేని సం। సారాబ్ది దాటించు॥
వారిని తమవంటి। వారినిగనుటట్లు॥ యునికిసహజమురా॥ 216

తా. శిష్యా! జారులకులోకులందరును జారులవలెనే కనబడుదురు. దొంగలకు సర్వమానవులు దొంగలవలెనే కనబడుదురు. ఇవి వారివారి సహజగుణములు అట్లే దుష్టాత్ముఁడు నిస్సారమైన

యీసంసారసముద్రమును దాటింపఁగలపరమ గురువర్యుని సైతము
తనవలె ముక్తాత్మునిగా భావించుము. ఇదిశ్లోకమునకు సహజము.

క॥ బయలెఱుకలు శిష్యునకుఁ,
దయతో గురుఁడెఱుఁగఁ జేసి తరువాతను, సం
దియ మేమిలేక యెఱుకను,
జయమున విడిపించు గురుఁడు నయశాలిగాదా। నీమదికిని।
నాటునా లేదా॥ భయభక్తిగురు సార్వ। భౌముని సేవ, నిశ్చయముగ
జేసితె। జయముఁబొందెదవు, గురుఁడు। నయశాలిగాదా॥ 217

తా. శిష్యా! గురుహృదయుతో శిష్యునకు పరిపూర్ణము, ఎఱు
కను తెలియపర్చి, తరువాత సందేహమేమియు లేకుండఁగ యెఱుకను
జాగ్రత్తగా విడిపించజేసినచో, ఆగురువు బుద్ధిమంతుఁడు సుమీ. నేజె
ప్పునది నీమదికి బాగుగా తెలిసినదా? లేదా? నీవు భయభక్తులతో
గురువర్యుని సేవజేసితివేని జయముఁబొందెదవు.

క॥ పదిరెండక్షరములు గల
సదమల మంత్రార్థమెఱిఁగి సద్గురుకృపచే
బదియారక్షరములు గల
యదియెట్టిదో తెలిసెనేని యతఁడె సద్గురుఁడు। ఈరెండు
జెఱిఁగి। నతఁడె ఘనుఁడు॥ గొనబటిది పరిపూర్ణ। మును దెల్పు నెఱుకను
దదనంతప్రభావ। ధనుజేయు నీవుదెలియు। మతఁడె సద్గురుఁడు॥ 218

తా. శిష్యా! పదిరెండ క్షరములుగల ద్వాదశాక్షరియను
నిర్మలమైన మంత్రముయొక్క యర్థమును, శ్రీగురు కటాక్షముచే
పదియారక్షరములుగల షోడశాక్షరియను మంత్రవిశేషమును తెలిసి
కొన్నతఁడే సద్గురుఁడు. ఈరెండు మంత్రముల మహిమ నెఱిఁగినవాఁడే
బుద్ధిమంతుఁడు. ద్వాదశాక్షరి పరిపూర్ణమును తెలియజేయును. షోడ
శాక్షరి యెఱుకనుగూర్చి తెలియజేయును.

విశే:— 1 ద్వాదశాక్షరి "ఏతన్నిధ్యాయ న్ముక్తవిముతి కించన్న" 2 షోడశాక్షరి "సర్వ్మాలమే తదాజ్ఞానచ్ఛరీరం నాస్తి కేవలం"

క॥ ఆమంత్రయుగము దెల్పెద
నేమము తోడఁ దలఁచుము త్తదీబట్టబయల్,
ఏమీ లేదని బలికిన
నీమంత్రము తత్వమూల మిం కొకటి వినుము। ఎప్పుడు నోట। నిడిమఱువకనుము। ఈమూలము లేని, గు। ర్తైతేఁగే శరీరము। యేమి లేదనియుం టె। నిడిషోడశాక్షరి॥ యింకొకటి వినుము॥ 219

తా. శిష్యా! నీకు నే నారెండు మంత్రములఁ జెప్పెదను విని మఱువక ధ్యానింపుము. "ఉత్తదీ బట్టబయలు యేమీ లేదు" అనగా సర్వమును పరిపూర్ణము. దీనిని మించినది యొకటి లేదు. ఇదే ద్వాదశాక్షరీమంత్రమూలము. "మూలము లేని గుర్తైతేఁగే శరీరము యేమియు లేదు" అనఁగా శరీరమంతయు యబద్ధము. ఇదే షోడశాక్షరీమంత్రమూలము. ఈమంత్రద్వయ తత్వములనెప్పుడును మఱువకుము.

క॥ తొలిమంత్రి పద్ధ తెక్కడ
గలదోయని వెదుక నేల కలదాట, నా
వలమంత్ర పద్ధ తెక్కడ
గలదోయని చూడనేల కాదా చూచేది। వినేది। యనేది, తినేది॥ అంతొలుతదానిని। నవశోకము చేసి॥ కలకాలమెఱుకను। గల వానివిడ మెఱుక॥ కాదా చూచేది॥ 220

తా. శిష్యా! మొదటిమంత్రమునందు గలపద్ధతి యెక్కడ గల దని వెదుక నేల? అదే పరిపూర్ణము, కావున సర్వత్ర నిండియున్నది. రెండవ మంత్రమునందుగల పద్ధతి యెక్కడ గలదని వెదుక నేల? అదే నీలోను. కావున చూచినది, వినునది, మాట్లాడునది, తినునది, అది

యేసుమా! నీవు మొదటిమంత్రమును గ్రహించి పరిపూర్ణమును తెలుసుకొని, రెండవమంత్రమును గ్రహించి యెఱుకను విడిచిపెట్టుము.

క॥ ఇదితప్ప నేమిలేదని
మొదటిది మొఱపెట్టుచుండు ముదమునవినుమిా
యిదియేమి లేదుపొమ్మని
వదలక రెండవది లెస్స వదరుచుండునురా। బయలెఱుకలు యిదినిశ్చయమురా॥ అదిగాన నీరెంటి। నరసినీవిప్పుడు। విదితముగ నెఱుకను॥ విడురమంత్రమిట్లు॥ వదరుచుండునురా॥ 221

తా. శిష్యా! సంతోషముతోవినుము. మొదటి మంత్రమైన ద్వాదశాక్షరి పరిపూర్ణము తప్ప నింకేమియు లేదని మొఱపెట్టుచుండును. రెండవమంత్రమైన షోడశాక్షరి యెఱుక యేమియు లేదని దూఢిగాపల్కుచుండును. పరిపూర్ణ, యెఱుకల స్థితి యిట్టిదని తెలిసికొనుము. కావున నీవీరెంటిని పరిశీలించి యెఱుకను విడిచిపెట్టుము. ఇదియే మహామంత్రముసుమిా,

క॥ పరిపూర్ణమిదిగో యిదిగో
యెఱుకతోఁ జూపించి, లేని యెఱుకను లేదం
చెఱిగించిన గురుఁడేపతి
యెఱుకను నిల్పెటిగురు డెందుకోయన్నా। తన్బోధని కెందుకోయన్నా। శరణన్న వారి మ। స్తకమందుఁ జెయిపెట్టి। తిరముగ నెఱుకను। దీసివేయని వాఁ॥ డెందుకోయన్నా॥ 222

తా. శిష్యా! యెఱుకయొక్క సహాయమున "పరిపూర్ణమిదిగో" యని పరిపూర్ణమునుజూపి, లేనియెఱుకను లేదని తెలియఁజెప్పువాఁడే గురువు. ఎఱుకనుపోగొట్టలేనివాఁడు గురువుకాఁడు. అతనిబోధ నీకువలదు. శరణుజొచ్చిన వానిని జేరఁదీసి స్థిరముగా యెఱుకను తీసివేయని గురువువలన లాభము లేదు.

క॥ పరిపూర్ణబోధ నెఱుఁగని
గురుశిష్యులుబోధకొఱకుఁ గోరఁబనివడున్
గురువర్యుఁడొకని మరలను

హారువరముసఁ బుట్టినట్టి యాశిఖండికిని। సతియైనట్టి యబల తండ్రికిని॥ వరుల నిద్దరినిఁదే । వలయు,నీయల్లుడు మేము, పరిణయింతుమని చెప్పి। వరుసపంపిన, య। లాశిఖండికిని॥ 223

తా. శిష్యా! శిఖండి భార్య, తనతండ్రియగు కాశీరాజునకు, "తన భర్తయును తనవలెనే యాఁడుది కావున, మాయిరువురికి పెండ్లిచేయుటకు, నీవు యిద్దరుపురుషులను తీసికొని రమ్మని" వారిని నీయల్లుడు నేనును పెండ్లాడుదు' మని, ఉత్తరము వ్రాసినది. అట్లే పరిపూర్ణబోధ యిట్టిదని తెలియనేరసి, గురుశిష్యుల బోధకొఱకు వేఱ్వేఱ మఱియొక గురువులు కావలయును.

విశే: — పూర్వగాథ=తొల్లి పాంచాలప్రభువగు ద్రుపదుఁడు, సంతానము లేనందున, శివునిగూర్చి తపస్సుచేసి, దుష్టద్యుమ్నుఁడు ద్రౌపది, శిఖండియును మువ్వురుబిడ్డలగాంచె. దుష్టద్యుమ్నుఁడు మగవాఁడు, ద్రౌపది ఆఁడుది, శిఖండి నపుంసకుఁడు. ఈశిఖండి పురుషరూపమునొందునని వరముండుటచే యాతనిని మొదటినుండియు మగవేషముతోడనే పెంచుచుండెను. వివాహకాల మాసన్నయగుటచే యాశిఖండికి కాశీరాజు కూతురును పెండ్లిచేయుటకు నిశ్చయించి పెండ్లికొడుకును తీసుకొని వెళ్ళక నే, కత్తికి కంకణముకట్టి కాశీరాజు కూతురు పెండ్లిచేసి పాంచాలదేశమునకు తీసుకొనివచ్చెను. కొద్దిదినంబుల కాశీరాజుకుమార్తె తనమగఁడు మగవాఁడు కాఁడని తెలిసికొని తన తండ్రికిట్టుల జాబువ్రాసి పంపెను. "జనకా! నీవు వచ్చినప్పు డిరువుర పెండ్లికొడుకులను తీసికొనిరమ్ము. నావంటి ఆఁడుదియైన నీయల్లుడును, నేనును, చెరియొక పెండ్లికొడుకును పెండ్లాడుదుము. అని వ్రాసి

పంపఁగా, కాశీరాజుకోపముతో పాంచాలదేశముపై దండెత్తెను. అంత శిఖండి భయపడి యడవులకు పారిపోయి, యొక యక్షునారాధించి తన స్త్రీత్వమును వానికిచ్చి, వారిపురుషత్వమును తాను గ్రహించి పురుషాకారముతో పురిని బ్రవేశించి, తన మామను సమ్మతిపఱచి, తన భార్యను యథావిధిం జేపట్టి సుఖంబుగానుండెను. ఈతఁడే భీష్ముని కౌరవయుద్ధమున వధించినవాఁడు.

క॥ పరిపూర్ణబోధ నెఱిఁగిన
గురువయ చేబోధఁగొనిన గొప్పఫలంబా
బరిపూర్ణబోధ నెఱుఁగని
గురువులచే బోధఁగొనిన గొప్పఫలమా॥ అదియెట్లన్న
కూడిరతిలోన॥ బురుషునిచే సంతు॥ పొలఁతి వడయును, బడయ॥ దర
వానె వారికి॥ దమవంటివారిచే॥ గొప్పఫలమౌనా॥ 224

తా. శిష్యా! స్త్రీః పురుషునితో సంభోగించినచో సంతానము కలుగును. కాని, స్త్రీ, స్త్రీతో సంభోగించినచో సంతానఫలము కలుగదు. అట్లే, శిష్యుఁడు, పరిపూర్ణబోధ నెఱిగిన గురుని చేత నుపదేశము నొందిన మేలుకలుగును. కాని, పరిపూర్ణబోధ నెఱుంగని గురుని చేత నుపదేశమునొందిన మేలుకలుగదు,

క॥ దృష్టాంతము దొరికెను, నీ
యోష్ఠముగద లించఁగానె నిజకల్లనుచుం,
దృష్టాంతమడుగు, బోధకు
స్పష్టముగా గప్పురము, దీపము॥ జూపువోయి॥ యీయు
క్తిలో॥ పముఁజూపకోయి॥ తృప్తి నొందెదరిట్లు॥ తోఁచిచెప్పితిగాని॥
శ్రేష్ఠమీబోధ॥ చేకొన్నవాఁడికి॥ దీపము జూపవోయి॥ 225

తా. శిష్యా! ఈబోధ నీనోటనుండి వెలువడగానే యెవ్వఁడైన దృష్టాంతమును జూపుమని యడిగినచోః కర్పూరదీపమును వెలిగించి

చూపుము. ఈయుక్తియందు వెనుదీయకుము. కర్పూరదీపము సంద
న్నియు నెట్లు స్పష్టముగా కనబడునో; అట్లే యీపరిపూర్ణబోధ యం
దన్నియును స్పష్టముగా కనబడును. యీశ్రేష్ఠమైన బోధవలన వారలు
తృప్తి నొందెదరని నాకుతోచి చెప్పితిని.

క॥ ఎఱుక భ్రమగల్గు శిష్యుని
పరితాపము మాన్పునట్టి పండితుఁడితఁడే,
గురుఁవరుఁడుగాని, గురువులె?

గురువులమని పొట్టకొఱకు గొణిగేవారెల్ల। వారికీబోధ।
దెలియుటకల్ల॥ పరిపూర్ణమున లేని। యెఱుక నేర్పఁదెల్పి యెఱుకను।
విడిపించ। నెఱుఁగక గురువులై॥ గొణిగేవారెల్ల॥ 126

తా. శిష్యా! ఎఱుకయొక్క భ్రాంతి గల్గిన శిష్యుని పరి తాప
మును మాన్పునట్టి పండితుఁడే గురువుగాని, పొట్టకొఱకు, గురువుల
మని యేమేమో చెప్పువారలు గురువులు కాజాలరు' అట్టివారలకీ
బోధయే తెలియదు. పరిపూర్ణమునందు లేని యెఱుకనుచూపి యెఱు
కను పోగొట్టజాలని వారు గురువులు కారు.

క॥ గురుశుశ్రూష యొనర్చుట
నెఱిఁగించెద నట్టులనని నేర్పడవినుమీ?
గురులిష్టదైవమునకుం

పరిచర్య యొనర్చునట్లు। భక్తితోడుతను। గురుమూర్తి
నిత్యుక్తితోడుతను॥ విగత మరమగలేక। నీవు సల్పితివేని। గురుబోధ
మెఱుకను। సద్గురునిచే దెలిసేవు। భక్తితోడుతను॥

తా. శిష్యా! గురుపర్యనకు శుశ్రూష జేయు విధము చెప్పెదను
వినుము నీవు ఇష్టదైవమును నేలాగునీవు మనఃపూర్వకముగా ధూప
దీప నైవేద్యము లిచ్చి భక్తితో నెట్లుపూజ యొనర్చుచుంటివో యటులనే
గురువును పూజచేయుము. అట్లునీవు మనఃపూర్వకముగా గురుపూజ

సల్పితివేసి ఈపరిపూర్ణ బోధయొక్క రహస్యమును గురువర్యునిచే తెలిసికొందువు—

క॥ తను మన ధనములు గురునకు,
వినయంబున ధారవోసి, వేడ్క-గురునిచే
నను వైనబోధ వడసిన
ఘనమతి మంతునకు సాటి గలరా! యీభువిని। లోకులు ప్రొక్కు। వలదాతాముని॥ తానునితరులని। తానక, నేమాట। వినక, పరిపూర్ణత। తనకు వారికిసాటి॥ గలరా యీభువిని॥ 228

తా. శిష్యా! దేహము, మనస్సు, ధనము, గురువర్యునకు భక్తితో ధారవోసి, గురువర్యునిచే సరియైన బోధ నొందిన బుద్ధిమంతునకు సరియైనవా రెవ్వరును యీ భూమియందు లేరు. అట్టివానినిఁ జూచి లోకులందరును నమస్కారములు చేయవలయును. నేను, ఇతరులు అను భేదభావము లేక, యేమాటయును వినక పరిపూర్ణభావము నొందినవారి కెవ్వరును సాటిగారుసుమా!

క॥ జలము నెడబాయనొల్లని,
జలచరముల రీవిపూని సచ్ఛిష్యుఁడు, హృ
జ్జలజంబను పీఠముపై
నిలి, పి తరము మాని గురుని నేగొల్చుసుమ్మి।తదుక్తుల నేదలఁచు నమ్మి॥ కలకాలమీరీతిఁ। గడపును నేప్రొద్దు। తలితంగ్రి దొరదాత। దైవమనుచు గురువు। నేగొల్చుసుమ్మి॥ 229

తా. శిష్యా! నీళ్ళనెడబాసి యుండలేని చేపలు మొదలగు జలచరములవలె, మంచి శిష్యుఁడు హృత్పద్మమునందు గురుమూర్తిని నిల్పి యితరమునుమాని గురువునె ధ్యానించుచుండును. గురువాక్యములనే సదా తలపోయుచుండును. అతని జీవితమంతయు నీవిధమా

గానే గడుపుచు; గురువే, తల్లియు, తండ్రియు, రాజు, దాత, దైవము అని నమ్మి సేవింపుచుండును.

క॥ సతి, పొరుగూరికి బోయిన
పతిరాకడ గోరినట్లు భావములోనన్
మతిమంతుఁడు సచ్ఛిష్యుఁడు,
సతతము గురురాకగోరు సత్యమువినరా॥ వానితోటి॥ సాటెవ్వరనరా॥ హితునిరాకడను, స్నేహితుఁడు గోరినయట్లు॥ అతి దరిద్రుఁడు: ద్రవ్య॥ తతిని గోరినయట్లు॥ సత్యమువినరా॥ 230

తా. శిష్యా! పొరుగూరికి బోయిన భర్తరాకడను భార్యకోరినట్లును, మిత్రుని రాకడను స్నేహితుడుకోరినట్లును, ధనమును దరిద్రుడు కోరినట్లును, మంచి శిష్యుఁడు గురువర్యుని రాకను నిత్యమును కోరుచుండును. నిజముగా వానితో సమానులెవ్వరును లేరు. ఇది నిజము సుమా!

క॥ అతివల రతి చతురత, లా
యతివలచే వారి తండ్రులరయ రనుచు, ద
క్షితులరయనేర్తు, రట్లనె,
మతిమంతుఁడు గురుబోధ॥ మానినఁగాని॥ తద్బోధ, నా॥ మాంద్యపుమాని॥ అతి దరిద్రుబచే, వి॥ద్యార్జనా ఘనుఁడు॥ చతురత విత్త॥ మార్జించిన తాతులు॥ మానినఁగాని॥ 231

తా. శిష్యా! స్త్రీల చాతుర్యములను వారి తండ్రులు తెలియ జాలరు. వారి పతులు చెప్పకున్న గ్రహింతురు. అటులనే బుద్ధిమంతుఁడైన శిష్యుఁడు తనగురువు చెప్పకున్నను తానాబోధను గ్రహింపును. ధనసంపాదనగలగురువు, తనశిష్యుఁడు దరిద్రుడైనను చాతుర్యముగా వానివద్దనుండి ధనమును సంపాదించునట్లు జ్ఞానాపేక్షగల

శిష్యుఁడు, తనగురువు క్రమముగా చెప్పుచున్నను, క్రమేణ బోధను తెలిసికొనును.

క॥ పరిపూర్ణబోధఁ జెప్పెడు
పరియంతము, సేవఁ జేసి, బహునమ్మికగా
గురుమూర్తికి దరువాతను,
మరికన్నుల గననివాని మార్గము ఛీఛీ,। తలఁచరాదా। మాటను ఛీఛీ। గురునాజ్ఞవినని దే। గురువై శిష్యులగూర్చి। గురుబోధ చెప్పెడు। గురువంచకుని యొక్క॥ మార్గము ఛీఛీ॥ 232

తా. శిష్యా! పరిపూర్ణబోధను చెప్పునంతవరకు మిక్కిలినమ్మకముగా గురునకు సేవజేసి, బోధను తెలిసికొన్న తరువాత గురుని కంటబడని శిష్యుఁడు పరమచండాలుఁడు. వాఁడు ద్రోహి. వానిమార్గమునీచము. వానినిగూర్చి చెప్పుకొనినను పాపముసంభవించును గురువర్యుని యనుమతి నొందకయే, తాను గురువై కొందరు శిష్యులను గూర్చుకొని వారికి యుపదేశముచేసెడు గురువంచకుని నడవడి మిక్కిలి హీనమయినది. కావున యామాట నోట పలుకుటకూడ హీనమేయగును.

క॥ తన శిష్యులు విని, తను నతి
వినయంబునఁ గొలుచు కొలుకు వినుతు లొనర్చుచోఁ,
దన గురువుచు, గురువింటికి
చనుదెంచినఁజూచి శుశ్రూష,తగ నొనర్చుండు,। లేచినిఁ జెలిపి। చనుమనుచుండు॥ వినుము కుత్సితశిష్యా। గ్రణి వీఁడువీఁడెట్లు। ఘనబోధోక్తస్థితి। గమనో, గురునకు శుశ్రూష॥ తగనొనర్చుండు॥ 233

తా. శిష్యా! తనశిష్యులు తన్ను యెక్కువ వినయముతో గొల్చుటకై, తనగురువుగారి మహాత్మ్యంబును తనశిష్యుల యెదుట పొగడును. అట్టివారలు తమగురువే తనయింటికి వచ్చినచోఁ అతనికి

శుశ్రూషాదులొనర్పక, తన పేదరికమును జెప్పి వెళ్ళుమని పంపివేయును. ఇట్టికుత్సితబుద్ధిగల్గిన శిష్యునకు పరిపూర్ణజ్ఞానమేలాగున కలుగునో, యూహింపుము. (అనఁగా పరిపూర్ణుఁడు కాఁజాలఁడు)

క॥ కుటిలాత్ము(డై) శిష్యుం
డిటువలె తాఁబల్కు గురుఁడు యింటికి రాఁగా,
నెటు బోవుచుండిరాకో

యిటకేఁక దర్శనము మరల నెప్పుడయ్యెనో। యెవరికి దెలి
యు। నెప్పుడేమౌనో॥ యెటు దోచదేమైన। యిత్తమంచనుకొంటి।
తటుకున నొకరాగి। దుష్టయిన లేదిప్పు॥ డెప్పుడయ్యెనో। 234

తా. శిష్యా! కుటిలుండగు శిష్యుఁడు తన గురువు తన యింటికి వచ్చినపుడు వానితో నిట్లని చెప్పును. "అయ్యా! మీ రెచటికిఁ బోవుచుండి యిచటికి వచ్చితిరో; మరల తమ దర్శన మెప్పుడగునో; ఏవేళ కేమగునది యెవరికి తెలియును? తమ కేమైన కానుక సమర్పించుకొందమనిన నాయొద్ద నొక రాగికాసైనను లేదు. నాకేమియును దోచుటలేదు.'' అని చెప్పును.

క॥ జపములు, తపములు సలుపును,
విపరీత స్మరణజేయు వేదాంతార్థం
బపరిమితంబుగఁ జెప్పును

కపటాత్ముఁడు శిష్యకోటి గనిమెచ్చుకొఱకు। మెచ్చిద్రవ్య
మునుయిచ్చుకొఱకు॥ అపకీర్తి సేతలు। కలరి నట్లగుపడి। యుపముచే
బ్రిమపడు। నుంచుగోసుఁ, తమ్ము। గని మెచ్చుకొఱకు॥ 235

తా. శిష్యా! కపటాత్ముఁడైన గురువు తన శిష్యులు తన్ను మెచ్చుకొనుటకై జపతపములు చేయును, విపరీతముగా స్మరణ చేయుచుండును. వేదాంతార్థములను యెక్కువగా చెప్పుచుండును. [illegible] తన్ను మెచ్చు [illegible] యిట్లు చేయుచుండును. అప

కీర్తికల్గు పనులకు భయపడినట్లు కనబడి, పరులవలన బ్రతుకుచు లోకులు మెచ్చుకొనుటకై కపటముగా ప్రవర్తించును.

క॥ గురువర్యు కెదురహంకృతి
దొరకన్నను, దొంగత్రోవ ద్రొక్కిన, చెవులకా
గురునింద వినిన జేసినఁ
నరునకు పరిపూర్ణబోధ నలవియె తెలియ! గూడదువాని! దెలియక కలియ॥ గురుఁడు తెలిపిన! పుస్తకరీతిదే పూర్ణ! మఱచిన నదియెంతో! మురిసిన గురుబోధ! నలవియె తెలియ॥ 236

తా. శిష్యా! గురువర్యుని అహంకారముతో నెదిరించినను, దొంగమార్గమునడిచినను, గురునింద చెవులతోవినినను, గురునిందచేసినను, నరులకు పరిపూర్ణబోధ తెలిసికొనుటకు శక్యము కాదు, అట్టి వానితో తెలిసికొనకుండ స్నేహముచేయరాదు. గురువు చెప్పినది పుస్తకమందున్నదే; పరిపూర్ణబోధగదా. దానిని నేనుచూచితినని మురిసినంత మాత్రమున గురుబోధ కలుగనేరదు.

క॥ నాలుగు శుశ్రూషణములు,
లోలత గావించుకొనుచు లో[illegible]తత్త్వ
బాలోచించియు గురుచే
[illegible]కము జోలివిడువు మి[illegible]తేచాలన్నా![illegible] నిజ మఱువక[illegible] [illegible] తెలి[illegible] చనువు! [illegible] చాలించు నీవిట్టి! [illegible]లు తెలిసిన వేస॥ [illegible]తేచా[illegible]న్నా॥ 23[illegible]

తా. శిష్యా! గు[illegible]వునకు [illegible], [illegible], [illegible] వచనార్పణ యను నా[illegible] విధములైన శుశ్రూ[illegible] చేయుచు లో[illegible] [illegible] [illegible] [illegible] [illegible]నను విడువుము. అవి చేసినను చాలు[illegible]. [illegible] [illegible] మూ

లము తెలియని చదువు యెంతచదివినను లాభము లేదు. కావున యట్టి చదువు చాలింపుము. మూలమును తెలిసికొనుటయే చాలును.

విశే:— నాలుగు శుశ్రూషలు 1 తన్వర్పణము=గురునకు చరణసంవాహానాది శుశ్రూషలు 2 మనోర్పణము=గురువునందు దోషబుద్ధినుంచక పూజ్యభావముంచుట- 3 ధనార్పణము=గురువు గృహస్థుడైనచో తన యావదాస్తి యాతనిపరము చేయుట, గురువు త్యాగియైనచో తన ధనమును త్యజించి గురుశరణమును పొందుట 4 వచనార్పణము=గురుని స్తుతించి తనదీనతను యెఱింగించుట—

మతాంతర. చతుర్విధ శుశ్రూషలు 1 స్థానశుశ్రూష=గురుని సంపదను గాపాడుట, 2 అంగశుశ్రూష=కాళ్ళు; ఒళ్లు పిసుకుట దేహసౌఖ్యమును జూచుట, 3 భావశుశ్రూష=గురువే తల్లిదండ్రి మిత్రుడు, దాత, దొర, దైవము, బంధువు అని తలంచుట 4 ఆత్మశుశ్రూష=గురువు అడుగకమునుపే యతనికి ప్రియమైనవస్తువులచె తృప్తిగనిచ్చుట—[ఇది సర్వజనాంగీకారములుగావు]

క. దేశికుని చరణ తీర్థము
కాశీగంగయని గురుని గనుగొన్నను, వి
శ్వేశుడని తపసాను [illegible]

దేశం బానగించునట్టి దేశాంతకమని। మానసాదు। తానీ తెరుగని॥ నేసీసుయనుప్పు। కాశీ [illegible]గాంగ, గా। మేశుని పురమై త్ర। కాశిం ను నాసీను [illegible]॥ 238

తా. శిష్యా! [illegible] తీర్థమును కాశీగంగాజలములుగను, [illegible] నియుము, గురువు తనకు[illegible] [illegible] ము, మనస్సునందు దలపోయు [illegible] నివసించు, ప్రదేశము కాశీ [illegible] లకు సమానమైయుండును.

క॥ గురుచరణజలము గోదా
వరియని, గురుమూర్తి రామ భద్రుండని, త
త్పురమును భద్రాచలమని,
గురుమంత్రమె తారకమని, గుఱిగల్గినట్టి తిరిగిరాని। మఱుఁ
గెఱిగినట్టి॥ నరుఁడున్నచోటె. సుం। దరమైన, శ్రీశేష। గిరి రంగ
నాయక। పురిమన దగియుండు॥ గుఱిగల్గినట్టి॥ 239

తా. శిష్యా! గురుపాద తీర్థమె గోదావరీనది యనియు, గురు
మూర్తియే శ్రీరామచంద్రమూర్తియనియు, గురుఁడుండు పురమే
భద్రాచలమనియును, గురు వుపదేశించు మంత్రమే తారకమంత్ర
మనియు, మనస్సునందునమ్మి నటువంటి వాఁడై మఱల పుట్టనటు
వంటి రహస్యము తెలిసి కొన్నట్టి శిష్యుఁడున్నట్టి చోటే; వేంకటా
చలము, శ్రీరంగము అనదగియుండును

క॥ గురుఁడు నరుఁడంచు దలఁచిన,
గురుమంత్రము మరచియున్న గురుపుత్రుండౌ నా
దరణ మొనర్పక యుండిన,
గురువును విడనాడి రెండో గురుని జేరినను। సద్గురుబోధ।
నెఱిఁగి న... ..॥ ఎటువంటి మాహాత్మ్యము। నెఱిగిన ... ...వంటి। నరు
నకు దప్ప... ...ము యుగకోట్ల। గురుని జేరినను। 240

తా. ... ...! గురుని మనుష్యమాత్రునిగా ...ంచినను,
గురువు చెప్పిన ... ...మును మఱచిపోయినను, ...మును
యాదరింపక పోయినను, తన గురువును విడిచి ... ...వారా
శ్రయించినను, గురుబోధ తెలిసికొనియు దానిని ...ంచినను, ఎటువంటి
మహాత్మ్యము మే... ...ము ... ...యినను, అట్టి
శిష్యునకు ఘోరనరక వాసము తప్పదని ... ...

సీ॥ జ్ఞానవైరాగ్య భక్తి స
యాన నదీస్నానదేవ మంత్రపఠన త
ధ్యాన, మభిమంత్రములు. పర
మాన నియతిగోరినట్టి మనుజ సంఘముకు॥ బోధను తెల్పు
మనిన వారలకు॥ తాను బోధించుట! తగదు, బోధించినఁ దాను నే
ననుభ్రాంతి। తరుగదేలాగంటె। మనుజ సంఘమునకు॥ 241

తా. శిష్యా! జ్ఞానవైరాగ్య భక్తిమార్గములందును, తీర్థయాత్రలయందును, దేవతోపాసనల యందును, ధ్యానమునందును, మంత్రములయందును, నమ్మకముగల్గి పరమార్థసాధకములని యెంచు వారలు యెన్నిసార్లు వేడినను యీబోధ తెలుపరాదు. అట్లు వారికీ బోధ తెలిపినను నేను నీవు అను భేధబుద్ధి వదలకనే, వారాభ్రాంతి యందే యుందురు.

క॥ ఇంగితము లెఱిఁగి సద్గురు
పుంగవుచే నరుడుఁభక్తి ముక్తిక్రియలఁ
సంగా సంగము వెడలిన
శృంగారము [illegible]చేష్ట చూచేవారలకు॥ హాడున్నట్లు! తోఁచేవారలకు॥ ప[illegible]యాత్రమో! బ్బాంగి శృంగారమో। శృంగార పతికిఁ నా! శృంగా[illegible]॥ చూచేవారలకు॥ 242

తా. శిష్యా! [illegible] సద్గురునియొద్ద బోధనెఱిఁగి భక్తిముక్తి క్రియలయం[illegible]డికయును, వీడికయును, రెండును విడిచి పెట్టిన వాసచేష్టలు చూ[illegible]లకు శృంగారముగా నుండును. అంగనామణులకు మంగళసూత్రమెట్లు శృంగారమైన ప్రధానభూషణమో; అట్లు పరిపూర్ణబోధ నరులకు పరమభూషణమై యుండును—

సీ॥ జన[illegible]ందరు గురుబోధను,
గని రాజనులందునేను గలియక యున్న

న్నను మన్నింతు రే? వారని
మనసునందలపోయ బోధ మర్మమబ్బునా। అబ్బిన వారి।
ధర్మమబ్బునా॥ జననమరణము లేని। ఘనమైనసౌఖ్యన, నే। గననైతినీ
బోధ। గనకున్న యీబోధ। మర్మ మబ్బునా॥ 243

తా. శిష్యా! "జనులందరును గురుబోధ తెలిసికొనిరి. నేనును తెలిసిన వానివలె వారితో జేరకుండిన యెడల నాను నన్ను మన్నింతురా" అని మనస్సునందుఁ దలపోసి పరిపూర్ణజ్ఞానులతో జేరనేనివాని కాబోధ యొక్క మర్మము తెలియునా? అనఁగా తెలియదు. అటుల తెలిసినను వానిధర్మము లతనికి పట్టువడదు. కడపట నీవును "చావు పుట్టుకలు లేని గొప్పమార్గమును తెలిసికొననైతి" నని విచారించును. భవనాశరహితమైన పరిపూర్ణబోధ తెలియని వానికి దాని మర్మధర్మములు తెలియజాలవు.

క॥ హృదయ గ్రంధివిఘటనకై
పదయత నీబోధఁ దెల్పఁ జనదా గురుఁడై
వదలక చిత్తములోపల
పదయుగములు దలఁపవలదె భక్తుఁడైనపుడు॥ భ్రాంతిరహి
తా। సక్తుడైనపుడు॥ కుదరవు యిని రెండు। గురుశిష్యులకుఁ గాక। కదలిక
లేనట్టి। ఘనబోధాస్థితి॥ భక్తుఁడైనపుడు॥ 244

తా. శిష్యా! మనస్సునందలి సందేహములన్నియు దీరునట్లు గురువు నడుమ [illegible] నలయును, అప్పుడు గురువచనా రవిందములను శిష్యుడు [illegible] డెల్లపుడు [illegible] యును. అట్లు కాదేని [illegible] భ్రాంతులన్నియు పోవలయునని కోరి [illegible] నలచుటే ముఖ్యసాధనము. సందేహములు తీరునట్లు [illegible] మేముచేయక పోయినను, భక్తితో

శిష్యుఁడు గురుని దలఁచక పోయినను, ఘనమైనబోధ యొక్కస్థితి తెలియ నేరఁడు.

క॥ గురుఁడాశ వదలకుండిన
మరిశిష్యుఁడు ద్రవ్యలోభ మగ్నుండైనన్,
మరియాద దక్కదిరువుర

కెఱఁగుండుము వీరలతి విహీనులోయన్నా। గట్టిగ। దురభి। మానులోయన్నా॥ గురుఁడు శిష్యునిఁగన్న కొడుకుగా గనకున్న గురునిపై శిష్యుఁడా। గుఱినిల్పకుండిన॥ హీనులోయన్నా॥ 245

తా. శిష్యా! గురుఁడు ఆశవిడువక పోయినను, శిష్యుఁడు మిక్కిలి లోభిగానుండినను, యిరువురకు మరియాద దక్కదు. వీరిని మిక్కిలి హీనులని తెలిసికొనుము. వీరు గాఢమైన దురభిమానులు, గురువు శిష్యుని కన్నబిడ్డవలె జూడక పోయినను, శిష్యుఁడుతన గురువును తండ్రివలె భావించక పోయినను, వారిద్దరికి పొందుకుదరదు వారు నీచులు సుమా!

క॥ గురు గురుబోధల చేతను
పరిపూర్ణ మెఱిఁగి, యెఱుక వదలినయతనిన్
గురు తెలుఁగ నసులశక్యమె?

యెఱిఁగిన నరుడిట్టిబోధ నెఱిఁగొనరోయన్న। దా రెఱిఁగిన। మఱుఁగుం దెపన్న॥ ... పాపలరీతి। మఱిపి శాంచను భాతి। తిరుగుచునుండు వెం। గలిమూఁగిక్కి- ... గురుని॥ యెఱిఁగెదరోయన్న। 246

తా. శిష్యా! గురువస్యుని పరిపూర్ణబోధవలన పరిపూర్ణము తెలిసికొని యెఱుకను వదలిన మహాత్ముని గురుతు తెలిసికొనుట నరులకు శక్యము కాదు. అట్టిమహాత్ముని తెలిసికొనినను, వారి బోధను తెలిసికొనుట సాధ్యము కాదు. అట్లు తెలిసికొనినచో, వారు కేవలాంతిమ దేహాసులు ... యుందురు. పరిపూర్ణబోధ నెఱిఁగినవారు ...

పిశాచములవలెను; పిచ్చివారివలెను, వర్తింపుచుందురు. అట్టివారిని గుర్తించుట కష్టము.

క॥ మలయాద్రినున్న చెంచుల
కిలచందనభూరుహములె యింధన మట, మి
క్కిలిగలుగఁ బట్టి, యటులె,
చులకనసుమి యింటగల్గు సూరిభూషణుఁ డా॥ బహుదూ
స్యుఁడు। దూరసుఁడెపుడు. తెలియనివారికి తెలిసేది కఠినము। తెలిపిచే
జెలిసితె। తెలియఁజేసినబోధ॥ సూరిభూషణుఁడు॥ 247

తా. శిష్యా! మలయపర్వతమున వాసముచేయు చెంచువారలు మంచిగంధపు కట్టెలనే పొయిలోని పుల్లలగా వాడుదురు. ఎందుచేత ననఁగా అక్కడ మంచిగంధపుచెట్లు విస్తారముగా నుండుటచే వాటి యందు గౌరవముండదు. అట్లే తనదగ్గరనున్న సద్గురువునందు చులకన తనముండును. దూరముగానున్న గురువునందు మిక్కిలిగౌరవముండును. యీసంగతి తెలివిచేత తెలియునట్లు తెలిసినను, తెలియనివారికి తెలియుట కష్టము —

క॥ దూరమున నుండి విన్నను,
జేరును సజ్జనుఁడు గురునిచెంతకు బోధక్
గోరియు, దుష్టుఁడు గోరఁడు,
దూరస్థుఁడుగాక గురునితోఁ గూడి యుండి। యెట్లని కొన్న
దూరాననుండి॥ కోరితుమ్మెద తమ్మిఁ। జేరి తేనియ గ్రోలు। నాకప్ప
నెఱుఁగవు। చేరికప్పలు తమ్మి॥ తోఁగూడియుండి॥ 248

తా. శిష్యా! తేనెయందలి యాశక్తితో తుమ్మెదలు, యెంత దూరముననున్న తామరపూవులదగ్గరైనను, వెళ్ళి తేనెనుగ్రోలును. కప్పలు తామరల దగ్గరనేయుండి. తామరపూవులందలి తేనెను గ్రోలచాలవు అట్లే. పరిపూర్ణబోధ యందు ఆసక్తిగల సజ్జనుఁడు, యెంతదూరమున

నున్నను, గురునివద్దకు వెళ్ళి బోధను తెలిసికొనును. దుర్జనుఁడు చెంత నున్న సద్గురునితోఁగూడి యుండియును, గురుబోధ కోరజాలఁడు.

క॥ వాసిని దెలిసిన శిష్యుని,
యాశయమునకు దగినబోధ యతనికి. దెలియం।
జేసిముద మందఁజేసెడి
దేశికుఁడే ముఖ్యుఁడనుచు దెలిసికోవోయి। కనియాతని।
గలిసికోవోయి॥ చేసినదయతోనీ। యాసనంపూర్తిల్లు। వ్రాసినవేసుకో।
చూచెదు తరువాత॥ దెలిసికోవోయి॥ 249

తా. శిష్యా! మంచిచెష్టలను తెలిసికొనినట్టి శిష్యుని యభిప్రాయమునకు దగినబోధను యతనికి తెలియజేసి సంతోషముగా జేసెడి గురుఁడే ముఖ్యుఁడని తెలిసికొనుము. అట్టిగురునివెదకి యాశ్రయింపుము. అట్లుచేసిన యెడల నీకోరిక నెఱవేరును. ఈమాటనిజము సుమా! కాదందువేని నేచెప్పునది వ్రాసియుంచుకొమ్ము. నామాట యెట్టిదో తరువాత జూడగలవు,

క॥ మంతనమున గురుబోధను
నెంతో వింతనుచునమ్మితిం తేగద, యే
వింతలు గనరాదని, ధా
వంతము నొందేటివాని బ్రతుకంతకంతే। చింతలులేని। గతిఁ
గానడంతే॥ అంతకంతకు వాని। కతిచాదస్తమేగాని। సంతకూటము
తోటి। సంభోగించెడువాని॥ బ్రతుకంతకంతే। 250

తా. శిష్యా! "గురుబోధ యన నెంతో వింతగనుండునని నమ్మితిని. యీగురుబోధ యింతేగదా? దీనియందేవింతలును లేవు" అని మనస్సునందు విచారమునొందువాని బ్రతుకు కృశించిపోవును. వాడు విచారముగలుగని విధానమును తెలిసికొనలేడు. అంతకంతకు వానికిచాదస్తము యెక్కువగును. భార్యపొత్తు మేలుగాదని వారకాం

తత్కో సాంగత్యము జేయు జారునివలె యీకుటిలుండును లోకభ్రమల కు మఱిగి చెడిపోవును—

క॥ తనగురు బోధను దాఁజది
విన విను జనవితతి మదికి వింతయు యీబో
ధను నేర్వకున్న వ్యర్థము

జననం బనితోఁచి శరణు శరణనునట్లు। వెంటనె వారు
దరిజేరునట్లు॥ ఘనమైన యుక్తి జేకొను వాఁడేశిష్యుఁడు। అనుమాన
మేమియు। గనరాదు వినవోయి॥ శరణనునట్లు॥ 251

తా. శిష్యా! తనకు గురువుచెప్పిన బోధను తానుచదువు చప్పుడు, వినెడిజన సమూహము మదికి యాశ్చర్యముదోఁచి "ఈబోధను వినకున్నచో మాపుట్టుకలు నిష్ప్రయోజనములు" అని చెప్పి శరణాగతులయి, "ఈబోధను తెలుపుము" అని కోరుచు దరిజేరు నట్లు మిక్కిలి చమత్కారముతో చదివి చెప్పెడివాఁడే శిష్యుఁడు సుమా! ఇందు సంశయమేమియులేదు. అతఁడే పరిపూర్ణమును తెలిసి నవాఁడు.

క॥ తనభార్య మాపుశ్రేలు
తనపుత్రులు, సద్గుణములు తనసంపదయుక
దగ నెనఁటి చెట్టు మందును,

జనగాత్రింపు సాధునములు తనకుచెప్పినా। మాయలలో
నెంతటివారికైనా। తన లేపె నివహా। ల్యగాంజూచి మోహించె। ఘనబ్ర
హ్మను చక్కని భార్యగలిగుండి॥ తనకు చెప్పినా॥ 252

తా. శిష్యా! ఇంద్రుఁడు తనకు మిగులసౌందర్య [illegible] జేసి భార్యయైయుండి నప్పటికిన్ని, ఆ మోక్షాగారమునకు త్రప్తిపడక అడవులందు నారచీరలు ధరించి, ఆకలములను తిని బ్రతుకుచుండు గౌతముని భార్యయైన అహల్యను జూచి మోహించెను. అట్లే

మానవుడు, తన భార్యయొక్క రూపు రేఖా విలాస సౌందర్యములను, తనకుమారుని సద్గుణములును, తనసంపదయును, తనదొడ్డిలోనున్న చెట్టుమొదలును, తన యూరియందున్న సాధుజనులును, ఈభూమియంది తానెంత గొప్పవాడయినను మెచ్చుకొనడు.

క॥ జతనముగ దాఁచి చదువుము
రతనమ్ముల హారమిదియు రసికులకగు, మా
యతనము దీనికి నేబహు
యతనము గావించి తెచ్చి యిచ్చితినేఁడు। బోధకు బందో
బస్తొరమూఁడు। రతనాలెల్లారాళ్ళు। రతనాలంచని యంటే రతనాల్
పద్యాలే। రసికులెఱిఁగెదరవి, నీకిచ్చితి నేఁ॥ 253

తా. శిష్యా! నేను బహుప్రయత్నముచేసి ఈరత్నాలహారమును తెచ్చి నీకిచ్చితిని దీనిని నీవు భద్రముగాదాచి చదువుకొనుము. ఇది సామాన్యమైనది కాదు. రసికుల కంఠమున వ్రేలాడదగినది. ఈ రత్నాలే పరిపూర్ణబోధకు బందోబస్తుగా నుండును రత్నాలేవని యడిగెదవేని; రాళ్ళు రత్నములు కావుసుమీ; ఈపద్యములే రత్నములు, వీనిని రసికులే తెలిసికొందురు. శిష్యా! ఈకందార్థములే రత్నములు, అట్టి రత్నసమూహమైన యీగ్రంథమే రత్నహారము. ఈవిషయమును గుర్తించుకొనుము.

క॥ విననేర్చు చెప్ప నేర్చిన
మనుజులకే దీనిలోని మర్మము తెలియున్
విన జెప్ప నేరకుండిన
మనుజులు దీనిలోని మర్మమెఱుఁగరరా! దీనందుకె।
మర్మమెఱుఁగనివారు మనుజులే కొబ్బరికాయ॥ తిననేర్చుగలవారు। తిన
నచ్చు నారికేళి। తినరాని కాయుల్బిన॥ మర్మమెఱుఁగదరా॥ 254

తా. శిష్యా! తినుట నేర్పుగల మనుష్యులకు కొబ్బరికాయ

పొరికినచో తినగలరు, కాని, తినుట తెలియని కోతికా కాయ లభించినను తినలేదు. అట్లే వినుట చదువుటనేర్చుకొనిన మనుజులకే ఈగ్రంథమునందలి మర్మమును ధర్మమును తెలియును. కాని, వినుట చదువుట నేర్చుజాలని మనుజులు. ఈగ్రంథములోని మర్మమును, ధర్మమును తెలిసికొనలేరు.

క॥ తానెంత లెస్స చదివిన
దీనిని దెలియంగఁ గలఁడె దేశికవర్యుం
జూనిక సేవించనియెడ,
మానవులది యెట్టులన్న మఱివినవోయి॥ నామాటందు। మనసుంచవోయి॥ వానకాలములోని। వర్షమొకబిందు। వైన మింట నునిల్వ। దదినిశ్చయమేకద॥ మఱివినవోయి॥ 255

తా- శిష్యా! వానాకాలములోని నీటిబిందువులలో నొకటై నైనను, ఆకాశమునందు నిలువదు. అట్లే; ఎంతచదువుతాను చదివినను గురువర్యుని భక్తితో సేవింపని చో; ఈగ్రంథమునందలిమర్మము మనస్సునకెక్కదు. బోధను తెలిసికొనలేడు.ఇది నిశ్చయము నామాటను నమ్ముము.

క॥ నన్నాశ్రయించి నానని
యన్నా, యీబోధనీకు సతుకటకొట్టుక
యెన్నోయుక్తులు, చెప్పితి,
విన్నావా! దీనినీవు విడువకెప్పటికి। నాయన్నాను। జాటకెప్పటికి॥ నన్ను నీవు నిన్ను నే। గన్న పెట్టినా। నన్ను నీవునిశప్రనిన్ను నే విడలేను॥ విడువకెప్పటికి॥ 256

తా. శిష్యా! నాయనా! నీవునన్ను నాశ్రయించినానని యీబోధనీమనస్సు బాగుగా నాటుటకై యెన్నియో యుక్తులునీకు చెప్పియున్నాను. నీవువిన్నావుగదా! దీనినినీవు యెప్పుడును మఱువకుము.

వాయానతినెప్పుడును దాటకుము. బిడ్డా! నన్నునీవును నిన్నునేనును చూచినవేళ యెట్టిదోగాని, నీవునన్నును నేనునిన్నును విడిచియుండ లేము.

క॥ పతియైనను సతియైనను
సతిసాహస పరులుగాక యాంతర్యమునన్,
రతివేళ లజ్జపడ, సం
తతికలుగదు చూడుమట్ల తగదులజ్జింప॥ గురుశిష్యుల కట్ల తగదులజ్జింప॥ మతిని నీవిట్ల స। మ్మతిచేసి, యేయేసం। గతి నన్నడుగుముబోధ। స్థితినీకుదృఢ పఱతు॥ దగదులజ్జింప॥ 257

తా. శిష్యా! భర్తయైన భార్యయైన సాహసపరులుగాక రతిసమయమునం దుల్లాసపడక మనస్సు నందు సిగ్గుపడియున్న యెడల సంతానము కలుగదు. అట్లే గురుశిష్యులుసిగ్గుపడి చెప్పవలసినది చెప్పక అడుగవలసినది యడుగక యూరకున్నచో ఫలముకలుగదు. కావున సిగ్గుపడరాదు. కనుక దీనిని నీమనసునందుంచుకొని లజ్జనువదలి యేయేసంగతులు నీకుకావలయునో; అడుగుము. నీకువాటిని దృఢముగా బోధింతును—

క॥ రతికోరుకుచుఁ గావెసతిపతి
కతిహితమతి సేవజేయు నటువలె, బోధ
స్థితినీకుఁ గుదురుటయు, స
మ్మతితోగురుసేవ సేయుమా! నీతిమంతా। అభిమానము। పోనీతిమంతా॥ అతనికి దయరాగ। మరనిమమునబోధ। స్థితినీకుఁ గుదిరించు। సిగ్గువిడిచికొలువు॥ మానీతిమంతా॥ 258

తా. ఓబుద్ధిమంతుఁడవైన శిష్యా! రతిసుఖమునకై సతీమణిపతి కతిహితమతియై సేవజేయును. అట్లే; ఈబోధకుదురుటకై నీవు గురునకు పరిచర్యలు చేయుము. దేహముమీదనీకు గల యభిమానము

నిన్ను వదలిపోవును. గురుకరుణయు కలిగెనేని నీకు అరనిమిషములో బోధయొక్క రహస్యము తెలియునట్లుచేయును. కావున నీవు లజ్జనువదలి గురునకు పరిచర్యలొనరించుము.

క॥ నీమానసమున సంశయ
మేమాత్రము నిల్వబోకు మిఁక నాతోడే.
నామాట నిశ్చయము, నే
నేమాత్రముదాఁచ లేదు నీతోడుసుమ్మా॥ యింతకుమిక్కిలి।
యిఁక లేదులెమ్మా॥ నామీఁద తలపుంచి। నసుమఱువకిఁక నేను। నీమీఁద
దయయుంతు। నిజమిందుకేమొట్టు। నీతోడుసుమ్మా॥ 259

తా. శిష్యా! నాతోడుగా; నీమదిగల సంశయముల నేమాత్రము నుంచుకొనకుము. నీతోడుగా; నే నేమాత్రమును దాఁచ లేదు. నామాటనిజముసుమీ; నేజెప్పినదానికి మిక్కిలి లేదుసుమా? నీవు నామీఁద జ్ఞాపకముంచి నన్ను మఱువకుము. నేనునీమీఁద దయయుంచుదును. ప్రమాణమునీతోడుసుమీ; ఇదియే మనయిరువురకు వాగ్దత్తము.

క॥ నాగురు బోధను నీచే
బాగుగవిని, నిందసేయు భ్రష్టులమాట
ల్లోఁ గొని విడిచెద విదినీ
కేగురుఁడీలాటి బోధ నెఱిగించఁడోయి। యొఱుకలోని।
నెఱిగించునోయి॥ ఆగురుబోధల। నన్నిటి నెఱిఁగుంచి। నాగురుబోధనే।
నయముగ నీకిచ్చితి॥ నెఱిగించఁడోయి॥ 260

తా. శిష్యా! నాగురువు చెప్పినబోధను నీకు పూర్తిగా చెప్పియుంటిని. ఈబోధను నీవితరులకు బోధించునపుడు విని నిందించు భ్రష్టుల మాటలనువిని దీనిని। వదలెదవు సుమీ! జాగ్రత్త, వదలినచో నీకెటువంటిబోధను యేగురువును బోధింపడు. ఒకవేళబోధించినచో యొఱుక సంబంధమునే బోధించును. ఆబోధలన్నియు నేను తెలిసి

యుండినచో, నాగురువు ప్రసాదమైన యీబోధను నీకు బాగుగా యిచ్చితిని.

క॥ నిక్కముగ బీరపీచుల
చిక్కునుమీ విచ్చరాదు ఛీ యీ యెఱుకన్
మక్కున నేబోధించిన
చక్కని బోధాగ్నిచే సాధించు పోరా। విచ్చెను చింత। చాలించుకోరా॥ చొక్కమౌ నీబోధ। కెక్కడి కీడౌను। దక్కినబోధల దిక్కుచూడకు దీని॥ సాధించుపోరా॥ 261

తా. శిష్యా! నిజముగా యెఱుక బీరకాయపీచు చిక్కుల వంటిది, అట్టి చిక్కును విడదీయుటకు నెవ్వరికిని సాధ్యము కాదు. నీకు ప్రేమతో నేబోధించిన బోధాగ్నిచేత యెఱుకను సాధించుము చిక్కులు విడచి చింతలను చాలించుకొనుము. మంచిదైన యీబోధకు తక్కినబోధలు సమానము కాజాలవు. వాటి చిక్కులను చూడకు దీనినే సాధింపుము.

క॥ అడవియుసిరికయు జలనిధి
బొడమిన లవణంబటంచు బొగడిన రీతిన్
బుడమిని నీస్థలమందునఁ
గడువేడ్క నీవు నేను గలియుట వినరా। నీనాప్రేమ। గలిసె గన్గొనరా॥ విడవు నీవునన్ను। విడలేను నేనిన్ను। గడువేడ్క నీవు నె। క్కడఁ గొని నిలచితి॥ గలియుట వినరా॥ 262

తా. శిష్యా! అడవిలోనుండు యుసిరికాయకును సముద్రమున నుండు యుప్పునకును సంబంధము కలిగినట్లు, నీకును నాకునుయిచ్చట సంబంధము కలిగినది. మన యిద్దరిప్రేమలును ఒకటిగా గలసినవి, నీవు నన్ను విడువజాలవు నేను నిన్నువిడువలేను. నీవు సంతోషముతో యిక్కడనే నిలచుట వలన యిట్లుఅయినది——

క॥ పెద్దల నింద యొనర్చకు
బెద్దల సేవించు కొఱకు బిఱిదిగియకుమీ
పెద్దలతో వాదించకుఁ

బెద్దలు బోధించుమాట పెడచెవులవినకు। పెద్దలునడచు। నడత నేమనకు॥ బెద్దలకన్న నేఁ। బెద్దనంచనుకోకు॥ పెద్దలఁగనుఁ గొన్న బ్రియముతో మ్రొక్కుము॥ పెడచెవులవినకు॥ 263

తా. శిష్యా! పెద్దలను నిందింపకుము, పెద్దలను పూజించుటకై వెనుదీయకుము, పెద్దలతో వాదించకుము. పెద్దలు బోధించు దానిని జాగ్రత్తగా వినుము. పెద్దల నడవడికను హేళన సేయకుము. "పెద్దలకంటె నేను పెద్దవాఁడ" నని యనుకొనకుము. పెద్దలను చూచి నపుడు భక్తితో నమస్కరింపుము.

క॥ పెత్తనమున నేనుఁగిలఁ
జెత్తనుదినవలసె జీమచిన్న తనమున నే
హత్తుకొని దినును జక్కెర

నిత్తఱి నీరెంటినీకు నిష్టమైతే। చేకొనుమదె। స్పష్టమైతే॥ పెత్తనమున జేటు। పెంపొందుచుంటును। జిత్తములో దెలియు చిన్నతనమే మేలు॥ నిష్టమైతే॥ 264

తా. శిష్యా! పెద్దతనమునహించిన యేనుఁగు చెత్తను తినవలసివచ్చెను. చిన్నతనము పొందిన చీమ తృప్తిగా చక్కెరను తినును. కావున నీవిప్పుడీ రెంటిని బాగుగాగుర్తించి నీకిష్టమైన దానిని గైకొమ్ము. పెద్దతనము చేటువచ్చును. చిన్నతనము పెంపొందించును. చిన్నతనమే మేలని నీమనస్సులో గ్రహింపుము.

క॥ తనను శరణన్న వారల
మనసెట్టిదో తఱచిచూచి మఱీ దెల్పదగున్
వినువారికి దగినట్టిది

యని రిట్లు మహానుభావు లతిచాతుర్యముచే విశాసముగ
నతిచాతుర్యమున॥ ఘనమైన యీబోధ కరుణనిచ్చితిదీనిని చ్చిన
దనుక నిదుర వచ్చిన దాఁకమఱువకు॥ మతిచాతుర్యమున॥ 265

తా. శిష్యా! నిన్ను శరణని మఱుఁగుఁజొచ్చిన వారల మన
సెట్టిదో తెలిసి చూచి వారి మనోభావంబులకుఁ దగినబోధ చెప్ప
వలయునని పెద్దలుచెప్పిరి. నేనును నీహృదయము నారసి మిగులనేర్పుతో
మిక్కిలి ప్రభావముగా నొప్పుచున్న యీబోధను దయతో చెప్పితిని.
కావున నీవు దీనిని మరణపర్యంతమును నిద్రయందు తప్ప మఱచి
యుండకుము.

క॥ చెప్పఁదగు గురుఁడు బోధను
జెప్పిన పనిజేసెనేని శిష్యాగ్రణికిన్
జెప్పఁదగు జెప్పినపని

తప్పని వాదించెనేని దయదలఁచి బోధ యిద్దరికుంటఁ
దగదట్టివేధ చెప్పియుందుగబోధ చెప్పెడి పనులన్ని చెప్పఁగూడదు
వాని తిప్పలు పెట్టక॥ దయఁదలఁచి బోధ॥ 266

తా శిష్యా! గురుఁడు తాను చెప్పినపనినిఁ జేయునట్టి శిష్య
వర్యున కీబోధ నెఱిఁగింపవలయును. తాను చెప్పినపని తప్పని వాదిం
చు శిష్యునకును దయఁదలఁచి బోధింపవచ్చును. యిద్దరికిని వాద
భేదములుండరాదు. ముందుగ గురుఁడు బోధదెలిపి తరువాత శిష్యుని
చేయరాని పనులనేకముచెప్పి తిప్పలు పెట్టరాదు.

క॥ ఇవి వినుమనినను సుజనులు
చెవిమొగ్గదరివియుస్పృష్టిఁ జేసి కృతికిబల్
చవిఁ బుట్టింతు రదెట్లన

శివుఁడు కైలాసనిధునిఁ జక్కఁజేసెన లేదా సీమదిశంక చూ
సెనలేదా॥ అవనిలో శ్రీరాముఁ లవగుణి నాహల్య నెవరేమియకుండ
నవరించి సుగుణిగఁ జేసెఁ లేదా॥ 267

తా. శిష్యా! ఈశ్వరుఁడు దయతో, పంచమహాపాపుఁడగు చంద్రునిపవిత్రునిజేసెను. శ్రీరామచంద్రమూర్తి యితరులెవ్వరును తన్ను ప్రార్థించకయే, జారిణియగు అహల్యను సవరించి పరిశుద్ధురాలుగా జేసెను. అట్లే మంచివారు దీనియందు లోపములున్నను విడుమని చెప్పిన జాగ్రత్తగా విందురు. ఈగ్రంథమునందలి విషయములను పొంచి తక్కినవారికి రుచికలుగునట్లు చెప్పుదురు.

విశే:— చంద్రుఁడు గురువగు బృహస్పతిభార్యయైన తారతో సంభోగించుటచేత పంచమహాపాపుఁడయ్యెను. ఈశ్వరుఁడు వానిని పాపవిముక్తునిఁజేసిశిరమున ధరియించెను, అహల్యగౌతమమునీశ్వరుని భార్య. దేవేంద్రుఁడిమెతో మారురూపమునసంభోగించెను. గౌతమ ముని దివ్యదృష్టిచే తెలిసికొని దేవేంద్రునిశరీరమునిండ తూట్లు పడు నట్లును, అహల్య చటాయియగు నట్లును శపించెను. శ్రీమహావిష్ణువు రామావతారమెత్తి విశ్వామిత్రునివెంట తమ్ముఁడగు లక్ష్మణునితో మిథిలాపురమున కేగుచు తన పాదస్పర్శచేత బండరాయిగా నున్న భామను పరిశుద్ధురాలునిగా జేసి నిజరూపమునిచ్చెను.

క॥ గురుసూచనైన నరులను
మఱిమఱి వినమన్న జదువు మాపద్యములన్
గురుసూచన యెఱుఁగని యా

నరులను వినమన్న జదువ నగుబాటగదరా। అదియెట్లన్న। నిఁక నే చెప్పెదరా॥ పురుషసంగతిలేని। పొలఁతి కొక్కోకశాస్త్ర॥ మఁరసి మెచ్చునెదాని। నతిప్రౌఢసతివలె। నగుబాటగదరా॥ 268

తా. శిష్యా! ప్రౌఢాంగనను కొక్కోకశాస్త్ర మిచ్చినచో మెచ్చుకొనును. పురుషసాంగత్య మెట్టిదో తెలియని బాలికకునిచ్చి నచో మెచ్చుకొనదు. అట్లే గురూపదేశముపొందిన మానవులను విను డని బ్రతిమాలి యీపద్యములు చదువ్రను. నారానందింతురు. గురూ

పదేశము నెఱుంగని నరులను వినుఁడని బ్రితిమాలి యీపద్యములు చదువకుము. చదివెదవేని వారు పరిహాసము చేయుదురు.

క॥ ఎవరున్న నేమిభయమని
సవరింతురు దప్పులున్న సాధులువినినన్
సవరింతురు సుమ్మీవి విని
యవినీతులునిందఁజేయ నయ్యే దేమోయి। అందులో మన
ది। పోయ్యే దేమోయి॥ భవనాశస్థితి లేని। పద్ధతియీబోధ। సవురుగ
వినిపించు। చాటలమాటల॥ నయ్యే దేమోయి॥ 269

తా॥ శిష్యా! సాధులు దీని వివిని "యెవరున్నను మనకేమి భయమని" యిందలి తప్పులను సవరింతురు. నీతిలేనివారలిద్దానిని నిందింతురు. వారినిందలవలన మనకగున దేమియును లేదు. అందువలన మనకు పోవున దేమియును లేదు. సృష్టిస్థితిలయములు లేని యీపరిపూర్ణ బోధను అందరికి బహిరంగముగా వినిపించుము. దీనికై చాటుమా టలెందుకు?

క॥ పుట్టింట బిడ్డబహుగా
దిట్టయి యుండినను నెవరు దిట్టరు, భువిలో
బుట్టింటి వారికోడలు
దిట్టయినను నత్తవారు దిట్టేరుసుమ్మీ। చేతులకొద్ది। కొట్టేరు
సుమ్మీ॥ అట్టులేబహు। దిట్టయిన శిష్యుని। దిట్టఁడు గురుమూర్తి।వట్టి
వారుచాల॥ దిట్టేరుసుమ్మీ॥

తా. శిష్యా! ఈభూమిలో పుట్టింటిబిడ్డ యెంతదుష్టురాలిగా నుండినను యెవ్వరును తిట్టరు. అత్తింటివారికోడలట్లుండెనేని నోటికి వచ్చినట్లుతిట్టుదురు. చేతికొలఁదికొట్టుదురు. అట్లే! శిష్యుఁడు చెడ్డవాఁ డయినచో గురువు తిట్టడు. అట్టివానిని యితరులుకొట్టుదురు. తిట్టుదురు

క॥ అందముగ ఘనులు మెచ్చెద
రెందుకు మెచ్చెదరు దీని నితరజనంబుల్
చందురుఁ డుదయించిన,
సింధువు చెలరేగినట్లు చెలగునె చెరువుల్। కోనేళ్లు। బావు
లునూతు, లేరుల్॥ పొందయినల పొంగు। మగవారెనుతిచేతు। రెం
దుకు నుతిజేతు। రిలషండపురుషులు॥ చెలగునె చెరువుల్॥ 271

తా। శిష్యా! చంద్రోదయ మైనప్పుడు సముద్రమే పొంగును గాని, చెరువులు, కోనేళ్ళు, బావులు, యేరులు పొంగవు. సతీమణుల యొక్క రతిసౌఖ్యమును పురుషత్వముగల వారలే మెచ్చుదురుగాని; నపుంసకులు మెచ్చుకొనరు. అట్లే ఈపరిపూర్ణబోధ గ్రంథమును గొప్పవారలు మెచ్చుకొందురు గాని; సామాన్యులు మెచ్చుకొనరు.

క॥ కాకంబులు సంపూర్ణత
టాకస్థ జలంబులెట్లు దావక తృషచేఁ
గైకొనునో కుంభజల మ
ట్లీ కలియుగమందు దుష్టు లింపుమీఱగను। నిల్వదుబోధ
కంపు పాటినను। మీకు దీనికెలంకె। మాకేలయిట్టి, ఛీ। కాకు,
చొక్కడమైతె। గైకొందుమందురు॥ యింపుమీఱగను॥ 272

తా. శిష్యా! కాకులు సంపూర్ణమైన చెరువునీరు నెట్లుత్రాగ లేక కుండయందలి నీరుత్రాగి దాహమును దీర్చుకొనునో; అట్లే యీ కలియుగమందు దుష్టజనులు ఉత్కృష్టమైన పరిపూర్ణ బోధను గైకొనక, బోధించువారలతో "మీకును యీబోధకును లంకె, మాకెందుకు యిట్టి ఛీకాకుబోధ తేలికయైన దింకేదైన గై కొందుము" అని చెప్పుదురు. అట్టివిరక్తుల కిట్టిబోధ సట్టుపడదు.

క॥ కుత్సిత మతియగు పురుషుని
జెచ్చెర వినుమనుచుఁ జదువ శిష్టులనలెదా

ముచ్చట పాటుగ వినడివి

కుచ్చుల కుళ్ళాయి కుక్క కూనకెందుకురా। పిడుదుకు,
దుగ్ధపాన। మెందుకురా॥ హెచ్చైన ముత్యాల। పచ్చలపతకము।
గుచ్చి పేరుఁగ జేసి। తెచ్చి వేసినఁ గోఁతి॥ కూనకెందుకురా॥ 273

తా. శిష్యా! కుక్కపిల్లకు కుచ్చులకుళ్ళాయి యెందుకు? రక్తమును పానముచేయు పిడుఁదు అనుజంతువునకు పాలుత్రాగించు టెందుకు! కోఁతిపిల్లకు మిగుల విలువగల ముత్యాలహారమును గూర్చిన పచ్చల పతకము హారముగా వేయుట యెందుకు? అనఁగా ఇవన్నియును నిరర్థకములే. అట్లే, దీనిని వినమని చదివినచో మంచి వారివలె కుత్సితాత్ముఁడు వినఁడు. వానికీబోధ నిరర్థకము.

క॥ అక్షయబోధస్థితిగల
లక్షణవేత్తలకు మెప్పులైనకృతులతోఁ
గక్షకుఁ దప్పులు, కుమతి ప
రీక్షింపుచునుండు నెన్నో రీతులవినుమీ। తద్భావ। మీఁకీ
తిగ గనుమీ॥ మక్షిక మెప్పుడు। మాని సుగంధాదు। లీక్షింపు
వ్రణము,ప్ర। త్యక్ష మేగద యెన్నో॥ రీతులవినుమీ॥ 274

తా. శిష్యా! ఈగ సుగంధవస్తువులవిడనాడి దుర్గంధముగల కురుపులను వెదకుచుండును. ఇదియథార్థమేగదా. అట్లే చెడ్డబుద్ధి గలవాఁడు, లక్షణవేత్తలు మెచ్చుకొనగలిగిన పరిపూర్ణబోధ స్థితిగల గ్రంథమునందలి మంచి విషయముల విడనాడి పట్టుదలకై తప్పులను వెదకుచుండును.

క॥ రమ్మని పిలువసిద్దే, ప
ద్యమ్ములు చదువంగవచ్చి యపి నిందించున్
సమ్మతిగాక కుమతివిని
యిమ్మహినది యెట్లటన్న నిట్టులె వినుమీ। వానికిబుద్ధి।

నిట్టులెకనుమీ॥ బొమ్మలాటాడించు। బొమ్మతానొకటి, ఛీ । పొమ్మని హాస్య। మొనరించినను బోక॥ యట్టులె వినుమా॥ 275

తా. శిష్యా ! బొమ్మలాటయందు నొక బొమ్మహాస్యము చెప్పుచుండును. దానిని యింకొకబొమ్మ "ఛీ పొమ్మ" అని చెప్పినను పోక నాటక పాత్రను ఆటంకపఱచుచుండును. అశ్లేషపద్యములు చదువునపుడు దుష్టుఁడు రమ్మని పిలువని దేవచ్చి; పద్యములను నిందించును. వాని నెవరేని పొమ్మనినను వెళ్ళక కడవఱకు నుండి తప్పులనే వెదకుచుండును.

క॥ వటియించన చన్నులుగల
కుటిలాలక నిందజేయు గుత్తపురవికన్
ఎటువలె తినతప్పెఱుఁగక

యటువలె గ్రంథమును మెచ్చఁ డతిదుర్జనుండు। లేనిదెతప్పు। వెదకుచునుండు॥ ఇటువంటిబోధనే। నెఱుఁగుచెట్లనుకొక । కటువాక్యములుపలికి। ఘనులఁగాసిలజేయు॥ నతిదుర్జనుండు॥ 276

తా. శిష్యా! వటియించిన స్తనములు గల స్త్రీ తన తప్పెఱుఁగక గుత్తపు రవికను నిందించును. అశ్లేబోధను గ్రహింపలేని బుద్ధిగల వాఁడు తన అల్పజ్ఞత నెఱుఁగక యీగ్రంథమును నిందించును, లేసితప్పులను వెదకుచుండును. "ఇటువంటిబోధ నేనెట్లు నేర్చుకొందునో!" అని యూహింపక ఉచ్చరింపరాని మాటలాడి గొప్పవారిని గష్టపెట్టుచు.

క॥ గురువర మీనాసందుస
నెఱుకను తెరగలిగియుంటే సిన్నాళ్ళుసుమీ!
కరుణారసేక్షణములం

దెరతీసితి చెఱుకమాట దీరెనిక్కడికి। చాలునుబోధ। దూరదెక్కడికి॥ పరిపూర్ణముఁ లేసి। యెఱుకచుజూపించి। యెఱుకలేదని యంటి। రెఱుక లేదాయెను॥ దీరెసిక్కడికి॥ 277

తా. [గురుఁడట్లు చెప్పఁగావిని శిష్యుం డిట్లనుచున్నాఁడు] "ఓ గురువర్యా! మీకును నాకును యిన్నాళ్లనుండియు మెఱుక అనే తెఱయొకటుండెడిది. మీకరుణాకటాక్షణ వీక్షణములచేత, ఆతెఱను తీసితిరి. ఇక్కడితో మెఱుక నశించెను. ఈపరిపూర్ణబోధ నన్నువిడిచిపోదు. పరిపూర్ణమునందు లేని మెఱుకను జూపించి మెఱుక లేనే లేదని చెప్పితిరి. కావున మెఱుక పాఱిపోయినది.

క॥ ధారుణిఁ గొంత జరించి, వి
చారించితిఁగాని యీవిచారము, నేనె
వ్వారలు సెప్పఁగ వినలే
దారయ మీనోటవిన్నా నయ్యగురుమూర్తి। తరమా
నుతి। సేయ మీకీర్తి॥ సారసనేత్రి, పు। రారి, నీరజ, బ్రం। దారక
ముఖులైన। నేరరు మిముఁదెలియ॥ నయ్యగురుమూర్తి॥ 278

తా. ఓగురూత్తమా! నేను యీభూమియందు కొంతవరకు తిరిగి పెద్దలతో తత్త్వవిచారణఁజేసితిని. కాని ఈవిధముగా విచారణజేసి యెవ్వరును చెప్పఁగ వినలేదు. మీనోటనే వింటిని. హరహర బ్రహ్మేంద్రాదులకైనను మిమ్ముస్తుతింప శక్యము కాదు. నాతరమా మిమ్ములస్తుతించుటకు.

క॥ ఘటమెదుటఁ బెట్టిచూపిన
యటువలెబయలుండఁజూపి యతిమాయలచే
నటియించుచున్న మెఱుకను
తృటిలో విడిపించితివపుడు తీరెనాశంక। మదిబుట్టదు। నేరీతి
సంక॥ ఎటుందోఁచ కిలువెదలి యిటుమిమ్ముజూచి, న। ప్పటినుండి
నయచేసి। ప్పటిదాఁకబోధింప॥ దీరెనాశంక॥ 279

తా. ఓగురువరా! కుండను యెదుటఁబెట్టి చూచినట్లు పరిపూర్ణమునుఁ జూపి వివిధమాయలతో మెలఁగుచున్న మెఱుకను

క్షణములో విడిపించితిరి. నాసందియము తీఱెను. నామనస్సునందే రీతిగానైకనింక శంకపుట్టను. ఈసంసారమునుండి దరిజేరుటకుమార్గము దోఁచక యిల్లువిడిచి యిచ్చట మిమ్ములను జూచినప్పటినుండియు యిప్పటివఱకును తామునయుక్తితో బోధించితిరి. నాకు గలిగిన శంకలన్నియును పటాపంచలైపోయెను.

క॥ ఒరులును నేనకయుండిన,
దెఱిఁగింపుమదేమొ బయలు నేనొరులంచున్
ఎఱుకెవ్వరు లేదనవలె
నెఱుకను నున్నదనియుంటె యిదిలేదంచనుకో। నేను నీవు
నీ। మదిని లేదనుకో॥ మెఱిఁగి యీ లేనెఱుక। యిల్లులేకుండిన। పరి
పూర్ణమును దాన్నే। పగిదిగుత్తెఱిఁగేను। ఇది లేదంచనుకో॥ 280

తా. [శిష్యుఁడు చెప్పినపిదప గురువిట్లు చెప్పుచున్నాఁడు] "శిష్యా! ఇతరులు నేను అని చెప్పనిదే పరిపూర్ణము. ఇతరులు నేను అని చెప్పునదే మెఱుక. అట్లనుటచేత యెఱుకలేదని తెలిసికొనుము ఎఱుకయున్నదని యనినచో పరిపూర్ణము లేనిదగును. నేను నీవు అనునది లేదని నీమనస్సున గ్రహింపుము. గ్రహించి లే నెఱుకను లేకుండఁ జేసినచో పరిపూర్ణము యొక్క విధమును గుర్తెఱుఁగ వచ్చును."

క॥ నాబుద్ధికి సరిపడ్డది
నీబుద్ధేగాని యెన్న నేర్పులఁ గనినన్
ఛీ బుద్ధులు యీబుద్ధులు
నాబుద్ధికి మెప్పురావు నాతండ్రివినరా। సెబాసు ని। న్నే
తండ్రిగనెరా॥ ఈబుద్ధినీక మానని। కేబుద్ధి జూడకు। నోబుద్ధి జూసిన।
నీబుద్ధి చెడిపోవు॥ నాతండ్రివినరా॥ 281

తా. శిష్యా! నాబుద్ధికి సరిపడినది నీబుద్ధి సేసుమా, యెన్ని

విధముల యూహించినను పెద్దవారి బుద్ధులు నాబుద్ధికి సరిపడవు. నాతండ్రీ! ఆలకింపుము. సెబాస్! నిన్నే తండ్రిగనెను? ఈబుద్ధి నిండ మానకుము. యితరబుద్ధులను పూనకుము. యితరబుద్ధులను పూనినచో; నీమంచిబుద్ధి చెడిపోవును.

క॥ కొట్టితిఁ దిట్టితి శ్రమలం
బెట్టితి నీమనసు చెవులఁ బెట్టకఁ పెనగా
బెట్టితి మొట్టితి వెడలం
గొట్టితి నీమనసుఁ దెలియఁ గోపము లేక। సరితెలిసితి। యోపికపోక॥ పట్టుమిచ్చెదసంక। పట్టేమి లేదాయె। బట్టుమిచ్చెదబోధ। గట్టివాఁడవురోరీ॥ కోపము లేకా॥ 282

తా. శిష్యా! నిన్ను నేను కొట్టితిని, తిట్టితిని. అనేకశ్రమలను బెట్టితిని, నీకోరికసరిగా వినక మెట్టితిని, వెళ్ళిపొమ్మని చెప్పితిని, నీమనస్సు తెలియుటకే యిట్లుచేసితిని. నీవు యోపికపోకుండ కోపము లేకుండ నాగుట్టు తెలిసికొంటివి. నా కేమియును పట్టులేదు. ఇదిగో గురుబోధ నిచ్చెదను పట్టుకొనుము. నీవు చాలా నేర్పరివి.

క॥ "నీవెంతకొట్టి తిట్టిన
నేవిడిచెడు వాడఁగాను నీచరణంబుల్
చావయిన బెండ్లియైనన్,
నేవిడువ" నటంటిగట్టి నిజభక్తుఁడౌరా। నేఁ గనుఁగొంటి। నీనిష్ఠలౌరా॥ కావున నీకిట్టి ఘనమైనబోధను॥ వేవేగదయచేసితి। నీవిదివిడువకు॥ నిజభక్తుఁడౌరా॥ 283

తా. శిష్యా! నీవు "మీ రెంతకొట్టినను, తిట్టినను, నేవిడిచెడు వాడనుగాను, మీపదములే నాకుచావయినను పెండ్లియయినను గతి యనినమ్మి యుంటిని" అనిపట్టుదలగా నీవు చెప్పినావుగదా! నీవునిజమైనభక్తుడవు నేను నీనిష్ఠలను గనుగొంటిని. కావున గొప్పదయిన గురుబోధను నీకిచ్చితిని, నీవు దీనిని వదలకుము—

క॥ నానోటిమాట వెంబడి
దానెప్పుడు సంచరించె దగునీచిత్తం
బేనదిగని యీబోధని
దానంబిచ్చితిదీని దాచుకోసుమ్మీ॥ నిత్యమునీవు। చూచుకోసుమ్మీ॥ యేనరుండయిన,ని।న్నీబోధ నడిగిన। వానిమనసెరయక వానికిచెల్పేవు। దాచుకోసుమ్మీ॥ 284

తా. శిష్యా! నానోటిమాట వెంబడి, నీచిత్తమెప్పుడును సంచరించుచుండెను, అదినే కనుంగొని యీబోధయను ధనమునునీకిచ్చితిని. నీవు దీనిని దాచుకొమ్ము. నిత్యమును చూచుకొమ్ము. నిన్నే మానవుండయిన యీబోధ నడిగినచోఁ వానిమనస్సును పరిశీలింపక నుపదేశము చేయకుము.

క॥ కన్నది విన్నది లేకయు
నున్నది పరిపూర్ణమనుచు నూహానెఱిగినఁ
గన్నది కన్నట్లేచను
నన్నరయఁగ నెవ్వరున్నా రామీఁదనడుగ। విన్నావాయున్నా। వారెవ్వరనంగ॥ నిన్నుపోలికగాను।కన్నులపండువై। లిన్నగగలిగుండు। నిన్నను తెలదీయ॥ నామీఁదనడుగ॥ 285

తా. శిష్యా! చూచుటయు వినుటయు లేకుండునది పరిపూర్ణమని యూహతో తెలిసిన యెడల చూచునది చూచినట్లే పోవును. నన్నడుగుట కావల నెవ్వరున్నారు? ఆలకించుము, ఉన్నవారెవ్వరుండువేని? నీవు నేను అని చెప్పుచున్న యెడల యొుక కన్నుల పండువుగ కనబడుచుండును, కాని; నీవు నేను అను తెఱచుతీసివేసినచో అన్నియుపోయి, పరిపూర్ణ మొుక్కటియే యుండును.

క॥ లేనిజగ మొుక లేదని
మానుగనిది తెలిసినపుడు మర్మము లేక

గానబడు బట్టబయలై
మానుగ గలిగుండు నెందు జూచిన నందు। అందముగాను
జూచిన ముందు॥ అందు విందవరాక, యెంతేజూచిన బయలు। నంతు
సంతులనిరిడి। పొందశక్యముగాక॥ చూచిననంతు॥ 286

తా. శిష్యా! లేనటువంటి ప్రపంచమును, యెఱుక లేదని దృఢముగా నీమనస్సునకెప్పుడు తెలియునో; అప్పుడే పరిపూర్ణము మర్మము లేకుండ నీకు కనబడును. ఎందుచూచినను సందులేక అందందె పొందుగా గలిగుండి అందముగా యీ పరిపూర్ణము కనుపించును. దానిని పొందుటకు యెవ్వరికిని శక్యముగాక యుండును.

క॥ నమ్ము నిజమ్ముగ మనమున
ఘుమ్మాటికి యెఱుకజోలి గూర్కొనక, మదిన్
నమ్ముమచలమ్ము లెస్సగ
నిమ్మళముగ నిల్చిచూడ నీవు నిల్వలేవు। నమ్మకు మెఱుక।
యదినమ్మలేవు॥ తమ్ములలోన। నిమ్ముగ వెలిగెను। తుమ్మెద యని
నేను। నమ్మబల్కితిసుమ్ము॥ నీవు నిల్వలేవు॥ 287

తా. శిష్యా! నేను చెప్పిన మాటలు నీమనమ్మున ఘుమ్మాటికి నమ్ముము. నీమనస్సునందు యెఱుక జోలి తలపోయకుము. పరిపూర్ణము మును దృఢముగా నమ్మును. బాగుగా ఆలోచించినచో, నీవు యను యెఱుక నిలువదు. అట్టియెఱుకను నమ్మకుము. తామరపూవునందలి తేనెను త్రాగు తుమ్మెదవంటి దేకలుషుని నేను నమ్మకముగా చెప్పితిని సుమా! అట్టిదానిని వదలుము.

క॥ తెలవారెను యిక జన్మము
కలయయ్యె జగంబులెల్ల గనుఁగొనుచుండన్
కలమేలుకొన్న పిమ్మట
నిలువగలేదయ్యె యెఱుక నిక్కముసుమ్ము। నమ్మిపోని

నీవింక నమ్ము ! యొక్కడ చూచిన । నిక్కటిల్లుచు బయలు । మక్కువం
గలిగుండు। దిక్కులనంతట॥ నిక్కముసుమ్ము॥ 288

తా. శిష్యా! పరిపూర్ణమనే ప్రబోధ కాలమయ్యెను. జన్మము తలగా, కనబడెను. ఎఱుకయనుకలనుండి మేలుకొని జగత్తును చూచు చుండగా రోఱుక నిలువక పారిపోయినది. ఇది నిజముసుమీ! నీవు నమ్మిన పరిపూర్ణమునే నమ్మియుండుము. దిక్కులన్నిటియందు నెక్కడ చూచిన నక్కడనే నిక్కటిల్లుచు పరిపూర్ణము ప్రకాశింపు చుండును.

క॥ ఖండా ఖండము నొందక
నిండిన పరిపూర్ణమెఱిఁగి నెరియెఱుకను; దా
ఖండించి చిజ్జడంబుల
దండిగఁ బరిపూర్ణమెఱుఁగ నుండేవారెవరూ। పూండితము
గను। నిండువారెవరూ॥ ఎండలోపలనున్న। దండిచీఁకటి చాయ। మెండి
దేహము లేక।నుండునట్లనెచూడు। ముందువారెవరూ॥ 289

తా. శిష్యా! ఖండము, అఖండము నొందక యెల్లచోటులనిండియుండు పరిపూర్ణమును తెలిసికొని, చిన్మాత్రముగాను జడస్వరూపముగాను యుండెడి యెఱుకను ఖండింపుము. ఎఱుకపోయిన పిమ్మట పరిపూర్ణము నెఱుగువారులేరు. దానిలో నుండెడి వారలులేరు. ఎండయందు చీకటికనబడక దాగియున్నట్లు పరిపూర్ణమునందు యెఱుక యొక్కసంబంధమైన సరీరాదులు కనబడక దాగిపోవును—

క॥ ఇదిమర్మమనుచు నెఱుఁగక
విదితజ్ఞలమనుచు ననెడు వేత్తలమాటల్
మదిలోనిల్పకు, మంత్రము
మదిలో మఱచుండబోకు మాబోధరీతి॥ నిశ్చలముగ। నిలు
వువిఖ్యాతి॥ ఇదియది యనియెఱుక। యెప్పుడుగలిగి । తె దప్పకుమీ
బోధ। దైవమనెమ్మహిమ॥ మాబోధరీతి॥ 290

తా. శిష్యా! నేచెప్పిన దంతయును రహస్యమని యెఱుఁగక "మేము వేదాంత వేత్తలము" అని చెప్పుచు వచ్చెడిశాస్త్రవేత్తల మాటలువిని మనస్సున వారిబోధలను నిలుపకుము. నేను చెప్పిన మంత్రమును యెన్నటికిని మఱువకుము. నేబోధించినది నీకు ప్రఖ్యాతిని సంపాదించును. ఇదియది యను జ్ఞప్తినీకెప్పుడు కలిగినను, యీబోధ స్వైవమువంటిదను జ్ఞానమును మాత్రము మఱువకుము.

క॥ కలవంటిది యెఱుకను, తన
కలలోపలనయిన గాని గానఁగఁ బోకన్
గలమేలుకొనిన పిమ్మటఁ
గలయని జూడకుమునీవు కాంక్షలులేక। [illegible]ఁడు నీవా। కాంక్షల బోక॥ కాంక్షో కాంక్షలరెంటి। కలనైనదలఁచక । కాంక్షలు గలయెఱుక । కాలిపోయిన వెనుక॥ కాంక్షలులేక॥ 291

తా. శిష్యా! స్వప్నప్రాయమైన యెఱుకను స్వప్నము నందైన నుస్మరింపవలదు. ఎఱుకయనెడి స్వప్నమునుండి మేల్కొన్న పిమ్మట ఏవెట్టికోరికలులేని వాఁడవైదానిని స్వప్నమని యైననుతలంపకుము. ఎన్నడును నీవాకోరికల నూహింపకుము. కోరికలు గల్గిన యెఱుక నశించిన పిదప నీవు కలయందైనను కోరికలుగాని, కోరికలులేకుండుట గాని, తలంచకుము.

క॥ లేనివి రైజగ మెఱుకలు
మానసమున సత్యమట్లు మసలకతోఁచున్
లేనివి లేవని చూచినఁ
దానన్నది లేకటయులు తానేమైయుండు । తెలివిలోఁ। తెలివి తెలివిలేకుండ॥ అలసినఁ చెలసిన । కలసిన మెలసిన । వలసిన యదివెల్లి। విరిసినరీతినిఁ॥ నెమైదాయుండు॥ 292

తా॥ శిష్యా! లేనివియైన జగమెఱుకలు రెండును మనస్సు

నందు ఉన్నవారివలెను సంచరించుచుండ కనబడును, లేనివిధ్యమైన యీ రెంటిని లేవనిమాపినచో "తాను" అను అహంకారముపోయి సంపూర్ణము ప్రకాశించుచుండును. అన్నిటిని తెలియపరచునదైన తెలివియగు మెఱుక లేకపోవును, అలసినను, తెలిసినను, కలసినను, వలసినను, మెలగినను ప్రకాశవంతమై వెల్లివెరిసినరీతి పరిపూర్ణమంతటను నిండియుండును—

క॥ మాటల కుదురును లక్ష్యము
మాటలచేఁజెడును గుఱియు మర్మమెఱిఁగినన్
మాటలులేకయె బయలీ
మాటకునోచాటులేక మఱియుండునన్నా। చూపులచేత। చూడరాదన్నా॥ రేపుమాపును లేను। ప్రొద్దుదాపును లేను। ఆపద సంపద। యసిశము లేనిది॥ మఱియుండునన్నా॥ 293

తా, శిష్యా! లక్ష్యమనే మెఱుక మాటలచేతనే కుదురును. అట్లు మాటలచేత కుదిరిన మెఱుక మాటలచేతనే చెడును. మర్మమెఱిఁగినచో మాటలులేకుండగనే పరిపూర్ణము నేమాటల చాటునను లేక విలసిల్లుచుండును. పరిపూర్ణమును చూపులతో చూచుటలు వీలు లేదు దానికి, ఎప్పుడు, పగలురాత్రి లేదు. దూరము దగ్గిర బాంధవ్యములు లేవు. ఆపదలు, సంపదలు లేవు.

క॥ పరమా పరిపూర్ణము గన
గురుకృప లేనట్టినరులు గురుతు లిడుటకై
పరమార్థ మెఱుఁగశక్యమె
గురుకృపచే తెలిసినేని గురుతుండదయ్యా। మఱుగెఱిఁగిన। మఱిసిలవదయ్యా। మఱుగు తెలిసినమీఁద, మఱిమెఱుక తాగోప్య మఱుగుచేతనె బహు। మాయల బెట్టును। గురుతుండదయ్యా॥ 294

తా. శిష్యా! గురుకటాక్షము లేని నరులు పరిపూర్ణమును

గాంచుటకు తరమగునా? గురుతు లిడు వారికి పరమార్థ మెఱుఁగ శక్యమగునా? గురుకృపచే తెలిసికొన్న వారికి గురుతుండదు. రహస్యమును గ్రహించినచో నేదియునుండదు. రహస్యమును తెలిసికొన్న పిదప యెఱుక పారిపోవును. ఎఱుక నరులను మఱుగుచేతనే పెక్కుమాయలు పెట్టును—

క॥ ద్వయదోష రహిత మగుచును
ద్వయదోషము పొందబోక దయశూన్యుఁడవై
ద్వయ మద్వయములు గాకను
ద్వయ మద్వయము నెడి యెఱుక దగులక తాను। మిగులుట లేక। వగపును మాను। పగలు రాత్రులుగాక సంపూర్ణమైబయలు। వెలుగక మలుగక। తొలుగక నలుగక॥ దగులక తాను॥ 295

తా. శిష్యా! రెండువిధములగు దోషములు లేక, రెండు దోషములను పొందక, శరీరాత్మలు లేక ద్వయ మద్వయమగు యెఱుక తోడి సాంగత్యమును లేక, తానను అహంభావము లేక, యుండుట వలన దుఃఖము చేరకుండును. పరిపూర్ణము వెలుగక మలుగక, తొలుగక, నలుగక, యుండును—

క॥ కూడి గురుశిష్యులిద్దరు
వేడుకతోబయలునున్న విధమెఱిఁగెఱుకకా
వీడిరిది లేనిదనుమా
చాటునయిఁక యేమిఁదోచ దదియేమోకానీ। వింటిరె మీరు। లిదియంగులోనీ॥ చూడుమిా యెఱుకను। వేడితి విడుమంచు। ఈడు జోడును లేని। నేకమై లిల్లి॥ నదియేమోకానీ॥ 296

తా. శిష్యా! గురువును శిష్యుఁడును లిరువురునుకూడి సంతోషముగా పరిపూర్ణమందున్న యెఱుకను విడిచిపెట్టిరి. కావున లేనిదనుము, మఱుగున నీయెఱుక నేమియు దోచకున్నది. ఇది బాగుగా

యోచి ప్పుము. ఎఱుకను విష్ణువునని నే కోరుచుంటిని. ఈను జోడు లేక నేకమై ప్రకాశించు దానిని పరిపూర్ణమని తెలిసికొనుము.

క॥ ఎఱుక నెఱుంగని బయలున
గురుఁడను శిష్యుండను వారి గొడవలు యిఁకమీా
రెఱుఁగరు, యెఱుక నెఱుఁగను,
ఎఱిఁగిన వన్నియును మీారె। నేను నుళ్ళక్కి-। యుళ్లక్కి- దా। నెప్పుడుళ్ళక్కి-॥ మరియుంగ మాటాడ। మాటలేవాయెను। పరిలేని బయలైతె। పరిపోయెఁటు మీాఁద॥ నేను నుళ్ళక్కి-॥ 297

తా. శిష్యా! ఎఱుకను యెఱుఁగని పరిపూర్ణమందు గురుశిష్యుల సంవాదములు కానరావు. యెఱుకను జూడజాలరు. ఎఱుకను తెలిసికొన్నచో "మీారు నేను" అనునది లేకుండపోవును. లేనిదియెప్పుడును లేకనేపోవును. సరియైన పరిపూర్ణమును తెలిసికొన్నచో నంతయు నుళ్ళక్కి-సుమీా! దీనిపైనిఁక మాటాడుటకు మాటయే లేదు

క॥ అల భద్రాచల మనినఁ బ
యలుగను గుర్తెఱుఁగవలయు నెఱుకయె, విష్ణుం
డిలదోచి గురుని కృపచే
నిలువక విష్ణేగిపోవ నిశ్చయమిదెరా।కృష్ణదాసు। నిశ్చయమిదెరా॥ ఇలలోన నెవరైన। యీకందార్థముల లో। పలి గూడార్థము తెలియ। భ్రమను జెందరువారు॥ నిశ్చయమిదెరా॥ 298

తా. శిష్యా! భద్రాచల మనినయెడల పరిపూర్ణమని తెలిసికొనుము. ఎఱుకను శ్రీవిష్ణుమూర్తిగా నెంచుము. గురునికృపచే విష్ణువు వెళ్ళిపోయినచో; పరిపూర్ణముండును. ఇదియే గ్రంథకర్తయగు శ్రీకృష్ణదాసు నిశ్చయము. యీాభూమిలో యెవ్వైనను యీా కందార్థములందలి గూడార్థములను తెలిసికొన్న వారెవ్వరును యేలాటి భ్రమను చెందరు. ఇదినిజము.

క॥ భాగవతుల నారాయణ
యోగికి జానకి యనేటి యువతీమణికిఁ
బాగుగ పుత్రుఁడనై, భూ
భాగమునం గృష్ణుఁడనుచు ప్రభవించినాను। అనంతికి ప్రభుఁడనైనాను॥ నాగురుకృపచేత। నయమైన యీబోధ । నేగంటి కన్నంత। నీకు దెల్పుటకిట్లు॥ ప్రభవించినాను॥ 299

తా. శిష్యా! భాగవతుల నారాయణయోగికిని, జానకమ్మ యను పతివ్రతకును కుమారుఁడనై జన్మించితిని. నాపేరు కృష్ణదాసు, అనంతమ్మయను యువతీమణి నాభార్య, నేను నాగురుకృపచేత గొప్ప దయిన యీబోధ నెఱిఁగితిని. నేనెఱిఁగినంతవఱకు నీకుఁదెలిపితిని.

క॥ దేశాటనంబుఁజేసితి
వ్రాసితి గ్రంథములుకొన్ని వరగురుశిష్యుల్
చేసెడు చర్చలు వింటిని
జోసితి మోక్షాద్యపేక్ష చూఢిగవినుమిా। నీవిట్టి యూ । రూ ఢతగనుమిా॥ దేశికుదయబుట్ట జేసితి। శుశ్రూషోప॥ దేశముగనియుప దేశమిచ్చితి కొంచ్చి॥ రూఢిగవినుమిా॥ 300

తా. శిష్యా! నేను దేశాటనము చేసితిని. కొన్నిగ్రంథములు వ్రాసితిని. గురుశిష్యుల సంవాదములు వింటిని. మోక్షము మొదలగు వాటిపై గల కోరికలను వదలితిని. నీవును నావిధముగానే కమ్ము. నీవు చేయుచుండు శుశ్రూషలను చూచి మెచ్చిగురుకృప నీపై గల్గునట్టుగ జేసి ఉపదేశ మిచ్చితిని. (ఇంక గురుశిష్యసంవాదము విరమించిరి.]

క॥ ఏపురుషుండు గురువర్యుని
శ్రీపాదముబట్ట లేడో చెలువుగ నాతం
డీపుస్తకమును జూచిన
నేపట్టు నిలువ కేగు నిదినిజమయ్యా। నరులార మీ। మది
దెలియరయ్యా॥ ముదమున నిలు వెడలి। మోక్షసతీశుండై। సదయుం
డౌ సద్గురుని సముఖమున నేగు॥ నిదినిజమయ్యా॥ 301

తా. ఓమానవులారా! ఏపురుషుండు శ్రీగురువర్యుని పాద పద్మములు పూజింపలేడో, ఆతండీ గ్రంథమును చదివినేని నిలువక పాఱిపోవును. ఇదినిజముసుమీ! దీనిని మనసునందుంచుకొని, సం[illegible]మముతో యిల్లువిడిచి మోక్షకాంతకు ప్రభువైన దయావంతుం[illegible] సద్గురువర్యుని సముఖమునకు వెళ్ళి మర్మములను తెలిసికొని [illegible]ంను.

క॥ [illegible] కందార్థంబులు
[illegible]సారాంశమును గ్రహించిన వారె
[illegible] మోక్షమునొందుదు
[illegible] ఎహాసుఖంబు లందుదు రిలనూ। అష్టైశ్వర్యా
వందులైతగ[illegible]గ [illegible]కనక । పుత్రపౌత్రులుగల్గి । సందేహా
ముడిగి, ని। శ్చల[illegible] మందుదురిలనూ॥ 302

తా. ఆర్యుల[illegible] కందార్థముల విని, యీ సారాంశమును, గ్రహిం[illegible]దరును మోక్షమునందుదురు. ఈభూమియందు చాలకాలము [illegible] పుత్రపౌత్రాది సంపదలును అష్టైశ్వర్యములును గల్గి సుఖ[illegible] దురు. సందేహములుదీరి నిశ్చలచిత్తులై ఇహపరంబుల [illegible] ముల పొందుదురు.

గద్య.

ఇది శ్రీమదచల గురువర్యుఁడు శివరామ దీక్షితుని శిష్యుఁడైన,
అప్పయ మంత్రికి శిష్యుడును పరశురామ వంశోద్భవ సీతారామ
స్వాముల కత్యంత ప్రియశిష్యుఁడును, సుజన విధేయుండును
పరిపూర్ణుండును భాగవతుల నారాయణయోగి జాన
కమ్మకు పుత్రుండును నైన భాగవతుల కృష్ణ
దాసాఖ్యునిచే రచియింపబడిన ఏటుక
అబద్ధమనియు, పరిపూర్ణమే నిజ
మనియు దెల్పెడు శుద్ధనిర్గుణ
తత్త్వకందార్థములు సర్వము
సంపూర్ణము.

సాంధ్ర తాత్పర్యము
సమాప్తము,
ఓం తత్సత్ బ్రహ్మార్పణమస్తు.
శ్రీ. శ్రీ. శ్రీ.

శ్రీసత్యనారాయణప్రెస్, రాజమండ్రి.—1939.

సంగీతవిద్యాబోధిని

గ్రంథకర్త:—యర్రాశెట్టి జగన్నాథముగారు.

సర్వవిద్యాపారంగతుడవగుటకు లభిలషించు నోమాంగలీ! నీకొక్క ప్రతి, సంగీతవిద్యాగురువగు నో వైష్ణవశిఖామణీ! నీకొక్క—ప్రతిచాల

ఆనందవీచికల నూగులాడించు నో మృదంగసోదరా! నీకొ ప్రతియే. నీచేతిలోనే గోతులుత్రివ్వి పేటకులకు మైమరపుగలిగిం నోఫిడేలాగ్రజా! నీవుకూడ మొదటివారి ననుసరించుటయే! [illegible] ఆనందసాగరమును త్రిప్పించి మథించి మనస్సులలో కెక్కించుము.

“సంగీతమపి సాహిత్యం సరస్వతీ కుచద్వయం” అను ప్రాచీనోక్తి ప్రకారము సంగీతము సాహిత్యమునునవి రెండును భార[illegible] [illegible]ములనియు, అందుసంగీతమే ప్రధానస్థానము వహించుట[illegible] [illegible] విద్యయనియు పైనుదహరింపబడిన ప్రాచీనోక్తికి యర్థము [illegible] శాస్త్రములకన్న మిన్నయగు నీశాస్త్రమును బాలబాలికల[illegible] [illegible] మంగళ్ళకు తాళములు, స్వరములు, జంటస్వరముల లయలతో [illegible]లతోనున్న విద్వాంసులకుగూడ నుపయోగించ[illegible] లాగున ప్రతిష్ఠానముగలవారికి లయలో లీనమొందువారికి శ్రీవైష్ణ[illegible] భక్తాగ్రేసరులగు [illegible] నందనుచే చిదానందుని దలచువారికి కూ[illegible] రాగములు [illegible] మొదలు సర్వశాస్త్రజ్ఞులవరకు తెలిసేలాగు సులభశైలితో [illegible] అందరికి అర్థమగులాగున క్రొ[illegible] వరుస పాళ్ళమట్లతో [illegible] హాంగ్ గొల్పు నూతనాల[illegible] పరిమితములగు రాగ[illegible] మరచిపోవుటకు వీలులే[illegible] చిదానందునిలీలలు వర్ణించు [illegible] పాడినంతనే [illegible] భారము [illegible] దమునుము కృతులు కీ[illegible] నలతో నలరారుచున్నది. ప్రతీకృతికి స్వరము జెప్పబడినది.

200 పేజీలు [illegible] వెల రు 1—0—